


సమాజ హితం – మా అభిమతం
www.arunaprabha.com

# అరుణ ప్రభ

ARUNAPRABHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
RNI NO. TEL TEL/2023/89778




రంగారెడ్డి - హైదరాబాద్ సంపుటి : 04 సంచిక : 179, పేజిలు : 12, వెల రూ. 5/- శుక్రవారం -21 - ఆగష్టు - 2026

PUBILSHED FROM RANGAREDDY, HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD
CHITTOR, VISHAKAPATANAM, SRIKAKULAM, ELLURU, ONGOL, VIJAYAWADA, SPSR NELLORE, PRAKASHM, GUNTUR, KURNOOL, KADAPA

## తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ.. దర్శనానికి 18 గంటల సమయం




శిలాతోరణం వరకు విస్తరించిన సర్వదర్శనం క్యూలైన్లు

నిన్న స్వామివారిని దర్శించుకున్న 76,464 మంది భక్తులు

## ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే బ్రిడ్జిపై 100 కి.మీ వేగంతో వందే భారత్.. ఇదే తొలిసారి




చీనాబ్ రైల్ బ్రిడ్జిపై తొలిసారి వందే భారత్ 100 కి.మీ వేగం

కత్రా-బనిహాల్ మధ్య 111 కిమీ మార్గంలో గరిష్ఠ వేగం

గతంలో ఈ మార్గంలో గరిష్ఠ వేగం 75-85 కి.మీ మాత్రమే

వేగం పెరగడంతో తగ్గిన ప్రయాణ సమయం

కశ్మీర్‌లో పర్యాటకం, వాణిజ్యానికి ఊతం

## అక్టోబర్ 1 నుంచి ఎస్‌బీఐ కొత్త రూల్.. ఐదోసారి డబ్బు తీస్తే..!




అక్టోబర్ 1 నుంచి బీఎస్‌బీడీ ఖాతాలకు కొత్త నిబంధనలు

నెలలో నాలుగు నగదు ఉపసంహరణలు మాత్రమే ఉచితం

ఐదో ఉపసంహరణ నుంచి రూ.15తో పాటు జీఎస్టీ




## 'శుద్ధీకరణ' ఘటనపై ఖర్గే ఆవేదన.. పార్టీ నేతల మౌనంపై అసంతృప్తి

హల్ద్వానీ శుద్ధీకరణ ఘటనపై సీడబ్ల్యూసీలో ఖర్గే ఆవేదన

తనకు పార్టీ నేతల నుంచి తగిన మద్దతు రాలేదని అసంతృప్తి

సభా వేదిక శుద్ధీకరణ తనను అవమానించిందని రాజ్యసభలో ఆవేదన

బాధ్యులపై అంటరానితనం నిరోధక చట్టం కింద చర్య తీసుకోవాలని విన్నపం

# 'ఇందిరమ్మ' రెండో విడతకు వేగంగా కసరత్తు

## వచ్చే నెల 15 నాటికి ఇళ్ల లబ్ధిదారులకు పత్రాలు



హైదరాబాద్: ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడత లబ్ధిదారులను సెప్టెంబరు 15 నాటికి ఎంపిక చేసి, మంజూరు పత్రాలు అందించేలా హౌసింగ్ కార్పొరేషన్ ఏర్పాట్లు చేస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే 2.50 లక్షల ఇళ్లను పేదలకు పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. క్యూర్ పరిధిమిగతా 2 లో




## రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ..

- పొంగులేటిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్
- 22ఏ పేరుతో రెవెన్యూ శాఖలో దందాలు, వేధింపులు సాగుతున్నాయన్న హరీశ్
- ప్రైవేట్ ఆస్తులపై కృత్రిమ వివాదాలు సృష్టిస్తున్నారని మండిపాటు
- రెవెన్యూ శాఖలో 30 శాతం కమీషన్ల రాకెట్ నడుస్తోందని ఆరోపణ

హైదరాబాద్: తెలంగాణలోని రెవెన్యూ శాఖలో నిషేధిత భూముల (22ఏ) పేరుతో బహిరంగంగా దందాలు, వేధింపులు సాగుతున్నాయని




## విభజన సమస్యల పరిష్కారానికి కేంద్రం చొరవ చూపాలి

- సదరన్ జోనల్ కౌన్సిల్‌లో చంద్రబాబు ప్రసంగానికి దక్షిణాది సీఎంల ప్రశంసలు
- మహాబలిపురంలో జరిగిన సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశం
- దక్షిణాది అభివృద్ధికి బ్లూప్రింట్ సమర్పించిన సీఎం చంద్రబాబు
- కుప్పం మీదుగా బుల్లెట్ ట్రైన్, గోదావరి-కావేరి అనుసంధానంపై కీలక ప్రతిపాదనలు
- చంద్రబాబు ప్రసంగంపై దక్షిణాది సీఎంల ప్రశంసలు

# 'స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నారు'

## 1937 నిర్ణయం దేశ విభజనకు బీజం వేసిందన్న అమిత్ షా

- కాంగ్రెస్‌పై అమిత్ షా ఫైర్
- ఆ నిర్ణయంతో ద్విజాతి సిద్ధాంతానికి బలం వచ్చిందని విమర్శ
- బంకించంద్రుడి రచనను కాంగ్రెస్ అవమానిస్తోందని షా ఆరోపణ
- పూర్తి వందేమాతరంతో దేశ ఐక్యత బలోపేతమవుతుందన్న షా
- రాహుల్ నాయకత్వంలో బుజ్జగింపు రాజకీయాలు కొనసాగుతున్నాయని విమర్శ



ఢిల్లీ: వందేమాతరం విషయంలో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. పార్టీ కార్యక్రమాల్లో వందేమాతరం తొలి రెండు చరణాలనే పాడాలన్న నిర్ణయంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా మిగతా 2 లో

# దక్షిణాది రాష్ట్రాలు ఏకతాటిపైకి రావాలి.. మన మధ్య బలమైన సహకారం అవసరం

## దక్షిణాది రాష్ట్రాల మధ్య సహకారం పెరగాలన్న సీఎం విజయ్

- డ్రగ్స్ రహిత దక్షిణ భారతం కోసం కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపు
- ఆర్థిక కూటమిగా ఏర్పడి ప్రయోజనాలు కాపాడుకోవాలని సూచన



తమిళనాడు: డ్రగ్స్ రవాణాపై ఉమ్మడి పోరాటం, ఆర్థిక కారిడార్ల నిర్మాణం, బ్లూ ఎకానమీ విస్తరణ, దక్షిణాది రాష్ట్రాల ఉమ్మడి ప్రయోజనాల పరిరక్షణ కోసం అన్ని రాష్ట్రాలు సహకారంతో ముందుకు సాగాలని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ పిలుపునిచ్చారు. మిగతా 2 లో




## 22ఏ భూముల సమస్యకు ఫాస్ట్‌ట్రాక్ పరిష్కారం

- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ప్రజలకు ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్లు జరిగేలా చూడాలి
- గతంలో రిజిస్ట్రేషన్లు, రికార్డుల్లో వివరాలను సమీక్షించిన తరువాతే నిర్ణయం తీసుకోవాలని స్పష్టం
- రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేకపోతే దరఖాస్తుదారులకు స్పష్టంగా వెల్లడించాలి

# గ్రూప్-1పై విచారణకు మేము రెడీ.. డీఎస్సీపై సీబీఐ విచారణకు మీరు సిద్ధమా?

## లోకేశ్‌ను కాపాడేందుకే గ్రూప్-1పై తప్పుడు ప్రచారమన్న జగన్

- ★ చంద్రబాబుకు జగన్ సవాల్
- ★ గ్రూప్-1 నోటిఫికేషన్ విడుదల, ప్రిలిమ్స్ టీడీపీ హయాంలోనే జరిగాయని వెల్లడి
- ★ హైకోర్టు ఆదేశాలతోనే మాన్యువల్ మూల్యాంకనం చేశామని స్పష్టీకరణ
- ★ హాయ్‌ల్యాండ్‌లో మూల్యాంకనం జరగలేదని, సిట్ దర్యాప్తుపై విమర్శలు



అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబుపై మాజీ ముఖ్యమంత్రి జగన్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. డీఎస్సీ అక్రమాల నుంచి కుమారుడు నారా లోకేశ్‌ను కాపాడుకునేందుకే, ఏపీపీఎస్సీ గ్రూప్-1 పోస్టుల భర్తీపై చంద్రబాబు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మిగతా 2 లో



www.arunaprabha.com
అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
శుక్రవారం - 21- ఆగష్టు - 2026

# గ్రూప్-1పై విచారణకు మేము రెడీ.. డీఎస్సీపై సీబీఐ విచారణకు మీరు సిద్ధమా?

## చంద్రబాబుకు జగన్ సవాల్

మొదటి పేజి తరువాయి

ఏపీపీఎస్సీ గ్రూప్-1 పోస్టుల భర్తీపై చంద్రబాబు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని జగన్ ధ్వజమెత్తారు. గ్రూప్-1 వ్యవహారంపై సీబీఐ విచారణకు తాము సిద్ధంగా ఉన్నామని, డీఎస్సీ కుంభకోణంపై సీబీఐ విచారణకు చంద్రబాబు సిద్ధమా? అంటూ సవాల్ విసిరారు. డీఎస్సీపై దర్యాప్తు చేయాలని ఇప్పటికే కేంద్రాన్ని కోరినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ.. గ్రూప్-1 ఉద్యోగాల భర్తీ ప్రక్రియ గురించి వివరించారు. 2019 ఎన్నికలకు ముందు అప్పటి టీడీపీ ప్రభుత్వమే హడావిడిగా ఈ నోటిఫికేషన్ ఇచ్చిందని, తమ ప్రభుత్వం అధికారంలోకి రాకముందే మే 26న ప్రిలిమ్స్ పరీక్ష కూడా పూర్తయిందని గుర్తుచేశారు. వైసీపీ ప్రభుత్వం వచ్చాక ప్రిలిమ్స్ ఫలితాలు ప్రకటించి, 2020 డిసెంబర్‌లో మెయిన్స్ నిర్వహించామని తెలిపారు. టీడీపీ హయాంలోనే జరిగిన పరీక్షల్లో ఎంపికైన వారికి ఇప్పుడు రాజకీయ రంగు పులమడం దారుణమని అన్నారు. కోవిడ్ కారణంగా మూల్యాంకనం ఆలస్యం కాకూడదనే ఉద్దేశంతో ఏపీపీఎస్సీ కమిషన్ డిజిటల్ మూల్యాంకనానికి నిర్ణయం తీసుకుందని, అయితే దీనిపై కొందరు అభ్యర్థులు హైకోర్టును ఆశ్రయించారని జగన్ వివరించారు. నోటిఫికేషన్‌లో పేర్కొననందున, హైకోర్టు ఆదేశాల మేరకు డిజిటల్ మూల్యాంకనాన్ని పూర్తిగా పక్కనపెట్టి, మాన్యువల్ పద్ధతిలోనే జవాబు పత్రాలను దిద్దామని స్పష్టం చేశారు. ఆ మార్కుల ఆధారంగానే 163 మందికి ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలు ఇచ్చామని, ఈ ప్రక్రియ మొత్తం హైకోర్టు పర్యవేక్షణలోనే జరిగిందని తెలిపారు. ఇప్పుడు సంబంధం లేని డిజిటల్ మూల్యాంకనంపై ఆరోపణలు చేయడం కేవలం ఉద్యోగుల జీవితాలతో ఆడుకోవడమేనని విమర్శించారు. గ్రూప్-1 మూల్యాంకనం హాయ్‌ల్యాండ్‌లో జరిగిందంటూ చేస్తున్న ప్రచారాన్ని జగన్ తీవ్రంగా ఖండించారు. అక్కడ ఎలాంటి మూల్యాంకనం జరగలేదని, ఈ విషయాన్ని ప్రస్తుత కూటమి ప్రభుత్వం నియమించిన సిట్ కూడా హైకోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో పేర్కొందని గుర్తుచేశారు. తమపై బురద జల్లేందుకు దర్యాప్తు బృందాలను వాడుకోవడం చంద్రబాబుకు అలవాటేనని ఆరోపించారు. నాలుగేళ్లుగా ఉద్యోగాలు చేస్తున్న వారిపై విషం కక్కుతూ, వారి భవిష్యత్తును నాశనం చేయాలని చూడటం సరికాదని జగన్ హితవు పలికారు. ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా చివరకు నిజమే గెలుస్తుందని ఆయన అన్నారు.

# శాసనమండలిలో మంత్రి లోకేశ్ ప్రవేశపెట్టిన 5 బిల్లులకు ఏకగ్రీవ ఆమోదం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో పలు కీలక బిల్లులకు ఆమోదం లభించింది. రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ 5 ముఖ్యమైన బిల్లులను సభలో ప్రవేశపెట్టగా, మండలి వాటిని ఏకగ్రీవంగా ఆమోదించింది. విద్య, గ్రంథాలయ, నైపుణ్యాభివృద్ధి రంగాలలో సంస్కరణల లక్ష్యంగా ప్రభుత్వం ఈ బిల్లులను రూపొందించింది. నేడు జరిగిన శాసనమండలి సమావేశంలో మంత్రి లోకేశ్ ఈ బిల్లులను సభ ముందు ఉంచారు. మండలి ఆమోదించిన బిల్లులలో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ గ్రంథాలయాల సవరణ బిల్లు-2026, ఏపీ ఉన్నత విద్య నియంత్రణ, పర్యవేక్షణ కమిషన్ సవరణ బిల్లు ఉన్నాయి. వీటితో పాటు ఏపీ ప్రైవేటు విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ సవరణ బిల్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాసంస్థల (ఉపాధ్యాయుల కేడర్‌లో రిజర్వేషన్) సవరణ బిల్లులను కూడా సభ ఆమోదించింది. రాష్ట్రంలో కొత్తగా ప్రైవేటు నైపుణ్య విశ్వవిద్యాలయాలను ఏర్పాటు చేసేందుకు ఉద్దేశించిన ఏపీ ప్రైవేటు నైపుణ్య విశ్వవిద్యాలయాల స్థాపన, క్రమబద్ధీకరణ బిల్లుకు కూడా మండలి ఆమోదముద్ర వేసింది. ఈ బిల్లులకు సభ్యులందరూ మద్దతు తెలపడంతో ఏకగ్రీవంగా ఆమోదం పొందినట్లు ప్రకటించారు.

# ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే బ్రిడ్జిపై 100 కి.మీ వేగంతో వందే భారత్.. ఇదే తొలిసారి

ఢిల్లీ: ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెనగా పేరున్న చీనాబ్ రైల్ బ్రిడ్జిపై తొలిసారిగా వందే భారత్ రైలు గంటకు 100 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించింది. కత్రా-బనిహాల్ రైలు మార్గంలో గరిష్ఠ వేగ పరిమితిని 100 కిలోమీటర్లకు పెంచేందుకు రైల్వే మంత్రిత్వ శాఖ అనుమతి ఇచ్చిన నేపథ్యంలో ఈ వేగంతో రైలు నడిచింది. జమ్మూ డివిజన్ సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ ఉచిత్ సింఘాల్ గురువారం ఈ విషయాన్ని వెల్లడించారు. వేగం పెరగడంతో ప్రయాణ సమయం తగ్గడంతో పాటు జమ్మూ-కశ్మీర్ మధ్య రైలు కనెక్టివిటీ మరింత మెరుగుపడుతుందని తెలిపారు. శ్రీ మాతా వైష్ణోదేవి కత్రా నుంచి బనిహాల్ వరకు ఉన్న 111 కిలోమీటర్ల కొత్త బ్రాడ్‌గేజ్ రైలు మార్గంలో రైళ్లను గరిష్ఠంగా గంటకు 100 కిలోమీటర్ల వేగంతో నడిపేందుకు అనుమతి లభించింది. ఇంతకుముందు కత్రా-సంగల్దాన్ మార్గంలో గరిష్ఠ వేగం 85 కిమీ, సంగల్దాన్-బనిహాల్ మార్గంలో 75 కి.మీగా ఉండేది. అన్ని నిర్దేశిత భద్రతా ప్రమాణాలను పరిశీలించిన తర్వాతే వేగాన్ని పెంచేందుకు అనుమతి ఇచ్చినట్లు నార్తర్న్ రైల్వే తెలిపింది. కొత్త వేగ పరిమితితో కత్రా నుంచి బనిహాల్ మధ్య ప్రయాణ సమయం మరింత తగ్గనుంది. దీంతో ప్రయాణికులకు వేగవంతమైన, సురక్షితమైన, సౌకర్యవంతమైన రైలు ప్రయాణం అందుబాటులోకి వస్తుందని రైల్వే అధికారులు తెలిపారు. రైలు కనెక్టివిటీ మెరుగుపడటంతో పర్యాటకం, వాణిజ్యం, స్థానిక ఆర్థిక కార్యకలాపాలకు కూడా ఊతం లభించే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు. జమ్మూ-కశ్మీర్‌లోని చీనాబ్ రైల్ బ్రిడ్జి ప్రపంచంలోనే ఎత్తైన రైల్వే వంతెనగా గుర్తింపు పొందింది. ఇది చీనాబ్ నదీ మట్టానికి 359 మీటర్లు (1,178 అడుగులు) ఎత్తులో నిర్మించారు. ఈ వంతెన ఈఫిల్ టవర్ కంటే 35 మీటర్లు ఎత్తులో ఉండటం విశేషం. దీని పొడవు సుమారు 1,315 మీటర్లు. ఉక్కు, కాంక్రీట్‌తో నిర్మించిన ఈ ఆర్చ్ బ్రిడ్జి బలమైన గాలులు, భూకంపాలను తట్టుకునేలా రూపొందించారు.

# 'శుద్ధీకరణ' ఘటనపై ఖర్గే ఆవేదన.. పార్టీ నేతల మౌనంపై అసంతృప్తి

ఢిల్లీ: ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో తన సభ జరిగిన ప్రదేశాన్ని శుద్ధి చేయడంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనను ఖండిస్తూ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ (సీడబ్ల్యూసీ)లోని పలువురు నేతలు బహిరంగంగా స్పందించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలను ఉటంకిస్తూ ఎన్డీటీవీ వెల్లడించింది. ఆగస్టు 8న హల్ద్వానీలోని రామ్‌లీలా మైదానంలో ఖర్గే 'విజయ్ శంఖనాద' సభలో పాల్గొన్నారు. రెండు రోజుల తర్వాత ఆగస్టు 10న 'శ్రీరామ్ సేన'కు చెందిన కార్యకర్తలు అక్కడ శుద్ధి హోమం నిర్వహించారు. ఈ ఘటనపై కాంగ్రెస్ తీవ్రంగా స్పందించింది. ఢిల్లీలో బుధవారం జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో ఖర్గే ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు సమాచారం. ఘటన జరిగిన తర్వాత పలువురు సీడబ్ల్యూసీ సభ్యులు తనకు బహిరంగంగా మద్దతు ఇవ్వలేదని ఆయన బాధపడ్డారని పార్టీ వర్గాలు తెలిపాయి. అయితే ఖర్గే ఎవరినీ ప్రత్యేకంగా పేరుపెట్టి విమర్శించలేదని సమాచారం. కొందరు సీనియర్ నేతలు ఈ ఘటనపై గట్టిగా స్పందించకపోవడంపై ఆయన అసంతృప్తిగా ఉన్నట్లు సమావేశంలో వ్యవహరించిన తీరును బట్టి తెలుస్తోందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ అంశాన్ని ఖర్గే గురువారం రాజ్యసభలో కూడా ప్రస్తావించారు. హల్ద్వానీలో తన సభ వేదికను శుద్ధి చేయడం తనను అవమానించినట్లుగా అనిపించిందని అన్నారు. "నన్ను రక్షించండి అని ఎవరినీ అడగలేదు. నాకు పోరాడే శక్తి ఉంది. పోరాడుతూనే ఉంటాను. కానీ హల్ద్వానీలో వేదికను శుద్ధి చేయడం వల్ల అంటరానితనం బాధను అనుభవించాను" అని ఖర్గే పేర్కొన్నారు. ఈ ఘటనకు బాధ్యులపై అంటరానితనం నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఖర్గే వ్యాఖ్యలపై రాజ్యసభలో కేంద్ర మంత్రి జేపీ నడ్డా స్పందించారు. హల్ద్వానీ ఘటన దురదృష్టకరమని అన్నారు. ఈ ఘటనలో బీజేపీ నేతలు, కార్యకర్తలకు సంబంధం లేదని స్పష్టం చేశారు. దీనిపై విచారణ జరుపుతామని హామీ ఇచ్చారు. మరోవైపు కాంగ్రెస్ మాత్రం శుద్ధీకరణ కార్యక్రమం నిర్వహించిన వారికి బీజేపీ, ఆర్ఎస్ఎస్‌తో సంబంధాలు ఉన్నాయని ఆరోపించింది. ఈ ఘటన వెనుక దళితుల పట్ల వివక్షతో కూడిన ఆలోచనా ధోరణి ఉందని విమర్శించింది. బీజేపీ మాత్రం ఆ కార్యక్రమానికి దూరంగా ఉంటూ శుద్ధీకరణ చర్యను ఖండించింది.

# రాహుల్ గాంధీకి హరీశ్ రావు లేఖ.. పొంగులేటిని మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్

హైదరాబాద్: తెలంగాణలోని రెవెన్యూ శాఖలో నిషేధిత భూముల (22ఏ) పేరుతో బహిరంగంగా దందాలు, వేధింపులు సాగుతున్నాయని ఆరోపిస్తూ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు సంచలన బహిరంగ లేఖ రాశారు. ఈ అక్రమాలకు కేంద్ర బిందువుగా ఉన్న రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని తక్షణమే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు. చట్టప్రకారం నిషేధిత భూముల రిజిస్ట్రేషన్లు అడ్డుకోవాల్సిన 22ఏ నిబంధనను, ప్రైవేట్ ఆస్తులపై కావాలనే కృత్రిమ వివాదాలు సృష్టించి డబ్బులు గుంజడానికి వాడుకుంటున్నారని హరీశ్ రావు మండిపడ్డారు. జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ నుంచి ప్రారంభించి హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లో హెచ్ఎండీఏ (ఎవీణూ) అనుమతులు ఉన్న వేలాది ప్లాట్లు, నివాసాలను ఏకపక్షంగా నిషేధిత జాబితాలో చేర్చి సామాన్యులను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దశాబ్దాల క్రితమే క్రమబద్ధీకరించిన అర్బన్ ల్యాండ్ సీలింగ్ (ఖూజ) భూములను, క్లియర్ రిజిస్టర్డ్ పత్రాలు ఉన్న ఆస్తులను మళ్లీ నిషేధిత జాబితాలో చేర్చడం తీవ్ర దుర్మార్గమని విమర్శించారు. రెవెన్యూ శాఖలో ఏకంగా 30 శాతం కమీషన్ల రాకెట్ నడుస్తోందని హరీశ్ రావు ఆరోపించారు. ఒకసారి 22ఏ జాబితాలో పెట్టిన భూములను మళ్లీ తొలగించాలంటే మార్కెట్ విలువలో 30 శాతం కమీషన్లు ఇవ్వాలని దళారులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. ప్రత్యేకించి ఓఆర్ఆర్ పరిసరాల్లో ఉన్న అత్యంత విలువైన భూములను బ్లాక్ చేసి, రాజకీయ పలుకుబడి ఉన్న బినామీ సంస్థలతో 50:50 జాయింట్ డెవలప్‌మెంట్ అగ్రిమెంట్లకు ఒప్పుకోవాలని యజమానులపై ఒత్తిడి తెస్తున్నారని ధ్వజమెత్తారు. యాదాద్రి జిల్లాలో 40 వేల ఎకరాలను ఈ జాబితాలో పెట్టారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వయంగా బయటపెట్టినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటివరకు స్పందించకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 22ఏ జాబితాలో కొత్తగా చేర్చిన, అలాగే తొలగించిన ప్రతి భూమి వివరాలపై హైకోర్టు మాజీ న్యాయమూర్తితో స్వతంత్ర విచారణ, ఫోరెన్సిక్ ఆడిట్ జరిపించాలని కోరారు. జిల్లాల వారీగా ఈ నిషేధిత భూముల జాబితాను పబ్లిక్ డొమైన్‌లో ఉంచి పారదర్శకత నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. ఒక అవినీతి మంత్రిని కాపాడేందుకు ప్రజల నమ్మకాన్ని పణంగా పెడుతున్నారని, రాహుల్ గాంధీ వెంటనే స్పందించి చర్యలు తీసుకోకపోతే రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# దక్షిణాది రాష్ట్రాలు ఏకతాటిపైకి రావాలి.. మన మధ్య బలమైన సహకారం అవసరం

మొదటి పేజి తరువాయి

పరిరక్షణ కోసం అన్ని రాష్ట్రాలు సహకారంతో ముందుకు సాగాలని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ పిలుపునిచ్చారు. చెన్నైలో 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ పలు కీలక అంశాలను ప్రస్తావించారు. దేశ జీడీపీలో 30 శాతానికి పైగా వాటా కలిగిన దక్షిణాది రాష్ట్రాలు తయారీ, ఎగుమతులు, సేవల రంగాల్లో కేంద్రంగా నిలుస్తున్నాయని ఆయన గుర్తుచేశారు.

ఆర్థిక కూటమిగా ఎదగాలి

తయారీ జోన్లు, లాజిస్టిక్స్ పార్కులు, ఫ్రైట్ కారిడార్ల ద్వారా దక్షిణ ప్రాంతం ఒక సమీకృత ఆర్థిక కూటమిగా పనిచేయాలని సీఎం విజయ్ ఆకాంక్షించారు. బెంగళూరులోని బొమ్మసంద్ర నుంచి హోసూర్ వరకు మెట్రో రైలు విస్తరణను స్వాగతించిన ఆయన, ఇది అంతర్రాష్ట్ర సహకారానికి ఒక నమూనా అని అభివర్ణించారు. ఈ పనులను వేగవంతం చేయాలని అధికారులను కోరారు. 'డ్రగ్స్ రహిత దక్షిణ భారతం' కోసం మాదకద్రవ్యాల అక్రమ రవాణాపై నిఘా సమాచారాన్ని పంచుకుంటూ, కఠినంగా వ్యవహరించాలని సూచించారు. ఆన్‌లైన్‌లో మందుల విక్రయాలపై నియంత్రణ, అనధికార పంపిణీపై చర్యలు తీసుకోవాలని కోరారు.

### సముద్ర తీరంతో అభివృద్ధి

దక్షిణాది అభివృద్ధిలో బ్లూ ఎకానమీకి ప్రాధాన్యత ఇవ్వాలని విజయ్ అన్నారు. 1,076 కిలోమీటర్ల తీరప్రాంతం ఉన్న తమిళనాడు.. పోర్టులు, తీరప్రాంత నౌకాయానం, మత్స్య పరిశ్రమ, సముద్ర ఆధారిత పరిశ్రమలు, పర్యాటకం వంటి రంగాల్లో ఇతర రాష్ట్రాలతో కలిసి పనిచేయడానికి సిద్ధంగా ఉందని ప్రకటించారు. ఆర్థిక సమాఖ్య విధానంపై మాట్లాడుతూ.. రాబోయే ఫైనాన్స్ కమిషన్ నిధుల కేటాయింపులో రాష్ట్రాల అవసరాలు, పనితీరు రెండింటినీ పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు. జనాభా నియంత్రణలో విజయవంతమైన రాష్ట్రాలకు నష్టం జరగకూడదని, జీఎస్టీ తర్వాత పన్ను రేట్లను నిర్ణయించుకునే స్వేచ్ఛ రాష్ట్రాలకు ఉండాలని అన్నారు.

అంతర్రాష్ట్ర నదీ జలాల వివాదాల్లో కోర్టు తీర్పులు, ట్రైబ్యునల్ అవార్డులను అమలు చేయడం ద్వారా దిగువ రాష్ట్రాల హక్కులను కాపాడాలని విజయ్ డిమాండ్ చేశారు. కావేరీ జలాల విషయంలో ఆదేశాలను సకాలంలో అమలు చేయాలని, ముల్లపెరియార్ డ్యామ్ భద్రత, నీటి నిల్వను 152 అడుగులకు పెంచే అంశం న్యాయస్థానాల నిర్ణయాల మేరకే జరగాలని స్పష్టం చేశారు. నీట్ పరీక్షపై తమిళనాడు వ్యతిరేకతను పునరుద్ఘాటించిన ఆయన.. ఇది గ్రామీణ, పేద విద్యార్థులకు నష్టం చేస్తుండటంతో రాష్ట్ర కోటాలోని మెడికల్, డెంటల్, ఆయుష్ సీట్లను 12వ తరగతి మార్కుల ఆధారంగా భర్తీ చేసేందుకు అనుమతించాలని కేంద్రాన్ని కోరారు. జనాభా నియంత్రణను విజయవంతంగా అమలు చేసిన కారణంగా డీలిమిటేషన్ ప్రక్రియలో ఏ రాష్ట్రం కూడా పార్లమెంటరీ ప్రాతినిధ్యాన్ని కోల్పోకుండా చట్టపరమైన హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. "బలమైన రాష్ట్రాలతోనే దేశం బలోపేతమవుతుంది. విభేదాలను చర్చలు, పరస్పర గౌరవం, చట్ట పాలన ద్వారా పరిష్కరించుకోవడానికి తమిళనాడు సిద్ధంగా ఉంది" అని ఆయన చెప్పుకొచ్చారు.

# విభజన సమస్యల పరిష్కారానికి కేంద్రం చొరవ చూపాలి




అమరావతి: కేంద్ర హోంమంత్రి అమిత్ షా అధ్యక్షతన మహాబలిపురంలో జరిగిన 31వ సదరన్ జోనల్ కౌన్సిల్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు దక్షిణాది రాష్ట్రాల సమగ్రాభివృద్ధికి సంబంధించిన ఒక స్పష్టమైన బ్లూప్రింట్‌ను ఆవిష్కరించారు. సహకారం, సమన్వయంతోనే దక్షిణాది రాష్ట్రాలు ఆర్థికంగా పురోగమించగలవని ఆయన ఉద్ఘాటించారు. ఈ సమావేశంలో తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి ముఖ్యమంత్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. ఏపీ, కర్ణాటక, తమిళనాడును అనుసంధానిస్తూ కుప్పం మీదుగా బుల్లెట్ ట్రైన్ కారిడార్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. అమరావతి-బెంగళూరు-చెన్నై నగరాలను కలుపుతూ సమగ్ర రవాణా వ్యవస్థ, దక్షిణాది రాష్ట్రాల మధ్య ఉమ్మడి లాజిస్టిక్స్ నెట్‌వర్క్ అవసరమని సూచించారు. దేశ జీడీపీలో దాదాపు 31% వాటా ఉన్న దక్షిణాది రాష్ట్రాలు, 'వికసిత్ భారత్' నిర్మాణంలో కీలక పాత్ర పోషించాలని, 2047 నాటికి 10 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగడమే లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. తిరుపతి నుంచి కాశీ, అయోధ్య, చార్‌ధామ్ వరకు ఆధ్యాత్మిక పర్యాటక సర్క్యూట్ ఏర్పాటు చేయాలని కూడా కోరారు.

గోదావరి-కావేరి అనుసంధానంపై కీలక సూచన

గోదావరి-కావేరి నదుల అనుసంధానంతో 500 టీఎంసీల నీటిని మళ్లించవచ్చని, తద్వారా తమిళనాడు తాగు, సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని చంద్రబాబు వివరించారు. ఈ విషయంలో ఏపీ, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నదుల అనుసంధాన ప్రాజెక్టులకు కాలపరిమితితో కూడిన డీపీఆర్‌లు, అనుమతులు మంజూరు చేయాలని కేంద్రాన్ని కోరారు.

విభజన సమస్యల పరిష్కారానికి విజ్ఞప్తి

అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను కూడా ఆయన కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. 12 ఏళ్లుగా విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10 సంస్థల విభజన పూర్తికాలేదని, ఈ సమస్యల పరిష్కారానికి కేంద్రం వేగంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పోలవరం, సౌత్ కోస్ట్ రైల్వే జోన్, అమరావతి ప్రాజెక్టులకు కేంద్రం అందిస్తున్న సహకారాన్ని ప్రస్తావించారు. దుగరాజపట్నం పోర్టు, రిఫైనరీ, విశాఖ-విజయవాడ మెట్రో రైల్ ప్రాజెక్టులకు వేగంగా అనుమతులు ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రసంగంపై ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రుల నుంచి ప్రశంసలు వెల్లువెత్తాయి. "సీనియర్ నాయకుడిగా చంద్రబాబు విశాల దృక్పథంతో అన్ని రాష్ట్రాల అభివృద్ధి గురించి మాట్లాడారు" అని కర్ణాటక ముఖ్యమంత్రి డీకే శివకుమార్ కొనియాడారు.

# 'స్వాతంత్ర్య సమరయోధులను అవమానిస్తున్నారు'.. కాంగ్రెస్‌పై అమిత్ షా ఫైర్

ఢిల్లీ: వందేమాతరం విషయంలో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది. పార్టీ కార్యక్రమాల్లో వందేమాతరం తొలి రెండు చరణాలనే పాడాలన్న నిర్ణయంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఇది సాధారణ నిర్ణయం కాదని.. స్వాతంత్ర్యం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరులను అవమానించడమేనని ఆరోపించారు. 1937లో కాంగ్రెస్ తీసుకున్న నిర్ణయాన్ని మళ్లీ అమలు చేయడం ద్వారా అప్పటి తప్పిదాన్ని పునరావృతం చేస్తోందని విమర్శించారు. "1937లో ముస్లిం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ వందేమాతరాన్ని రెండు భాగాలుగా చేసింది. అదే దేశ విభజనకు బీజం వేసింది. అక్కడి నుంచి ద్విజాతి సిద్ధాంతానికి బలం వచ్చింది. చివరకు దేశం విడిపోయి పాకిస్థాన్ ఏర్పడింది" అని షా ఆరోపించారు. ఇప్పుడు కాంగ్రెస్ మళ్లీ అదే నిర్ణయాన్ని అమలు చేస్తోందని అన్నారు. బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతరం దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిందని షా పేర్కొన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కాంగ్రెస్ బంకించంద్రుడి గొప్ప రచనను మాత్రమే కాదు.. "వందేమాతరం" అంటూ ఉరికంబాలు ఎక్కిన లక్షలాది మంది స్వాతంత్ర్య సమరయోధులను కూడా అవమానిస్తోందని విమర్శించారు. ఎన్నో ఏళ్లు జైళ్లలో గడిపిన వీరుల త్యాగాలను కూడా విస్మరిస్తోందని అన్నారు. వందేమాతరం రచనకు 150 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చారిత్రక తప్పిదాన్ని సరిదిద్దే ప్రయత్నం చేసిందని షా తెలిపారు. దేశ ఐక్యతను మరింత బలోపేతం చేసేందుకు పూర్తి వందేమాతరాన్ని ప్రభుత్వ కార్యక్రమాల్లో పాడేలా నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. దీనికి అధికారిక మార్గదర్శకాలు కూడా జారీ చేశామని వెల్లడించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలోని కాంగ్రెస్ మాత్రం పార్లమెంట్ నిర్ణయాన్ని కాదని.. 1937 నాటి పార్టీ తీర్మానాన్ని అమలు చేస్తోందని షా విమర్శించారు. కాంగ్రెస్ మళ్లీ బుజ్జగింపు రాజకీయాలను ప్రోత్సహిస్తోందని ఆరోపించారు. దేశ ప్రజలు ఈ నిర్ణయాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్యం వచ్చిన 80 ఏళ్ల తర్వాత కూడా ఇలాంటి నిర్ణయాలను దేశ ప్రజలు సహించబోరని అన్నారు. కాగా, కాంగ్రెస్ మాత్రం తమ నిర్ణయాన్ని సమర్థించింది. 1937లో మహాత్మా గాంధీ, నెహ్రూ, రవీంద్రనాథ్ ఠాగూర్, సుభాష్ చంద్రబోస్, సర్దార్ పటేల్ తదితర అగ్రనేతలు ఉన్న సమయంలో తీసుకున్న నిర్ణయాన్నే ఇప్పుడు పాటిస్తున్నామని కేసీ వేణుగోపాల్ తెలిపారు. పార్టీ కార్యక్రమాల్లో తొలి రెండు చరణాలనే పాడతామని స్పష్టం చేశారు. వందేమాతరం, జాతీయ గీతం తమకు భావోద్వేగ అంశాలని.. బీజేపీ మాత్రం దీనిని రాజకీయ అంశంగా మార్చిందని విమర్శించారు.

# అక్టోబర్ 1 నుంచి ఎస్‌బీఐ కొత్త రూల్.. ఐదోసారి డబ్బు తీస్తే..!

ఢిల్లీ: ఎస్‌బీఐలో బేసిక్ సేవింగ్స్ ఖాతా ఉందా? అయితే అక్టోబర్ 1 నుంచి నగదు తీసుకునేటప్పుడు లెక్క చూసుకోవాల్సిందే. నెలలో నాలుగు సార్లు మాత్రమే ఉచితంగా నగదు తీసుకోవచ్చు. ఐదోసారి తీసుకుంటే రూ.15తో పాటు జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. ఈ కొత్త నిబంధన సాధారణ సేవింగ్స్ ఖాతాలన్నింటికీ కాదు. ఎస్‌బీఐ 'బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్' (బీఎస్‌బీడీ) ఖాతాదారులకు మాత్రమే వర్తిస్తుంది. నాలుగు ఉచిత నగదు ఉపసంహరణల్లో ఎస్‌బీఐ ఏటీఎంలు, ఇతర బ్యాంకుల ఏటీఎంలు, బ్యాంకు శాఖలు, ఏఈపీఎస్ ద్వారా తీసుకునే నగదు కూడా లెక్కలోకి వస్తుంది. మొత్తం నాలుగు సార్లు ఉచితంగా తీసుకున్న తర్వాత, అదే నెలలో మరోసారి నగదు తీసుకుంటే రూ.15తో పాటు జీఎస్టీ వసూలు చేస్తారు. కొత్త నిబంధనలు 2026 అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వస్తాయని ఎస్‌బీఐ తెలిపింది. ఇప్పటివరకు నాలుగు ఉచిత లావాదేవీల లెక్కలో డిజిటల్ లావాదేవీలకు మినహాయింపు ఉండేది. తాజా మార్పుతో ఆ మినహాయింపును తొలగించారు. దీంతో బీఎస్‌బీడీ ఖాతాదారులు నెలవారీ లావాదేవీలపై మరింత జాగ్రత్తగా ఉండాల్సి ఉంటుంది. బీఎస్‌బీడీ ఖాతాకు కనీస నిల్వ నిబంధన లేదు. చెక్‌బుక్ సదుపాయం ఉండదు. రూపే ఏటీఎం-కమ్ డెబిట్ కార్డు ఉచితంగా ఇస్తారు. ఈ ఖాతా ఉన్నవారు ఎస్‌బీఐలో మరో సేవింగ్స్ ఖాతా కలిగి ఉండరాదని బ్యాంకు స్పష్టం చేసింది.

# తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ.. దర్శనానికి 18 గంటల సమయం

తిరుపతి: తిరుమల శ్రీవారి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని కంపార్ట్‌మెంట్లన్నీ పూర్తిగా నిండిపోవడంతో, సర్వదర్శనం క్యూలైన్లు వెలుపల వరకు విస్తరించాయి. ప్రస్తుతం క్యూలైన్లు శిలాతోరణం వరకు చేరుకోవడంతో తిరుమల కొండపై భక్తుల రద్దీ ఏ స్థాయిలో ఉందో స్పష్టమవుతోంది. టోకెన్లు లేని సర్వదర్శనం భక్తులకు శ్రీవారి దర్శనం లభించేందుకు సుమారు 18 గంటల సమయం పడుతుందని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు వెల్లడించారు. గంటల తరబడి క్యూలైన్లలో వేచి ఉంటున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా టీటీడీ యంత్రాంగం పటిష్ట ఏర్పాట్లు చేస్తోంది. భక్తులకు తాగునీరు, అల్పాహారం వంటి సౌకర్యాలను సిబ్బంది నిరంతరం పంపిణీ చేస్తున్నారు. మరోవైపు, నిన్న (బుధవారం) శ్రీవారిని మొత్తం 76,464 మంది భక్తులు దర్శించుకున్నారు. వీరిలో 36,913 మంది భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. ఒక్కరోజే శ్రీవారి హుండీ ద్వారా రూ. 4.94 కోట్ల ఆదాయం సమకూరినట్లు టీటీడీ అధికారులు తెలిపారు. వారాంతం సమీపిస్తుండటంతో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

# 22ఏ భూముల సమస్యకు ఫాస్ట్‌ట్రాక్ పరిష్కారం

హైదరాబాద్: నిషేధిత జాబితా 22ఏ లోని భూముల సమస్యలను ఫాస్ట్‌ట్రాక్ విధానంలో పరిష్కరిస్తున్నామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ మేరకు మంత్రి కార్యాలయం వివరాలను వెల్లడించింది. ఖమ్మం జిల్లా పర్యటనలో ఉన్న మంత్రి అధికారులతో టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. రెవెన్యూశాఖ కార్యదర్శి లోకేశ్‌కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ కమిషనర్ రాజీవ్‌గాంధీ హన్మంతు, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల కలెక్టర్లను ఫోన్లో సంప్రదించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా రిజిస్ట్రేషన్లు జరిగేలా చూడాలని మంత్రి ఆదేశించారు. 22ఏ జాబితాలో చిక్కుకున్న ప్రైవేటు భూములకు సంబంధించి.. ప్రస్తుత వాస్తవ పరిస్థితి, హక్కుదారుల వద్ద ఉన్న పత్రాలు, గతంలో రిజిస్ట్రేషన్లు, రికార్డుల్లో వివరాలను సమీక్షించిన తరువాతే నిర్ణయం తీసుకోవాలని స్పష్టం చేశారు. రిజిస్ట్రేషన్‌కు అవకాశం లేకపోతే దరఖాస్తుదారులకు స్పష్టంగా వెల్లడించాలని మంత్రి ఆదేశించినట్లు తెలిసింది. మరోవైపు.. సమస్య పరిష్కారమైన చోట సబ్‌రిజిస్ట్రార్లు ప్రజలకు ఫోన్ ద్వారా సమాచారమిస్తూ.. వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచిస్తున్నారు.

### బాలానగర్ పరిధిలో...

'బాలానగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ పరిధిలోని సర్వే నంబర్లు 101/1, 101/2, 102, 108, 109, 112, 81లో 3 వేల చ.మీ. స్థలంపై 22ఏ నిషేధం తొలగిపోయింది. ఈ సర్వే నంబర్లలోని భూములకు రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చు' అని బాలానగర్ సబ్‌రిజిస్ట్రార్ వెల్లడించారు.

### పోచారం గ్రామంలోని సర్వే నం.50లో...

'పోచారం గ్రామంలోని సర్వే నం.50ను ఏపీ హౌసింగ్ బోర్డు భూమిగా పేర్కొంటూ గతేడాది డిసెంబరులో 22ఏలో చేర్చడంతో రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. ఇటీవల కలెక్టర్ నుంచి క్లియరెన్సు రావడంతో రిజిస్ట్రేషన్లు చేస్తున్నాం' అని నారపల్లి సబ్‌రిజిస్ట్రార్ సునీల్ తెలిపారు.

### కూకట్‌పల్లి అడ్డగుట్ట సొసైటీలో..

తమ సొసైటీలోని 300 ప్లాట్లను నిషేధిత జాబితా నుంచి తొలగించినట్లు అధికారులు వెల్లడించారని కూకట్‌పల్లి అడ్డగుట్ట సొసైటీ చక్రపాణి తెలిపారు. "సొసైటీలోని నంబరు 80సీలోని 250 గజాల స్థలాన్ని నెలరోజుల క్రితం కొనుగోలు చేశా. రిజిస్ట్రేషన్‌కు వెళ్తే 22ఏలో ఉందని తిరస్కరించారు. ఇప్పుడు దానికి ప్రభుత్వం పరిష్కారం చూపడంతో... మంగళవారం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం నుంచి ఫోన్ వచ్చింది. బుధవారం రిజిస్ట్రేషన్ పూర్తయింది' అని వివరించారు.

# 'ఇందిరమ్మ' రెండో విడతకు వేగంగా కసరత్తు

మొదటి పేజి తరువాయి

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనే 2.50 లక్షల ఇళ్లను పేదలకు పంపిణీ చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. క్యూర్ పరిధి మినహాయించి రాష్ట్రంలోని 100 నియోజకవర్గాల్లో ఒక్కో నియోజకవర్గానికి 2,500 చొప్పున ఇళ్లను నిర్మించి ఇవ్వనుంది. రాష్ట్రవ్యాప్తంగా 50 వేల మంది వరకు గుడిసెల్లో నివసిస్తున్నట్లు అధికారుల సర్వేలో తేలింది. రెండో విడతలో వీరందరికీ మొదటి ప్రాధాన్యం ఇవ్వనున్నారు. అలాగే, 'రూఫ్ పునఃప్రారంభం' అనే కొత్త పథకం పేరుతో నియోజకవర్గానికి 700 చొప్పున 70 వేల ఇళ్లు మంజూరు చేయనున్నారు. తుది జాబితాను కలెక్టర్ పరిశీలించిన తర్వాత దస్త్రం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి వద్దకు వెళ్తుంది. మంత్రి ఆమోదించాక లబ్ధిదారుల పేర్లను అధికారికంగా ప్రకటిస్తారు. ఈ ప్రక్రియ అంతా సెప్టెంబరు 15 నాటికి పూర్తయ్యేలాకసరత్తు చేస్తున్నారు. ప్రభుత్వం రెండో విడత ఇందిరమ్మ ఇళ్ల కోసం రూ.10,400 కోట్లను కేటాయించింది. ఇందులో 1.80 లక్షల ఇళ్లకు ఒక్కో ఇంటికి రూ.5 లక్షల చొప్పున రూ.9 వేల కోట్లను, రూఫ్ ఆధునికీకరణలో భాగంగా 70 వేల ఇళ్లకు రూ.2 లక్షల చొప్పున రూ.1,400 కోట్లను అందించనుంది.

మహిళా సంఘాల ద్వారా రూ.లక్ష

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా లబ్ధిదారులకు ప్రభుత్వం రూ.5 లక్షలను నాలుగు దశలో ఇవ్వనుంది. పునాది దశ దాటిన తర్వాత మొదటి విడత రూ.లక్షను అందిస్తారు. అయితే ఇందిరమ్మ ఇళ్ల మొదటి విడతలో భాగంగా చాలామంది పేదలు పునాది వరకు ఇళ్లను నిర్మించుకోవడంలో ఆర్థికంగా ఇబ్బంది పడ్డారు. ఈసారి ఆ పరిస్థితి తలెత్తకుండా మహిళా సంఘాల ద్వారా లబ్ధిదారులకు రూ.లక్ష రుణం ముందే ఇచ్చేలా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. పునాది దశ దాటిన తర్వాత ప్రభుత్వం నుంచి జమయ్యే రూ.లక్షను లబ్ధిదారులు మహిళా సంఘానికి తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.

# విద్యాహక్కు చట్టం కింద లక్ష దాటిన ప్రవేశాలు.. ప్రజా ప్రభుత్వ ఘనతన్న మంత్రి లోకేశ్



అమరావతి: రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యాహక్కు చట్టం (ఆర్టీఈ) అమలులో గణనీయమైన పురోగతి సాధించామని, ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో పేద విద్యార్థుల ప్రవేశాలు భారీగా పెరిగాయని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. నేడు శాసనమండలిలో ఆర్టీఈ ప్రవేశాలపై సభ్యులు కావలి గ్రీష్మ, భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, పేరాబత్తుల రాజశేఖర్ అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి ఈ గణాంకాలే నిదర్శనమని పేర్కొన్నారు. మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "విద్యాహక్కు చట్టం సెక్షన్ 12(1)(సి) కింద ప్రైవేట్ పాఠశాలల్లో బలహీన వర్గాల విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించే ప్రక్రియను ప్రజాప్రభుత్వం పటిష్ఠంగా అమలు చేస్తోంది. దీని ఫలితంగా 2022-23 నుంచి 2026-27 విద్యా సంవత్సరం వరకు మొత్తం 1,04,046 మంది విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశాలు పొందారు. పూర్తి పారదర్శకత కోసం అడ్మిషన్ల ప్రక్రియను ఆన్‌లైన్ ద్వారా నిర్వహిస్తున్నాం" అని వివరించారు. గత ప్రభుత్వ హయాంతో పోలిస్తే ప్రవేశాల సంఖ్యలో భారీ వ్యత్యాసం కనిపిస్తోందని లోకేశ్ గణాంకాలతో సహా వివరించారు. "2022-23 విద్యా సంవత్సరంలో కేవలం 2,203 మంది విద్యార్థులు మాత్రమే ఆర్టీఈ కింద ప్రవేశాలు పొందారు. కానీ, ప్రజాప్రభుత్వం వచ్చిన మొదటి ఏడాదే, అంటే 2024-25లో, ఈ సంఖ్య ఏకంగా 29,000కు పెరిగింది. అదేవిధంగా, 2026-27లో 28,742 మంది విద్యార్థులకు ప్రైవేట్ స్కూళ్లలో సీట్లు లభించాయి. ఇది మా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం" అని అన్నారు. విద్యాహక్కు చట్టంపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రభుత్వం విస్తృతంగా ప్రచార కార్యక్రమాలు చేపట్టిందని, దాని ఫలితంగానే అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు పెరిగాయని మంత్రి తెలిపారు. సమాజంలోని ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా ఆర్టీఈ చట్టాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.

# వేసవిలో చెరకు రసం తాగితే డీహైడ్రేషన్, ఎండ దెబ్బ రాకుండా ఆపవచ్చా..?



వేసవి కాలంలో ఉష్ణోగ్రతలు పెరిగే కొద్దీ శరీరాన్ని చల్లబరచేందుకు చాలా మంది సహజంగానే చల్లని పానీయాలవైపు మొగ్గు చూపుతారు. నిమ్మరసం (నీంబూ పానీ), చల్లని లస్సీలు వంటి సంప్రదాయ పానీయాలు తక్షణ ఉపశమనం ఇస్తాయని భావిస్తారు. ఈ జాబితాలో చెరకు రసం (షుగర్‌కేన్ జ్యూస్) కూడా ప్రముఖంగా ఉంటుంది. ఇది సహజంగా తీయగా, తాజాగా అనిపించడంతోపాటు శరీరాన్ని చల్లబరుస్తుందని చాలామంది నమ్మకం. అయితే తీవ్రమైన ఎండలో ఇది నిజంగా హీట్ స్ట్రోక్‌ను నివారిస్తుందా? శరీరానికి అవసరమైన హైడ్రేషన్‌ను అందిస్తుందా? అనే విషయాలపై చెరకు రసం గురించి కొన్ని అపోహలు ఉన్నాయి. వాటిని వైద్యులు వివరిస్తున్నారు.

## హైడ్రేషన్ జరుగుతుందా..

హీట్ స్ట్రోక్ అనేది శరీరం తన ఉష్ణోగ్రతను నియంత్రించలేని ప్రమాదకర పరిస్థితి. ఇది ముఖ్యంగా డీహైడ్రేషన్, ఎలక్ట్రోలైట్ లోపం వల్ల వస్తుంది. చెరకు రసం తాగితే చల్లగా అనిపించినా, ఇది హీట్ స్ట్రోక్‌ను నివారించడానికి అవసరమైన ముఖ్య పోషకాలను అందించదు. చెరకు రసం ఎలక్ట్రోలైట్ డ్రింక్‌లా పనిచేస్తుందని ఒక పెద్ద అపోహ ఉంది. వాస్తవానికి చెమట ద్వారా శరీరం ఒక లీటర్‌కు సుమారు 900 మిల్లీగ్రాముల సోడియంను కోల్పోతుంది. కానీ ఒక గ్లాస్ చెరకు రసంలో కేవలం 11-17 మిల్లీగ్రాముల సోడియం మాత్రమే ఉంటుంది. సోడియం శరీరంలో నీటిని నిల్వ ఉంచడంలో కీలకం. ఇది తక్కువగా ఉంటే హైడ్రేషన్ పూర్తిగా జరగదు. అందుకే చెరకు రసం తాగడం అంటే అసలు శరీరాన్ని హైడ్రేట్ చేయడం కాకుండా చక్కెర నీరు తాగినట్లే అవుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనికంటే కొంచెం ఉప్పు కలిపిన నిమ్మరసం తాగడం ఎంతో మేలు చేస్తుంది.

## అధికంగా చక్కెర..

ఇంకో ముఖ్య అంశం చక్కెర పరిమాణం. ఒక గ్లాస్ చెరకు రసంలో సుమారు 25 నుంచి 40 గ్రాముల వరకు చక్కెర ఉంటుంది. ఇది రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను ఒక్కసారిగా పెంచే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా ఖాళీ కడుపుతో తాగితే ఇది మరింత ప్రభావం చూపుతుంది. తాత్కాలికంగా శక్తి ఇచ్చినా, దీర్ఘకాలికంగా హైడ్రేషన్‌కు పెద్దగా సహాయపడదు. హైజీన్ కూడా చెరకు రసం విషయంలో పెద్ద సమస్యగా మారుతుంది. రోడ్డుపై అమ్మే జ్యూస్ స్టాళ్లు ఎక్కువసేపు ఎండలో ఉంటాయి. యంత్రాలు సరిగ్గా శుభ్రం చేస్తారని నమ్మకం ఉండదు. వాడే ఐస్ కూడా శుద్ధి చేసిన నీటితో తయారై ఉండదు. ఈ కారణాల వల్ల ఈ.కోలి, టైఫాయిడ్, జాండిస్ వంటి ఇన్ఫెక్షన్లు వచ్చే ప్రమాదం ఉంటుంది.

## ఉప్పు, నిమ్మరసం కలిపిన నీళ్లు బెటర్..

అయితే వేసవిలో ఏం తాగాలి? అంటే.. నిపుణుల సూచన ప్రకారం సాదాసీదా నీరు అత్యుత్తమం. దానికి నిమ్మరసం, కొంచెం ఉప్పు కలిపితే శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్లు అందుతాయి. శరీరంలో నీటిని నిల్వ ఉంచేలా సహాయపడే పానీయాలపై దృష్టి పెట్టడం అవసరం. చెరకు రసం తాగితే తక్షణంగా చల్లగా అనిపించినా, ఇది హీట్ స్ట్రోక్ నివారణకు లేదా సరైన హైడ్రేషన్‌కు విశ్వసనీయ పరిష్కారం కాదు. తక్కువ సోడియం, ఎక్కువ చక్కెర, హైజీన్ సమస్యల కారణంగా దీన్ని అప్పుడప్పుడు మాత్రమే తీసుకోవడం మంచిది. వేసవిలో సరైన హైడ్రేషన్ కోసం నిమ్మరసం, ఉప్పు కలిపిన నీరు వంటి సులభమైన పానీయాలు మరింత ప్రయోజనకరంగా ఉంటాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

# 60 రోజుల పాటు జంక్ ఫుడ్‌ను మానేస్తే శరీరంలో జరిగే మార్పులు ఇవే..!



జంక్ ఫుడ్ ఆరోగ్యానికి మంచిది కాదని చాలా మందికి తెలుసు. అయితే దాన్ని పూర్తిగా 60 రోజుల పాటు మానేస్తే శరీరంలో కనిపించని లోతైన మార్పులు జరుగుతాయి. ప్రాసెస్ చేసిన స్నాక్స్, అధిక చక్కెర ఉన్న పదార్థాలు, ఫాస్ట్ ఫుడ్‌ను ఆపేసినప్పుడు శరీరం దెబ్బతిన్న వ్యవస్థలను మళ్లీ సరిచేసుకోవడం ప్రారంభిస్తుంది. తాజా పరిశోధనలు తెలిపిన ప్రకారం కొద్ది రోజులపాటు జంక్ ఫుడ్‌కు విరామం వల్ల ఆకలి నియంత్రణ, జీర్ణ వ్యవస్థ ఆరోగ్యం, మెటబాలిజం మెరుగుపడటానికి దోహదం చేస్తుందని వెల్లడైంది. మొదట కొన్ని వారాలు శుద్ధి దశలా ఉండగా, తర్వాత శక్తి స్థిరంగా మారుతుంది. 60 రోజుల పాటు జంక్ ఫుడ్ మానేస్తే శరీరంలో ఎటువంటి మార్పులు జరుగుతాయో వైద్యులు వివరిస్తున్నారు.

## అతిగా తినడం తగ్గుతుంది..

60 రోజుల పాటు జంక్ ఫుడ్ మానేయడం వల్ల ఆకలి హార్మోన్లు సమతుల్యం అవుతాయి. జంక్ ఫుడ్ వల్ల ఆకలి నియంత్రణ దెబ్బతింటుంది. దీనివల్ల ఎక్కువగా తినే అలవాటు ఏర్పడుతుంది. అయితే 60 రోజుల పాటు దాన్ని మానేస్తే లెప్టిన్, ఘ్రెలిన్ వంటి ఆకలి హార్మోన్లు సరిగా పనిచేయడం ప్రారంభిస్తాయి. దాంతో తృప్తి భావం సరిగ్గా తెలుస్తుంది. అలాగే కాలరీలు సహజంగా తగ్గుతాయి. ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తగ్గిస్తే రోజువారీ క్యాలరీలు కూడా ఆటోమేటిక్‌గా తగ్గుతాయి. దాంతో బరువు తగ్గడం, రక్తంలో చక్కెర స్థాయిలు స్థిరంగా ఉండడం, శక్తి తగ్గిపోవడం వంటి సమస్యలు తగ్గుతాయి. జంక్‌ఫుడ్ మానేయడం వల్ల గట్ (జీర్ణ వ్యవస్థ) ఆరోగ్యం మెరుగుపడుతుంది. జంక్ ఫుడ్ గట్‌లో బ్యాక్టీరియా సమతుల్యాన్ని దెబ్బతీస్తుంది. దాన్ని మానేస్తే గట్ లైనింగ్ మళ్లీ బలపడుతుంది, మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. దీనివల్ల జీర్ణక్రియ సులభంగా మారుతుంది. అంతేకాకుండా శరీర మెటబాలిజం మెరుగవుతుంది. ప్రాసెస్ చేసిన ఆహారం తగ్గించడం వల్ల మెటబాలిజం సరిగా పనిచేస్తుంది. ఇన్సులిన్ సెన్సిటివిటీ పెరుగుతుంది. దీని వల్ల శరీరానికి అవసరమైన శక్తి సమర్థంగా ఉత్పత్తి అవుతుంది.

## మెదడు పనితీరుకు..

ఇక జంక్ ఫుడ్ మానేయడం వల్ల మెదడు పనితీరు కూడా మెరుగవుతుంది. జంక్ ఫుడ్ మెదడు పనితీరుపై కూడా ప్రభావం చూపుతుంది. ఇది మెమొరీ, ఆకలి నియంత్రణపై ప్రభావం చూపుతుంది. 60 రోజుల తర్వాత మెదడు మళ్లీ సరిగా స్పందించడం ప్రారంభించి, ఫోకస్ పెరుగుతుంది, అనవసరమైనవి తినాలనే కోరికలు తగ్గుతాయి. అంతేకాకుండా శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ (వాపు) తగ్గుతుంది. జంక్ ఫుడ్ వల్ల శరీరంలో ఇన్‌ఫ్లమేషన్ పెరుగుతుంది. ఇది గుండె జబ్బులు, ఇతర సమస్యలకు దారి తీస్తుంది. రెండు నెలలు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుంటే ఇన్‌ఫ్లమేషన్ తగ్గి, చర్మం మెరుగుపడటం, ఉబ్బరం తగ్గడం, కీళ్ల నొప్పులు తగ్గడం వంటి ప్రయోజనాలు కనిపిస్తాయి. 60 రోజులు జంక్ ఫుడ్ మానేయడం కొంచెం కష్టంగా అనిపించినా, శరీరం చాలా త్వరగా ధన్యవాదాలు చెబుతుందని, బయట కనిపించే మార్పుల కంటే లోపల జరిగే మార్పులే ఆరోగ్యానికి అత్యంత ముఖ్యమైనవని నిపుణులు తెలియజేస్తున్నారు.

# పచ్చి మామిడి వర్సెస్ మామిడి పండు.. ఏయే పదార్థాల తయారీకి వేటిని వాడాలి..



మామిడి సీజన్ ప్రారంభమైతే మార్కెట్లు పచ్చి మామిడిపండ్ల నుంచి పండిన తీయని మామిడిపండ్లతో నిండిపోతాయి. ప్రతి ఒక్కరు వారికి నచ్చినవి కొనుగోలు చేసి వాటి రుచిని ఆస్వాదిస్తూ ఉంటారు. ఈ రెండింటికీ ప్రత్యేకమైన రుచి ఉండడంతోపాటు వంటల్లో వీటి ఉపయోగం కూడా వేరుగా ఉంటుంది. పచ్చి మామిడి తియ్యని, పులుపు రుచిని అందిస్తే, పండిన మామిడి సహజమైన తీపి, మృదుత్వాన్ని అందిస్తుంది. అందువల్ల వీటిని ఒకే పండుగా కాకుండా, వేర్వేరు పదార్థాలుగా చూడటం ఉత్తమం. పచ్చి మామిడి ప్రధానంగా పులుపు, కరకరలాడే టెక్స్చర్‌తో ఉంటుంది. అందుకే వంటల్లో తాజాదనాన్ని తీసుకురావడానికి ఇది ఉపయోగపడుతుంది. వేసవిలో పచ్చి మామిడి ఉల్లాసాన్ని పెంచే రుచిని అందిస్తుంది. పచ్చి మామిడితో చేసే వంటల్లో ఆవకాయలు, పచ్చళ్ళు ముఖ్యమైనవి. కాయ గట్టిగా ఉండటం వల్ల మసాలాలు, నూనె కలిసిపోతాయి. పచ్చి మామిడి చట్నీలు కూడా భోజనానికి రుచిని పెంచుతాయి.

## ఆమ్ పన్నా ఆరోగ్యకరం..

సలాడ్లు, కచుంబర్‌లలో తురిమిన పచ్చి మామిడి కలిపితే రుచిలో ప్రత్యేకమైన మార్పు వస్తుంది. క్యారెట్, కీరదోసకాయ, పల్లీలు వంటి పదార్థాలతో కలిపితే కరకరలాడే, రుచికరమైన మిశ్రమంగా మారుతుంది. దాల్, కర్రీలలో కూడా పచ్చి మామిడి ఉపయోగిస్తారు. ఇది వంటకానికి తేలికపాటి పులుపును అందించి, రుచిని సమతుల్యం చేస్తుంది. కొబ్బరి ఆధారిత కర్రీల్లో ఇది తేలికపాటి తీపి-పులుపు సమతుల్యతను కలిగిస్తుంది. అలాగే వేసవిలో పచ్చి మామిడితో చేసే పానీయాల్లో ఆమ్ పన్నా ముఖ్యమైనది. ఇది శరీరానికి చల్లదనం ఇవ్వడంతోపాటు తక్షణ శక్తిని అందిస్తుంది. బెల్లం, మసాలాలు కలిపి తయారు చేసే ఈ పానీయం వేసవిలో ప్రత్యేకమైన ఉపశమనాన్ని ఇస్తుంది.

## అల్పాహారంగా పనిచేసే మామిడి పండ్లు..

ఇక పండిన మామిడి తీపి, సువాసన, మృదుత్వంతో వంటల్లో ప్రధాన పాత్ర పోషిస్తుంది. దీన్ని డెజర్ట్‌లోనూ, పానీయాల్లోనూ విస్తృతంగా ఉపయోగిస్తారు. శ్రీఖండ్, కలాకండ్ వంటి మిఠాయిల్లో పండిన మామిడి అద్భుతంగా సరిపోతుంది. మామిడిని క్రీమ్‌తో కలిపినా, కేకులు, మఫిన్స్‌ల్లో వాడినా ప్రత్యేకమైన రుచి ఇస్తుంది. స్మూతీలు, లస్సీలు, బౌల్స్‌లో పండిన మామిడి గట్టిగా, క్రీమీ టెక్స్చర్‌ను ఇస్తుంది. పెరుగు, పాలు లేదా కొబ్బరితో కలిపి తీసుకుంటే పోషకాహారంగా ఉంటుంది. ఇవి వేసవిలో త్వరగా తయారయ్యే అల్పాహారంగా కూడా ఉపయోగపడతాయి. పండిన మామిడితో సాల్సాలు, టాపింగ్స్ కూడా తయారు చేయవచ్చు. ఉల్లిపాయలు, కొత్తిమీర, నిమ్మరసం, మిరపకాయలతో కలిపితే తీపి-కారం సమతుల్యతతో వంటకానికి కొత్త రుచిని అందిస్తుంది. కొన్ని ప్రాంతీయ కర్రీల్లో కూడా పండిన మామిడి వాడతారు. బెంగాలీ, గోవా వంటల్లో ఇది మసాలాలతో కలిసిపోతూ తేలికపాటి తీపి రుచిని ఇస్తుంది. పచ్చి మామిడి ఉత్సాహం, పులుపు, కరకరలాడే గుణాన్ని ఇస్తే, పండిన మామిడి తీపి, మృదుత్వం, సంతృప్తిని అందిస్తుంది. వంటకానికి అవసరాన్ని బట్టి వీటిని ఎంచుకుంటే ప్రతి వంటకాన్ని ప్రత్యేకంగా మార్చుకోవచ్చు. వేసవి కాలంలో ఈ రెండు రకాల మామిళ్లతో ఎన్నో రుచికరమైన వంటకాలు సిద్ధం చేసుకోవచ్చు.

# ప్రకృతి వ్యవసాయంపై నీతి ఆయోగ్ కరదీపిక

### ప్రకృతి సేద్య పద్ధతులపై ప్రామాణిక శిక్షణా మాన్యువల్‌ను వెలువరించిన నీతి ఆయోగ్

### 22 రకాల పంటల్లో ప్రకృతి సేద్య పద్ధతులపై పూర్తి సమాచారం

### రసాయనిక-సేంద్రియ-ప్రకృతి సేద్యాల మధ్య వ్యత్యాసాలపైనా వివరణ



ప్రకృతి వ్యవసాయాన్ని దేశవ్యాప్తంగా విస్తృతంగా వ్యాప్తిలోకి తేవాలన్న లక్ష్యంతో సమగ్రమైన ట్రైనింగ్ మాన్యువజీల్‌ను కేంద్ర ప్రభుత్వ సంస్థ నీతి ఆయోగ్ ఇటీవలే వెలువరించింది. 'రైతులకు సాధికారత కల్పించటం: ప్రకృతి వ్యవసాయ శిక్షణా కిట్ -- ఉత్తమ పద్ధతుల మార్గదర్శిని' పేరుతో రూపొందించారు. ప్రకృతి సేద్య మూల సూత్రాలతో పాటు.. ముఖ్యమైన 22 రకాల పంటల సాగులో క్షేత్రస్థాయిలో ఆచరించదగిన ప్రామాణిక ప్రకృతి సేద్య పద్ధతులను పొందుపరిచారు. నీతి ఆయోగ్ వ్యవసాయం--సాంకేతిక విజ్ఞాన విభాగం ప్రోగ్రామ్ డైరెక్టర్ డాక్టర్ నీలం పటేల్, కన్సల్టెంట్ పరెమల్ బనఫర్ ఆధ్వర్యంలో నిపుణుల బృందం దీన్ని రూపొందించింది. రైతులు, విస్తరణ సిబ్బంది, విధాన నిర్ణేతలకు సుస్థిర వ్యవసాయ విస్తరణ దిశా నిర్దేశం చేయటానికి ఈ శిక్షణా మాన్యువల్, ఉత్తమ ప్రకృతి సేద్య పద్ధతులకు అక్షర రూపం ఇచ్చినట్లు నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్ బెరీ పేర్కొన్నారు. డాక్టర్ నీలం పటేల్ ఇలా అన్నారు: 'దేశవ్యాప్తంగా రైతులు అనుసరిస్తున్న ప్రకృతి సేద్య పద్ధతులు, ఆవిష్కరణలు, సంప్రదాయ విజ్ఞానంతో పాటు వివిధ రాష్ట్ర ప్రభుత్వాల ప్రకృతి సేద్య అనుభవాల ఆధారంగా ఈ శిక్షణా మాన్యువల్‌ను రూపొందించాం. దేశంలో సుస్థిర వ్యవసాయాన్ని విస్తరింపజేయటంలో ఇదొక కీలక ముందడుగు'. ప్రకృతి వ్యవసాయ వారసత్వాన్ని సుసంపన్నం చేసిన సుభాష్ పాలేకర్ (మహారాష్ట్ర), ఎల్. నారాయణరెడ్డి (కర్ణాటక), శ్రీపాద దబోల్కర్, జి. నమ్మాళ్వార్ (తమిళనాడు), దీపక్ సచ్‌దే (మధ్యప్రదేశ్), భాస్కర్ సావే (గుజరాత్)ల సేవలను ఇందులో ప్రస్తుతించారు. దేశవ్యాప్తంగా ప్రకృతి సేద్య పథకాలు అమలవుతున్నాయని, 9.4 లక్షల హెక్టార్లలో సుమారు 10 లక్షల మంది రైతులు ప్రకృతి వ్యవసాయం చేస్తున్నారని ఇందులో పేర్కొన్నారు.

## అధిక దిగుబడి.. అధిక నికరాదాయం!

వరిని వరుసగా 4 ఏళ్లు ప్రకృతి వ్యవసాయం (ప్ర.వ్య.)లో పండిస్తే 2023 ఖరీఫ్‌లో ఎకరానికి 33.75 క్వింటాళ్ల ధాన్యం దిగుబడి వచ్చింది. రసాయన వ్యవసాయం (ర.వ్య.)లో 31.5 క్వింటాళ్లు వచ్చింది. ఈ రెండు ధాన్యాలను క్వింటా రూ.2,040కే విక్రయించారు. ప్ర.వ్య.లో నికరాదాయం రూ.48 వేలు రాగా, రూపాయి ఖర్చుకు 2.3 రూపాయల ఆదాయం ముచ్చింది. ర.వ్య.లో నికరాదాయం రూ.35,140 రాగా, రూపాయి ఖర్చుకు 1.2 రూపాయలు మాత్రమే ఆదాయం వచ్చింది. ప్రధాన పంటలన్నింటిలో సాగు ఖర్చును కనీసం 5--10% తగ్గిస్తుంది. మరికొన్ని పంటల్లో, కొన్ని రాష్ట్రాల్లో 20--55% వరకు తగ్గింది.

- ప్రకృతి వ్యవసాయం రైతులు, వినియోగదారుల ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. నేలల్లో సేంద్రియ కర్బనం 1947లో 2.5% ఉండేది. ఇప్పటికి 0.4%కి తగ్గింది. ప్రకృతి వ్యవసాయం దీన్ని 45% వరకు పెంచుతుంది.
- నీరు, విద్యుత్‌లో 50--60% ఆదా అవుతుంది.
- కర్బన ఉద్గారాలను 55--85% తగ్గిస్తుంది.
- పశువులను ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో పెంచటం రైతులకు లాభదాయకంగా ఉంటుంది. పంటల వైవిధ్యం, అంతరపంటలు, బహుళ అంచెల పంటలతో వ్యవసాయాదాయ భద్రత, పోషకాహార భద్రత పెరుగు తాయి. రసాయనిక సేద్యం ఏకపంట సాగుతో పోలిస్తే 20--40% అధిక నికర ఆదాయం వస్తుంది.

## జీవామృతం.. 48 గంటలు పులిస్తే చాలు!

జీవామృతం కోసం పేడ, మూత్రం, పప్పుల పిండి, బెల్లం, మట్టిని డ్రమ్ము నీటిలో కలిపిన తర్వాత 2--3 రోజులు పులియబెట్టి పంటలకు వాడుకోడానికి సిద్ధమైనట్లే. కలిపిన 48 గంటల్లో బ్యాక్టీరియా పూర్తిస్థాయిలో వృద్ధి చెందుతుంది. సిద్ధమైన జీవామృతాన్ని వేసవిలో 7 రోజుల వరకు, శీతాకాలంలో 8--10 రోజుల్లో వాడుకోవచ్చని నీతి ఆయోగ్ ప్రకృతి వ్యవసాయ శిక్షణ మాన్యువల్ చెబుతోంది.

## ప్రకృతి సేద్యానికి మార్గదర్శకం

రసాయనిక వ్యవసాయానికి ఒక సుస్థిరమైన ప్రత్యామ్నాయం ప్రకృతి వ్యవసాయం. ఇటు సంప్రదాయ విజ్ఞానాన్ని అటు ఆధునిక పర్యావరణ విజ్ఞానాన్ని ఇముడ్చుకొని ప్రకృతి వ్యవసాయ పద్ధతులు రూపొందాయి. ప్రస్తుతం ఆధునిక వ్యవసాయంలో ఎదురవుతున్న సవాళ్లకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు దీటైన సమాధానాలు ఇవ్వగలవు. తక్కువ వనరులతో, తక్కువ ఖర్చుతోనే వ్యవసాయానికి సుస్థిరత చేకూర్చటం సాధ్యమని ఈ పద్ధతులు చాటి చెబుతున్నాయి. దేశవ్యాప్తంగా రైతులకు, విస్తరణ సిబ్బందికి ప్రకృతి సేద్య పద్ధతులపై శిక్షణ ఇవ్వటానికి ఈ మాన్యువల్ మార్గదర్శకంగా నిలుస్తుంది.

# వేసవిలో శరీరానికి చల్లదనాన్ని, పోషకాలను అందించే అద్భుతమైన పానీయం ఇది.. ఎలా తయారు చేయాలంటే..?



వేసవి కాలం ప్రారంభమయ్యాక చల్లని పానీయాలు రోజువారీ జీవితంలో భాగమవుతాయి. మార్కెట్‌లో రెడీమేడ్ డ్రింక్స్, మిక్స్‌లు సులభంగా లభిస్తున్నప్పటికీ, సంప్రదాయ భారతీయ పానీయాలకు ప్రత్యేక స్థానం ఇప్పటికీ ఉంది. అలాంటి ప్రసిద్ధ పానీయాల్లో తండాయి ఒకటి. ఇది రుచితోపాటు శరీరాన్ని చల్లబరచే గుణాల వల్ల ప్రత్యేకంగా గుర్తింపు పొందింది. సాధారణంగా హోలీ పండుగ సమయంలో ఎక్కువగా తయారుచేసే తండాయి, వేసవి మొత్తం తాగడానికి అనువైన పానీయం. పాలు, డ్రై ఫ్రూట్స్, సుగంధ ద్రవ్యాలు, గులాబీ రేకులు, కుంకుమపువ్వు కలిపి తయారు చేసే ఈ పానీయం శరీరానికి శక్తిని అందించడమే కాకుండా, తాగిన వెంటనే తాజాగా అనిపించేలా చేస్తుంది. ఇంట్లో తండాయి మసాలా తయారు చేసుకోవడం వల్ల మనకు కావలసిన రుచులు, తీపి స్థాయి అన్నీ మనమే నియంత్రించుకోవచ్చు.

## ఇలా చేయాలి..

ఇంట్లో తండాయి మసాలా తయారీ చాలా సులభం. బాదం, జీడిపప్పు, పిస్తా వంటి డ్రై ఫ్రూట్స్‌తో పాటు సోంపు, గసగసాలు, యాలకులు, మిరియాలు వంటి సుగంధ ద్రవ్యాలు ప్రధానంగా ఉపయోగిస్తారు. వీటితోపాటు గులాబీ రేకులు, కుంకుమపువ్వు కూడా ప్రత్యేక సువాసనను ఇస్తాయి. తయారీ విధానంలో మొదట అన్ని డ్రై ఫ్రూట్స్, గింజలను శుభ్రంగా కడిగి పూర్తిగా ఆరబెట్టాలి. తేమ లేకుండా ఉండేలా చూసుకోవాలి. తరువాత యాలకులు, మిరియాలు, సోంపు, గసగసాలు మొదటగా మెత్తగా పొడి చేయాలి. తరువాత బాదం, జీడిపప్పు, పిస్తా, మెలన్ గింజలను వేసి కొద్దిగా దట్టంగా ఉండేలా గ్రైండ్ చేయాలి. ఆ తరువాత గులాబీ రేకులు, కుంకుమపువ్వు వేసి మరోసారి మిక్స్ చేయాలి. ఈ మిశ్రమం సువాసనతో కూడిన మసాలాగా తయారవుతుంది. పూర్తిగా చల్లారిన తరువాత గాలి చొరబడని సీసాలో నిల్వచేస్తే ఎక్కువ రోజుల పాటు తాజాగా ఉంటుంది.

## చల్లని పాలలో కలిపి..

ఈ మసాలాతో తండాయి తయారు చేయడం కూడా చాలా ఈజీ. చల్లని పాలలో ఒకటి లేదా రెండు టీస్పూన్లు మసాలా కలిపి, అవసరమైతే చక్కెర వేసి బాగా కలిపి సర్వ్ చేస్తే చాలు. ఇది శరీరాన్ని లోపల నుంచి చల్లబరచడంలో సహాయపడుతుంది. ఇంట్లో తయారు చేసిన తండాయి మసాలా సహజమైన రుచితో పాటు ఆరోగ్య ప్రయోజనాలను కూడా అందిస్తుంది. అయితే ఇది తీపి ఎక్కువగా ఉండే పానీయం కాబట్టి మితంగా తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
www.arunaprabha.com
శుక్రవారం - 21- ఆగష్టు - 2026

## రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు..

దేశ ఆధునికీకరణకు రాజీవ్ గాంధీ దూరదృష్టి బలమైన పునాది --- మల్‌రెడ్డి రాంరెడ్డి.



ఎల్బీనగర్: అరుణ ప్రభ.నవభారత నిర్మాత, మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఎల్బీనగర్‌లోని ఆయన విగ్రహానికి తెలంగాణ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (౦+=ఐజ) ఛైర్మన్ శ్రీ మల్‌రెడ్డి రాంరెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మల్‌రెడ్డి రాంరెడ్డి మాట్లాడుతూ.. దేశ అభివృద్ధి, ఆధునికీకరణ, యువత భవిష్యత్తు కోసం దూరదృష్టితో పనిచేసిన మహానేత రాజీవ్ గాంధీ అని కొనియాడారు. భారతదేశాన్ని 21వ శతాబ్దం వైపు నడిపించేందుకు ఆయన తీసుకున్న ప్రగతిశీల నిర్ణయాలు దేశ ప్రగతికి బలమైన పునాది వేశాయని అన్నారు.కంప్యూటరీకరణ, టెలికమ్యూనికేషన్స్, సాంకేతిక రంగాలకు రాజీవ్ గాంధీ ఇచ్చిన ప్రాధాన్యత దేశంలో సాంకేతిక విప్లవానికి పునాది వేసిందన్నారు. భవిష్యత్ అవసరాలను ముందుగానే గుర్తించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని దేశవ్యాప్తంగా విస్తరించేందుకు కృషి చేసిన దూరదృష్టి గల నాయకుడని పేర్కొన్నారు.స్థానిక సంస్థలను బలోపేతం చేయడం, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజాస్వామ్యాన్ని మరింత పటిష్టం చేయడం కోసం రాజీవ్ గాంధీ చేసిన కృషి ఎంతో కీలకమైందన్నారు. నేడు భారతదేశం ప్రపంచ ఐటీ రంగంలో అగ్రగామిగా ఎదగడంలో ఆయన ప్రారంభించిన సాంకేతిక ప్రగతి విధానాల ప్రభావం ఉందని తెలిపారు.హైదరాబాద్ ప్రపంచస్థాయి ఐటీ, సాంకేతిక కేంద్రంగా ఎదగడంలోనూ అప్పట్లో తీసుకున్న ప్రగతిశీల నిర్ణయాల ప్రభావం ఉందని మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు. దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని విశ్వసించిన రాజీవ్ గాంధీ యువతకు ఆధునిక విద్య, సాంకేతిక పరిజ్ఞానం, నూతన ఆలోచనలకు ప్రాధాన్యత కల్పించారని చెప్పారు.దేశ సేవలో ప్రాణత్యాగం చేసిన రాజీవ్ గాంధీ త్యాగం చిరస్మరణీయమని, దేశ అభివృద్ధికి ఆయన అందించిన సేవలను ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని అన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లి ఆధునిక, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణానికి కృషి చేయడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు."ఆధునిక, సాంకేతిక, అభివృద్ధి చెందిన భారతదేశం కోసం రాజీవ్ గాంధీ గారు చూపిన మార్గం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమే. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే మనందరి బాధ్యత" అని మల్‌రెడ్డి రాంరెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కమిషన్



సభ్యులు సంకేపల్లి సుధీర్ రెడ్డి, యాదగిరిగుట్ట దేవస్థానం పాలకమండలి సభ్యురాలు పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, మాజీ కార్పొరేటర్లు రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, లక్ష్మీ ప్రసన్న, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్యాల జైపాల్ రెడ్డి, మెగావత్ గణేష్ నాయక్, పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, డివిజన్ అధ్యక్షులు కంచర్ల కవిత, రవీందర్ గౌడ్, సునీల్ బాబు, పర్వతి గణేష్ రెడ్డి, శ్రీనాథ్, చెరుకు చిరంజీవి, కందికంటి శ్రీధర్ గౌడ్, కళ్లెం నరసింహా రెడ్డి, మాజీ డివిజన్ అధ్యక్షులు దాచర్లపల్లి శ్రీపాల్ రెడ్డి, లింగాల కిషోర్ గౌడ్, బండ సురేందర్ రెడ్డి, ఎర్రవెల్లి మంజుల రెడ్డి, బద్దుల వేణు యాదవ్, కుట్ల నరసింహ యాదవ్, సీనియర్ నాయకులు ఆనంద్ గౌడ్, బాబు గౌడ్, శేఖర్, జైపాల్ రెడ్డి, షరీఫ్, ఆదివాసీ వైస్ చైర్మన్ గాంధీ నాయక్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహనలో జిల్లాకు రాష్ట్ర స్థాయిలో రెండో స్థానం



ఎల్లారెడ్డిపేట అరుణప్రభ న్యూస్, ఆగస్టు 20: మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించినందుకు రాజన్న సిరిసిల్ల జిల్లాకు రాష్ట్ర స్థాయిలో రెండో స్థానం లభించింది. జిల్లా పోలీసుల కృషిని రాష్ట్ర ఫోర్స్ ప్రశంసించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే జిల్లా పోలీసు యంత్రాంగాన్ని అభినందించారు.అంతర్జాతీయ మాదకద్రవ్యాల దుర్వినియోగం మరియు అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా జూన్ 22 నుంచి 26 వరకు నిర్వహించిన మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన వారోత్సవాల్లో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు, యువతతో పాటు ప్రజలను భాగస్వాములను చేస్తూ మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించారు.మాదకద్రవ్యాల వినియోగానికి యువత ఆకర్షితులు కాకుండా ఉండేలా వివిధ కార్యక్రమాలు, ప్రచార కార్యక్రమాలను నిర్వహించారు. ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడంలో జిల్లా పోలీసుల పనితీరును గుర్తించిన రాష్ట్ర ఫోర్స్ జిల్లాను రాష్ట్ర స్థాయిలో రెండో స్థానానికి ఎంపిక చేసింది.ఈ సందర్భంగా ఎస్పీ మహేష్ బి. గితే మాట్లాడుతూ రాజన్న సిరిసిల్ల జిల్లాను గంజాయి, డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడమే జిల్లా పోలీసుల లక్ష్యమని అన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలన ఒక్క పోలీస్ శాఖతోనే సాధ్యం కాదని, ప్రజలు, తల్లిదండ్రులు, విద్యార్థులు, యువత ప్రతి ఒక్కరూ భాగస్వాములై పోలీసులకు సహకరించాలని కోరారు.ముఖ్యంగా యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని ఎస్పీ పిలుపునిచ్చారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



ఎల్లారెడ్డిపేట అరుణప్రభ, ఆగస్టు 20: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం మాజీ ప్రధాని, స్వర్గీయ రాజీవ్ గాంధీ 82వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూడిద రాజేందర్ మాట్లాడుతూ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు అనిర్వచనీయమని అన్నారు. జవహర్ రోజ్‌గార్ యోజన ద్వారా నిధులను గ్రామాలకు తీసుకువచ్చిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందని తెలిపారు. ఐటీ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిన దూరదృష్టి కలిగిన నాయకుడని కొనియాడారు. ప్రజల కోసం తన ప్రాణాలను సైతం అర్పించిన మహానేతగా రాజీవ్ గాంధీ చరిత్రలో నిలిచిపోయారని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు దొమ్మాటి నర్సయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు దత్తాద్రి గౌడ్, జిల్లా నాయకులు సద్ది లక్ష్మారెడ్డి, ఎస్కే సాహెబ్, మర్రి శ్రీనివాసరెడ్డి, మేడిపల్లి దేవానందం, చేపూరి రాజేశం, చెన్ని బాబు, గంట బుచ్చగౌడ్, భాగ్యరాజ్, వెంకటేష్ మూర్తి, మిండే శ్రీనివాస్, పద్మారెడ్డి, దండు శ్రీనివాస్, సత్యనారాయణ, ఎలియాస్, లింగం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళన కలెక్టరేట్ ముట్టడికి యత్నం



ఎల్లారెడ్డిపేట అరుణప్రభ న్యూస్. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ విద్యార్థులు గురువారం ఆందోళనకు దిగారు. శక్తి స్కీమ్‌ను రద్దు చేయడంతో పాటు జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని, పాలిటెక్నిక్ కళాశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, ధర్నా నిర్వహించారు.పాలిటెక్నిక్ కళాశాల నుంచి విద్యార్థులు భారీ ర్యాలీగా జిల్లా కలెక్టరేట్‌కు చేరుకున్నారు. అనంతరం కలెక్టరేట్ ప్రధాన గేటు ఎదుట బైఠాయించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో పోలీసులు భారీగా మోహరించి కలెక్టరేట్ గేటు వద్ద బారికేడ్లు ఏర్పాటు చేశారు.కలెక్టరేట్‌లోకి వెళ్లేందుకు విద్యార్థులు ప్రయత్నించడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో విద్యార్థులు, పోలీసుల మధ్య కొద్దిసేపు తోపులాట చోటుచేసుకుంది. బారికేడ్లను తోసుకుంటూ ముందుకు వెళ్లేందుకు విద్యార్థులు ప్రయత్నించారు.పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి, శక్తి స్కీమ్‌ను పునరుద్ధరించాలని, జీవో నంబర్ 97ను రద్దు చేయడంతో పాటు కళాశాలల్లో అవసరమైన వసతులు కల్పించి పాలిటెక్నిక్ విద్యను కాపాడాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ గద్దం నగేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.

## కన్నుల పండుగగా చిన్న జీయర్ స్వామి 70వ నక్షత్ర మహోత్సవాలు

భక్తిశ్రద్ధలతో నగర సంకీర్తన.. విష్ణు సహస్రనామ పారాయణం




ఎల్లారెడ్డిపేట అరుణప్రభ న్యూస్, ఆగస్టు 20:ఎల్లారెడ్డిపేట మండలంలో శ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి 70వ నక్షత్ర మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా కొనసాగుతున్నాయి. మహోత్సవాల్లో భాగంగా గురువారం సద్ది మద్దులరెడ్డి సంఘం వద్ద ఉన్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయం నుంచి శ్రీ షిర్డీ సాయిబాబా మందిరం వరకు భక్తులు శ్రీరామ నామస్మరణతో నగర సంకీర్తన నిర్వహించారు.శ్రీరామ హృదయ కళాశాల్ని ముందుంచి భక్తులు భజనలు, కీర్తనలు ఆలపిస్తూ ఆలయం వరకు ఊరేగింపుగా వెళ్లారు. అనంతరం ఆలయంలో విష్ణు సహస్రనామ పారాయణం సమర్పించి శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం, ప్రత్యేక ఆరాధనలు నిర్వహించారు. అందాల్ తిరునక్షత్ర సందర్భంగా గోదా గోష్ఠి భక్త మహిళా బృందం ఆధ్వర్యంలో చెందిన సుమారు 35 మంది సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఇంటింటా సత్సంగం.. రామనామ సంకీర్తనలోకకల్యాణాన్ని ఆకాంక్షిస్తూ మహోత్సవాల సందర్భంగా ప్రతిరోజూ ఉదయం నుంచి సాయంత్రం వరకు ఇంటింటా సత్సంగాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. "శ్రీరామ జయరామ జయ జయ రామ" నామస్మరణతో నగర సంకీర్తన, శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గోదా గోష్ఠి భక్త మహిళా బృందం ప్రతినిధి ముప్పవరం ఉదయలక్ష్మి, నగర సంకీర్తన నిర్వాహకులు గోష్ఠురు, విష్ణు సహస్రనామ పారాయణులు గన్న పద్మారెడ్డి, గోదా గోష్ఠి భక్త మహిళా బృందం సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# జీవజలం --- అక్షరం, గళం, ఉద్యమం కలిసిన జీవన ప్రవాహం

గాజోజు నాగభూషణం అభినందన సంచికపై సమీక్ష డాక్టర్ పెరుక రాజు

కొన్ని జీవితాలు కాలాన్ని దాటిపోతాయి.
కొన్ని జీవితాలు కాలానికే అర్థం చెబుతాయి.
మరికొన్ని జీవితాలు తమ చుట్టూ మనుషులను, మాటలను, జ్ఞాపకాలను, ఉద్యమాలను, అక్షరాలను ఒక ప్రవాహంలా కలుపుకుంటూ సాగుతాయి.
గాజోజు నాగభూషణం జీవితం అలాంటి ప్రవాహం.
అందుకే ఆయనపై వెలువడిన అభినందన సంచికకు "జీవజలం" అనే పేరు కేవలం శీర్షిక కాదు---ఆయన జీవన స్వభావానికే సరైన నిర్వచనం.




సాహితీ సోపతి, కరీంనగర్ ప్రచురించిన ఈ 420 పుటల గ్రంథం ఉద్యోగ విరమణ సందర్భంగా వెలువడిన సాధారణ అభినందన సంచిక కాదు. కవి, గాయకుడు, కథకుడు, బాలసాహిత్య సృజనకర్త, ఉపాధ్యాయుడు, ఉద్యమకారుడు, సంస్థల నిర్వాహకుడు, అన్నింటికీ మించి అపారమైన మానవత్వం కలిగిన ఒక వ్యక్తిత్వాన్ని అనేక హృదయాల నుంచి పునర్నిర్మించిన సజీవ జీవితచిత్రం.ప్రధాన సంపాదకుడు కూకట్ల తిరుపతి ఆధ్వర్యంలో రూపొందిన ఈ గ్రంథంలో సుమారు 156 మంది సాహితీవేత్తలు, మిత్రులు, సహచరులు, కుటుంబ సభ్యులు తమ అనుభవాలు, అభిప్రాయాలు, జ్ఞాపకాలు, సాహిత్య విశ్లేషణలను అందించారు. డా. నలిమెల భాస్కర్, ఆచార్య ఎస్. గోపి, జూలూరు గౌరీశంకర్, డా. యాకూబ్ వంటి ప్రముఖుల మాటలు గాజోజు వ్యక్తిత్వంలోని విభిన్న కోణాలను మరింత స్పష్టంగా వెలిగిస్తాయి.ఆచార్య ఎస్. గోపి పేర్కొన్నట్లు గాజోజుది "కలం, గళం కలగలిసిన అరుదైన వ్యక్తిత్వం." డా. నలిమెల భాస్కర్ ఆయన స్నేహాన్ని "వెయ్యి ఏనుగుల పెట్టు"గా అభివర్ణించడం ఎంత అర్థవంతమో, అంత సార్థకమూ. ఎందుకంటే గాజోజు దగ్గర స్నేహం ఒక పరిచయం కాదు భారం మోసే భుజం. సాహిత్యం ఒక అభిరుచి కాదు సమాజాన్ని తాకే బాధ్యత.ఆయన రాసిన "మట్టి సరిగమలు" వానీలు, "ప్రాణదీపం" కవిత్వం, "గాజోజు నాగభూషణం కథలు", "నెత్తుటి గాయాలు" ఉద్యమ గేయాలు---ఇవన్నీ వేర్వేరు ప్రక్రియలు అయినా వాటి అంతరాత్మ ఒక్కటే: మనిషి.గద్దె పరకను కూడా చరిత్రగా చూడగల చూపు. కన్నీటిని కవిత్వంగా మలచగల హృదయం, అన్యాయాన్ని గేయంగా ఎదిరించే గళం. బాధను కథగా నిలబెట్టే కలం ఈ నాలుగు గాజోజు సృజనకు మూలస్తంభాలు.కానీ "జీవజలం"లో అత్యంత కదిలించే అధ్యాయం ఆయన బాల్యం.మూడేళ్ల వయసులోనే తండ్రిని కోల్పోయిన బాలుడు.నలుగురు పిల్లలను నిలబెట్టడానికి బట్టలు కుట్టిన, బీడీలు చుట్టిన తల్లి.బియ్యం లేని రోజులు.తొడు రొట్టెలతో గడిచిన ఆకలి.సీట్లు తాగి పడుకున్న రాత్రులు.చెప్పులు లేక మండే నేలపై నడిచిన బాల్యం.ఇవి కేవలం దారిద్ర్యపు జ్ఞాపకాలు కావు. గాజోజు వ్యక్తిత్వానికి పునాదులు.ఆకలి అతనిలో అసహనాన్ని కాదు సానుభూతిని పెంచింది.అన్యాయం ప్రతీకారాన్ని కాదు ప్రతిఘటనను నేర్పింది.కష్టం అతన్ని మూసివేయలేదుఇతరుల బాధకు తెరిచింది.అందుకే ఆయనలో కనిపించే మానవత్వం పుస్తకాల నుంచి వచ్చిన సిద్ధాంతం కాదు; జీవితం రక్తంతో రాసిన పాఠం.తండ్రికి ఇచ్చిన మాట కోసం పిల్లల చదువును ఆపకుండా పోరాడిన తల్లి ఆయన జీవితంలో మొదటి విశ్వవిద్యాలయం. ఆ తల్లి నీడనే గాజోజు తరువాత తన విద్యార్థులపై విస్తరించాడు.

ఉపాధ్యాయుడిగా, ప్రధానోపాధ్యాయుడిగా మూడు దశాబ్దాల సేవలో పిల్లలకు పాఠ్యపుస్తకాలు మాత్రమే కాదు, జీవితం చదవడం నేర్పాడు. మట్టిలోని మాణిక్యాలను గుర్తించి మెరిపించిన గురువుగా నిలిచాడు.అయితే ఆయన అడుగు బడి గడప వద్ద ఆగలేదు.తెలంగాణ మలిదశ ఉద్యమంలో భాగస్వామ్యం, తెలంగాణ రచయితల వేదికతో అనుబంధం, స్వరాంజలి కల్చరల్ అసోసియేషన్, ఈగల్ ట్రస్ట్, లోకసత్తా, కరీంనగర్ ఫిలిం సొసైటీ, సాహితీ సోపతి వంటి సంస్థలతో సాగిన ప్రయాణం ఆయనను ఒక కార్యశీల సాహితీవేత్తగా నిలబెట్టింది. 2009లో టీవీ నంది అవార్డుల జ్యూరీ సభ్యుడిగా వ్యవహరించడం ఆయన కళా అవగాహనకు మరో గుర్తింపు.గాజోజు ప్రత్యేకత ఇదేఆయన వేదికలపై మాట్లాడిన మనిషి మాత్రమే కాదు ఆచరణలోనూ ఆ విలువలను నడిచిన మనిషి.కవిత రాసిన మనిషి మాత్రమే కాదు; కవితలో చెప్పిన విలువలతో జీవించేందుకు ప్రయత్నించిన మనిషి."జీవజలం"లో 156 మంది స్పందనలు ఉండటం ఈ గ్రంథానికి గొప్ప బలం.ఒక వ్యక్తి గురించి ఇంతమంది రాయడం అంటే అతను ఎన్నో అవార్డులు పొందాడనే కంటే గొప్ప విషయం. ఎందుకంటే పురస్కారం ప్రతిభకు లభించవచ్చు; కానీ ఇన్ని హృదయాల ప్రేమ వ్యక్తిత్వానికి మాత్రమే లభిస్తుంది.ఒకరికి ఆయన కవి.మరొకరికి గాయకుడు.ఇంకొకరికి ఉద్యమ సహచరుడు.విద్యార్థికి గురువు.మిత్రుడికి నమ్మకమైన భుజం.కుటుంబానికి ఆధారం.సాహిత్యానికి నిరంతర సాధకుడు.ఇన్ని రూపాల వెనుక కనిపించే మూల రూపం మాత్రం ఒక్కటేమంచి మనిషి.అందుకే ఈ సంచికలో కొన్నిచోట్ల ఒకే విషయాలు పలుమార్లు వినిపించినా అవి పునరుక్తిలా అనిపించవు. ఒకే దీపాన్ని వేర్వేరు కిటికీల నుంచి చూసినట్లుంటాయి.ప్రతి రచయిత తన గాజోజును మనకు పరిచయం చేస్తాడు. ఈ బహుస్వరతే "జీవజలం"కు జీవం.గ్రంథాన్ని ఆత్మీయులకు అంకితం చేయడం ఆయనలోని కృతజ్ఞతా సంస్కారానికి మరో సూచిక. సంబంధాలను మరచిపోకుండా, తన జీవిత నిర్మాణంలో భాగమైన వారిని గుర్తుంచుకోవడం గాజోజు వ్యక్తిత్వానికి సొంత లక్షణం.ఆయనలోని ఈ స్వభావాన్ని ఒక్క మాటలో చెప్పాలంటే---అమృతత్వం.అమ్మ తనకోసం నిల్వచేయదు పంచుతుంది.జలం తనకోసం ప్రవహించదు దాహం తీర్చుతుంది.చెట్టు తనకోసం నీడ ఇవ్వదు; దారిపోయినా వచ్చినవారిని కాపాడుతుంది.గాజోజు జీవితం కూడా అలాంటిదే.ఉద్యోగ విరమణ ఒక అధికారిక ముగింపు కావచ్చు. కానీ గాజోజు వంటి సృజనాత్మక వ్యక్తికి అది కొత్త అధ్యాయం మొదలు మాత్రమే. ఆయనకు ఇంకా రాయాల్సిన కథలున్నాయి, పాడాల్సిన పాటలున్నాయి, పలకాల్సిన మాటలున్నాయి, తాకాల్సిన హృదయాలున్నాయి.బాల్యంలో ఆకలి అతన్ని పరీక్షించింది.యవ్వనంలో ఉద్యమం అతన్ని పదును పెట్టింది.ఉపాధ్యాయ వృత్తి అతన్ని పరిపక్వం చేసింది.సాహిత్యం అతనికి స్వరం ఇచ్చింది.మానవత్వం అతన్ని సంపూర్ణుడిని చేసింది.అందుకే "జీవజలం" ఒక ఉద్యోగ విరమణ సంచిక కాదు. ఒక జీవితాన్ని సమాజం తిరిగి చదివిన పుస్తకం.ఈ గ్రంథం చివరి పుట మూసిన తరువాత మనకు గాజోజు నాగభూషణం గురించి మాత్రమే కాదు, ఒక ప్రశ్న గురించి కూడా ఆలోచన మొదలవుతుంది---మన జీవితాంతంలో మన గురించి ఎంతమంది ఏమి రాశారు అన్నది కాదుమన వల్ల ఎన్ని హృదయాల్లో మంచి జ్ఞాపకం మిగిలింది అన్నదే అసలు జీవన ప్రమాణం.ఆ ప్రమాణంలో గాజోజు నాగభూషణం సంపన్నుడు.అందుకే ఆయన---కలం కదిలితే కవిత,గళం విప్పితే గానం,అడుగు వేస్తే ఉద్యమం,చేయి చాచితే ఆదరణ,హృదయం తెరిస్తే మానవత్వం."జీవజలం" ఒక పుస్తకం కాదుఒక మనిషి సంపాదించిన హృదయాల సమాహారం.ఒక కాలం సాక్ష్యంగా నిలిచిన జీవన ప్రవాహం.మంచితనానికి అక్షరరూపం.గాజోజు నాగభూషణంనిజంగా మంచికి మారుపేరు.

డా. పెరుక రాజుకవి, రచయిత
బహుభాషా వేత్త విమర్శకుడు
7810032847

## అన్నదాతల ఆర్థిక అభివృద్ధికి సహకార సంఘం కృషి

10 మంది రైతులకు రూ.62.80 లక్షల దీర్ఘకాలిక రుణాల చెక్కుల పంపిణీ



ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 20 (అరుణప్రభ):ఎల్లారెడ్డిపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకు దీర్ఘకాలిక రుణాల చెక్కులను గురువారం పంపిణీ చేశారు. సంఘ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి 10 మంది రైతులకు మొత్తం రూ.62.80 లక్షల విలువైన దీర్ఘకాలిక రుణాల చెక్కులను అందజేశారు.ఈ రుణాల ద్వారా ఎల్లారెడ్డిపేటకు చెందిన ముగ్గురు, నారాయణపూర్‌కు చెందిన ఒకరు, బొప్పాపూర్‌కు చెందిన ఇద్దరు, పదిరకు చెందిన ఒకరు, బండలింగంపల్లికి చెందిన ఇద్దరు, సింగారానికి చెందిన ఒక రైతు లబ్ధి పొందారు.ఈ సందర్భంగా గుండారపు కృష్ణారెడ్డి మాట్లాడుతూ.. రైతుల ఆర్థిక స్వావలంబనకు తోడ్పడటంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి సహకార సంఘం ద్వారా పెద్దఎత్తున దీర్ఘకాలిక రుణాలు అందిస్తున్నామని తెలిపారు. రైతులు వ్యవసాయంతో పాటు డైరీ, గొర్రెల పెంపకం, పట్టు పురుగుల పెంపకం, కోళ్ల పెంపకం వంటి అనుబంధ రంగాల్లోనూ అభివృద్ధి సాధించాలని సూచించారు.బోరు మోటార్లు, పైప్‌లైన్లు, భూమి అభివృద్ధి, కర్షకమిత్ర, ట్రాక్టర్లు, హార్వెస్టర్లు తదితర అవసరాల కోసం సహకార సంఘాల ద్వారా అందిస్తున్న దీర్ఘకాలిక రుణాలను రైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ వైస్ చైర్మన్ జంగిటి సత్తయ్య, డైరెక్టర్లు కనకట్ల సుధాకర్, గంద్ర ప్రభాకర్‌రావు, రైతులు దొమ్మటి లక్ష్మీ--దేవయ్య, బందారపు భానుచందర్, బాధ రాజయ్య, ద్యాగాల లక్ష్మీ, లంబ పర్వతాలు, సంఘ సెక్రటరీ అజయ్‌కుమార్, సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాచర్ల బొప్పాపూర్‌లో వెంచర్ల హద్దుల తొలగింపు.

పంచాయతీ స్థలాల పరిరక్షణకు నూతన పాలకవర్గం చర్యలు.



ఎల్లారెడ్డిపేట.అరుణప్రభ న్యూస్.ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో గత పంచాయతీ పాలకవర్గం హయాంలో ఏర్పాటు చేసిన వెంచర్లలో ప్లాట్ల హద్దు రాళ్ల తొలగింపు, గ్రామ పంచాయతీకి కేటాయించిన స్థలాల పరిరక్షణ అంశం చర్చనీయాంశంగా మారింది. నూతన గ్రామ పంచాయతీ పాలకవర్గంలోని సర్పంచ్ భర్త, పలువురు వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి సంతోష్ కలిసి కొన్ని వెంచర్లలోని ప్లాట్ల హద్దు రాళ్లను తొలగించినట్లు గ్రామ పంచాయతీ పాలక వర్గ సబ్యులు తెలిపారు.వెంచర్లు ఏర్పాటు చేసిన సమయంలో ఒక వెంచర్‌లో గ్రామ పంచాయతీకి కేటాయించిన సుమారు 700 గజాల స్థలాన్ని కాపాడేందుకు నూతన పాలకవర్గం హద్దు రాళ్లు ఏర్పాటు చేసినట్లు గ్రామ సర్పంచ్ ఇల్లందుల గీతాంజలి భర్త, బీఆర్ఎస్ నాయకుడు ఇల్లందుల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు.పంచాయతీ స్థలం లేకపోవడంతో హద్దు రాళ్ల తొలగింపు.గండి కోట రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెంచర్లలో గ్రామ పంచాయతీకి కేటాయించాల్సిన స్థలం లేకపోవడంతో, ప్లాట్ల హద్దు రాళ్లను గ్రామ పంచాయతీ పాలకవర్గం సహకారంతో పూర్తిగా తొలగించినట్లు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. అదే సమయంలో మంద రాజుకు సంబంధించిన స్థలంలో ఏర్పాటు చేసిన వెంచర్‌లో గ్రామ పంచాయతీకి కేటాయించిన 700 గజాల స్థలాన్ని పరిరక్షించేందుకు హద్దు రాళ్లు ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు.పంచాయతీ కార్యదర్శి పాత్రపై గ్రామస్థుల విమర్శలు.ఈ వెంచర్లు ఏర్పాటు చేసిన సమయంలో రాచర్ల బొప్పాపూర్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శిగా పనిచేసిన సంతోష్ ప్రస్తుతం కూడా ఇదే గ్రామంలో విధులు నిర్వహిస్తున్నారని గ్రామస్థులు పేర్కొంటున్నారు. ఆయనకు తెలియకుండా వెంచర్లు ఎలా ఏర్పాటయ్యాయి? గ్రామ పంచాయతీకి కేటాయించిన స్థలాలు అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ వాటి పరిరక్షణలో నిర్లక్ష్యం ఎందుకు జరిగింది? అనే ప్రశ్నలను పలువురు గ్రామస్థులు లేవనెత్తుతున్నారు.గత పాలకవర్గాలకు పంచాయతీ కార్యదర్శి అనుకూలంగా వ్యవహరించారనే ఆరోపణలు కూడా గ్రామంలో వినిపిస్తున్నాయి.పంచాయతీ స్థలాలను కాపాడాలని డిమాండ్.గ్రామ పంచాయతీకి కేటాయించిన స్థలాలు భవిష్యత్తులో అన్యాక్రాంతం కాకుండా అధికారులు సమగ్రంగా పరిశీలించాలని గ్రామస్థులు కోరుతున్నారు. సంబంధిత వెంచర్లకు అనుమతులు, సర్వే నంబర్లు, లే-అవుట్ వివరాలు, పంచాయతీకి కేటాయించిన స్థలాల విస్తీర్ణం, ప్రస్తుతం వాటి పరిస్థితిపై అధికారులు విచారణ జరిపి వాస్తవాలను వెల్లడించాలని డిమాండ్ చేస్తున్నారు.ఇవే కాకుండా గ్రామంలో నీ పలు వెంచర్లలో గ్రామపంచాయతీ కి కేటాయించిన స్థలాలను కూడా గ్రామ పంచాయతీ పాలక వర్గం,అధికారులు గుర్తించి అట్టి స్థలాలను కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.గ్రామ పంచాయతీకి కేటాయించిన స్థలాలను కాపాడేందుకు నూతన పాలకవర్గం స్వయంగా వెంచర్లలో హద్దు రాళ్లు ఏర్పాటు చేయడం, అవసరమైన చోట్ల ప్లాట్ల హద్దు రాళ్లను తొలగించడం వంటి చర్యలు చేపట్టడాన్ని పలువురు గ్రామస్థులు అభినందించారు. పంచాయతీకి చెందాల్సిన స్థలాలన్నీ రికార్డుల ప్రకారం గుర్తించి, వాటిని పంచాయతీ ఆధీనంలోకి తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఇందిరమ్మ కాలనీలో విద్యుత్ సమస్యల పరిష్కారానికి చర్యలు.



ఎల్లారెడ్డిపేట,అరుణప్రభ న్యూస్ ఆగస్టు 20: ఎల్లారెడ్డిపేట మండలంలోని ఇందిరమ్మ కాలనీలో ఇష్టానుసారంగా ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలు, అస్తవ్యస్తంగా ఉన్న విద్యుత్ వైర్లు, ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించిన మరమ్మతు సమస్యలను పరిష్కరించాలని గ్రామసభలలో పలుమార్లు గ్రామపంచాయతీ దృష్టికి తీసుకెళ్లినట్లు స్థానికులు తెలిపారు.అలాగే సమస్యలను గ్రామపంచాయతీ గ్రూపుల్లో కూడా పలుమార్లు ప్రస్తావించి, విద్యుత్ స్తంభాలు, వైర్లను సక్రమంగా అమర్చడంతో పాటు ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించిన మరమ్మతులు చేపట్టాలని కోరినట్లు పేర్కొన్నారు.ఈ సమస్యలపై స్పందించిన గ్రామ సర్పంచ్, ఎన్‌పీడీసీఎల్ ఏఈ, లైన్‌మెన్లు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు ఇందిరమ్మ కాలనీలో విద్యుత్ సమస్యలను పరిశీలించారు. సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టారు.కాలనీవాసులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలపై స్పందించి, పరిష్కారానికి చర్యలు తీసుకున్న గ్రామ సర్పంచ్, ఎన్‌పీడీసీఎల్ ఏఈ, లైన్‌మెన్లు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులకు స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## జిల్లాలో పలువురు ఎస్ఐల బదిలీలు



ఎల్లారెడ్డిపేట అరుణప్రభ, ఆగస్టు 20: రాజన్న సిరిసిల్ల జిల్లాలో పలువురు సబ్‌ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే గురువారం మధ్యాహ్నం ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాలో పోలీస్ శాఖలో పరిపాలనా అవసరాల దృష్ట్యా ఈ బదిలీలు చేపట్టారు.వేములవాడ రూరల్ ఎస్ఐగా పనిచేస్తున్న వెంకట్రాజంను సిరిసిల్ల టౌన్ ఎస్ఐగా బదిలీ చేశారు. అలాగే ఉపేంద్ర చారిని తంగళ్లపల్లి నుంచి ఇల్లంతకుంట ఎస్ఐగా, అశోక్‌ను ఇల్లంతకుంట నుంచి తంగళ్లపల్లి ఎస్ఐగా బదిలీ చేశారు.అదేవిధంగా ప్రశాంత్‌రెడ్డిని కొనరావుపేట నుంచి వేములవాడ రూరల్ ఎస్ఐగా, రామ్మోహన్‌ను వేములవాడ టౌన్ నుంచి కొనరావుపేట ఎస్ఐగా బదిలీ చేస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన అధికారులు వెంటనే తమకు కేటాయించిన స్థానాల్లో బాధ్యతలు స్వీకరించాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.

## నిజామాబాద్ రూరల్ శాసనసభ్యులు



గౌరవ డాక్టర్ ఆర్. భూపతిరెడ్డి గారి ఆదేశాల మేరకు డీసీసీ ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి ఇటీవల హుస్సేన్‌నగర్ సర్పంచ్ మల్లేష్ అమ్మ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకుని, వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే తాళ్లరామడుగులో ఇటీవల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బండారి నరేష్ తండ్రి ఇటీవల మరణించిన విషయాన్ని తెలుసుకొని ఆ కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు..ఈ కార్యక్రమంలో మాజీ సిరికొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బంగారం రవి , తాళ్లరామడుగు సర్పంచ్ బకారం వరలక్ష్మి సంతోష్ , ఉపసర్పంచ్ నవీన్ , నిజామాబాద్ రూరల్ యూత్ అధ్యక్షులు తుంపల్లి మహేందర్ , కిషోర్ గౌడ్ , గడుకోల్ సర్పంచ్ లతా శంకర్ , గడ్డమీద తండా సర్పంచ్ కేతావత్ రాంసింగ్ , సర్పంచ్ తండా సర్పంచ్ మలావత్ శోభా జీవన్ నాయక్ , పాపా గంగారెడ్డి గారు, హుస్సేన్ గంగారెడ్డి, జీజదీవినోద్ తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక ప్రజా ఉద్యమాలకు సంసిద్ధమవుదాం



ఎల్లారెడ్డిపేట, అరుణప్రభ న్యూస్ ఆగస్టు 20: ఎమ్మార్పీఎస్ సంస్థాగత నూతన నిర్మాణంలో భాగంగా ఎల్లారెడ్డిపేట పట్టణ కమిటీని ఏర్పాటు చేశారు. పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆదేశాల మేరకు జిల్లా ఇన్‌చార్జి పుట్ట రవి మాదిగ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పట్టణ అధ్యక్షుడిగా జేరిపోతుల సతీష్ మాదిగను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ఖానాపురం లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ కుల, వర్గ, లింగ, మత వివక్షలకు వ్యతిరేకంగా పీడిత వర్గాల హక్కుల కోసం నిరంతరం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సామాజిక, ఆర్థిక వివక్షలు లేని సమాజ నిర్మాణానికి దీర్ఘకాలిక పోరాటాలకు సిద్ధం కావాలని కోరారు.సమావేశంలో నూతన కమిటీ సభ్యులు, కులబంధువులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## 22.న సబ్ జూనియర్ బాల్ బ్యాట్మెంటన్ క్రీడా పోటీలకు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్ల ఎంపికలు.

తెలంగాణ బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఆదేశానుసారం.



ఈ నెల 22న ఉమ్మడి నిజామాబాద్ జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో జిల్లా బాలుర మరియు బాలికల బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారుల ఎంపికలను విజయ్ హై స్కూల్ ఆర్మూర్ లో నిర్వహించడం జరుగుతుంది.ఎంపికలో పాల్గొనే క్రీడాకారుల వయస్సు 02/01/ 2011 తేదీ తర్వాత జన్మించిన వారు అర్హులు. ఎంపికైన క్రీడాకారులు ఈనెల 28వ తేదీ నుండి 30వ తేదీ వరకు సంగారెడ్డి జిల్లా బీహెచ్ఈఎల్ లోని శ్రీ వాణి విద్యా నికేతన్ స్కూల్లో గ్రౌండ్స్ లో నిర్వహించే 45వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలకు జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారు. క్రీడాకారులు తదితర వివరాలకు ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగేష్ ను (9963555987) సంప్రదించగలరు.

## సన్న బియ్యాన్ని పారదర్శకంగా పంపిణీ చేయాలి.

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.



ఎల్లారెడ్డిపేట, అరుణప్రభ న్యూస్ ఆగస్టు 20:ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని పారదర్శకంగా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అధికారులను ఆదేశించారు. గురువారం బోయినపల్లి మండల కేంద్రంలోని చౌకధరల దుకాణాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. లబ్ధిదారులకు మూడు నెలలకు సంబంధించిన సన్న బియ్యం పంపిణీ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఇప్పటివరకు ఎంతమంది లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అలాగే లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న విధానం, పంపిణీ ప్రక్రియపై ఆరా తీశారు. అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం నిర్దేశించిన మేరకు సన్న బియ్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.కలెక్టర్ వెంట తహసీల్దార్ షరీఫుద్దీన్, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.



## దిండి లో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు.



అరుణ ప్రభ, డిండి ,ఆగస్టు 20,దేవరకొండ నియోజకవర్గంలోని దిండి మండల కేంద్రంలో రాజీవ్ గాంధీ చౌరస్తాలో, రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద నవ భారత నిర్మాత ,భారతరత్న పురస్కార గ్రహీత ,స్వర్గీయ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వరరావు, దిండి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ముత్యాల శశిధర్ రెడ్డి ,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డమీద సాయి, పోలం లక్ష్మణ్, వావిళ్ళ సలయ్య, బా దమోని శ్రీనివాస్ గౌడ్, ఎదురు రామకృష్ణ, ఎమ్మె కలీం, మాధవ్ గౌడ్, మాకం సైదులు ,మూడవ కృష్ణ, ప్రవీణ్ రెడ్డి, నూకం చంద్రయ్య, బుషిపాక బాలయ్య ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి,ఏఐసీసీ పరిశీలకులు దీపక్ రాథోడ్,టీపీసీసీ పరిశీలకులు దుద్దిళ్ల శ్రీను బాబు, రియాజ్ గారు, మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ శేట్కర్ గారు



నారాయణఖేడ్ నియోజకవర్గంసంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడి నియామక ప్రక్రియలో భాగంగా నారాయణఖేడ్ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల అభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి ఏఐసీసీ పరిశీలకులు దీపక్ రాథోడ్, టీపీసీసీ పరిశీలకులు దుద్దిళ్ల శ్రీను బాబు, రియాజ్ గారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల బాధ్యులు మరియు ముఖ్య కార్యకర్తలతో పరిశీలకులు సమావేశమై డీసీసీ అధ్యక్ష పదవికి సంబంధించి వారి అభిప్రాయాలను నమోదు చేసుకున్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తూ, కార్యకర్తలకు అండగా ఉండే సమర్థవంతమైన నాయకుడిని డీసీసీ అధ్యక్షుడిగా ఎంపిక చేయాలని కోరారు. సేకరించిన నివేదికలను, అభిప్రాయాలను అధిష్టానానికి నివేదించి పార్టీ ఏకాభిప్రాయంతో త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటుందని పరిశీలకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, సర్పంచ్లు, మున్సిపల్ కౌన్సిలర్లు,మండల స్థాయి అధ్యక్షులు,సీనియర్ నాయకులు,యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు మరియు భారీ సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## శంకరంపేట్‌లో ఘనంగా మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్న గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు



నారాయణఖేడ్ నియోజకవర్గం శంకరంపేట్ మండల కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ప్రధాని, భారతరత్న దివంగత రాజీవ్ గాంధీ గారి జయంతి వేడుకలను కాంగ్రెస్ శ్రేణులు అత్యంత ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు హాజరై, రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు మాట్లాడుతూ... భారతదేశాన్ని ఆధునిక యుగం వైపు నడిపించిన దార్శనికుడు రాజీవ్ గాంధీ అని కొనియాడారు. నేడు దేశంలో యువత అనుభవిస్తున్న టెలికాం, కంప్యూటర్, ఐటీ విప్లవానికి నాంది పలికిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించి యువతను దేశ రాజకీయాల్లో భాగస్వాములను చేసిన మహోన్నత నాయకుడని గుర్తుచేశారు. స్థానిక సంస్థల్లో మహిళలకు, బడుగు బలహీన వర్గాలకు 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా రాజకీయ ప్రాధాన్యత కల్పించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని పేర్కొన్నారు. రాజీవ్ గాంధీ ఆశయాలను ప్రతి ఒక్క కార్యకర్త ముందుకు తీసుకెళ్లాలని, ఆయన చూపిన బాటలో నడవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నారా గౌడ్ మురళి పంతులు సుభాష్ గౌడ్,స్థానిక ప్రజాప్రతినిధులు,మండల స్థాయి నాయకులు, యూత్ కాంగ్రెస్,ఎన్ఎస్‌యూఐ (చీూఖ×) బాధ్యులు మరియు పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

## శంకరంపేట్ మండల కేంద్రంలో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు



నారాయణఖేడ్ నియోజకవర్గంగ్రామాలు మరియు మండల కేంద్రాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా నియోజకవర్గంలో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు అన్నారు.శంకరంపేట్ మండల కేంద్ర పరిధిలో పలు వార్డులు/వీధుల్లో చేపట్టనున్న సీసీ రోడ్లు, అండర్‌గ్రౌండ్/డ్రైనేజీ కాలువల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ఘనంగా శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.....నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, మండల కేంద్రంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అంతర్గత రహదారులు, మురుగు కాలువల వ్యవస్థను పటిష్టం చేస్తున్నాం.వర్షాకాలంలో ప్రజలు ఎదుర్కొనే మురుగునీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించేందుకే అత్యంత ప్రాధాన్యతతో డ్రైనేజీ పనులను ప్రారంభించాం.నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నిర్దేశిత గడువులోగా పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుంటామని, నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు నిరంతరం కృషి చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, సంబంధిత శాఖల అధికారులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆహార ధాన్యాల గోదాము నిర్మాణానికి శంకుస్థాపన చేసిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు



నారాయణఖేడ్ నియోజకవర్గంముందుగా గౌరవ ఎమ్మెల్యే గారు గ్రామంలోని ప్రసిద్ధి చెందిన ఆలయం శ్రీ కోటమ్మ తల్లి అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఆలయ ప్రాంగణంలో మొక్కలను నాటిన గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు రైతుల సంక్షేమం, గ్రామీణాభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తోందని నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి గారు అన్నారు. శంకరంపేట్ (ఎ) మండల పరిధిలోని బూరుగుపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకం నిధులు రూ. 30 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న ఆహార ధాన్యాల నిల్వ భవనం (గోదాం) నిర్మాణ పనులకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై, శాస్త్రోక్తంగా భూమి పూజ చేసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి మాట్లాడుతూ...రైతులకు సౌకర్యం: రైతులు పండించిన పంట ఉత్పత్తులను నిల్వ చేసుకునేందుకు ఈ గోదాము ఎంతో ఉపయోగపడుతుందని, వర్షాలు లేదా ఇతర ప్రతికూల పరిస్థితుల్లో ధాన్యం పాడవకుండా రక్షణ లభిస్తుందని తెలిపారు.నిర్మాణ పనులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలస్యం చేయకుండా, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ త్వరితగతిన పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను, కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెరుమాళ్ గౌడ్,స్థానిక ప్రజాప్రతినిధులు, మండలానికి సంబంధించిన సర్పంచులు,మండల స్థాయి అధికారులు, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు బూరుగుపల్లి గ్రామ రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా సీనియర్ సామాజిక ఉద్యమకారుడు గుగులోత్ కిషన్ నాయక్ ఎన్నిక



అరుణప్రభ 20 ఆగస్ట్ మహబూబాబాద్ అర్బన్ మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సంబంధించిన కేసులపైన ఎస్సీ ఎస్టీ సంక్షేమ అభివృద్ధి మీద దళిత గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యల మీద జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధ్యక్షతన సమీక్ష సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషనర్ చైర్మన్ బక్కి వెంకటయ్య హాజరైనారు ఈ జిల్లాలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీని నూతనంగా ఎన్నుకోవడం జరిగింది. ఇందులో భాగంగా నూతనంగా ఎన్నుకున్న గుగులోత్ కిషన్ నాయక్ గారిని ఘనంగా సన్మానించడం జరిగింది. జిల్లాలో ఎస్సీ ఎస్టీల మీద దాడుల దౌర్జన్యాల మీద అత్యాచారాల మీద రాజ్యాంగపరమైన ఎస్సీ ఎస్టీల చట్టాలు అమలు జరిపేలా కిషన్ నాయక్ కృషి చేయాలని ఎస్సీ ఎస్టీ రాష్ట్ర కమిషనర్ చైర్మన్ జిల్లా అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శబరీష్, అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ సోషల్ వెల్ఫేర్ డిడి శ్రీనివాసరావు గిరిజన సంక్షేమ శాఖ డిడి దేశి రామ్ నాయక్ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు మరియు పోలీస్ అధికారులు పాల్గొనడం జరిగింది. కిషన్ నాయక్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా తిరిగి ఎన్నిక కావడం వారికి దళిత గిరిజన ప్రజా సంఘాలు అధికారులు అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా కలెక్టర్ స్నేహ శబరిస్ జిల్లా ఎస్పీ శబరీష్ జిల్లా అదనపు కలెక్టర్ అనిల్ కుమార్ సోషల్ వెల్ఫేర్ డిడి శ్రీనివాస్ మరియు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా నూతనంగా ఎన్నుకోబడ్డ సీనియర్ సామాజిక ఉద్యమకారుడు గుగులోతు కిషన్ నాయక్ గారికి ఘనంగా సత్కరించి సన్మానించడం జరిగింది.జిల్లాలో ఎస్సీ ఎస్టీల అత్యాచారాల మీద దాడుల మీద దౌర్జన్యాల మీద అసమానతల మీద కిషన్ నాయక్ పోరాటం చేయాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య గారు మరియు జిల్లా అధికారులు సూచించారు తన ఎంపికకు సహకరించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ మహబూబాద్ ఎంపీ బలరాం నాయక్ డోర్నకల్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రునాయక్ కృతజ్ఞతలు తెలిపినారు

## వారధి ఫౌండేషన్ జిల్లా స్థాయి డిబేట్ పోటీలకు గొల్లపల్లి విద్యార్థులు ఎంపిక



ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 20 (అరుణప్రభ న్యూస్): ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గురువారం జూూూ ఎల్లారెడ్డిపేట మండలం సౌజన్యంతో వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి డిబేట్, వ్యాసరచన పోటీల్లో రాచర్ల గొల్లపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.డిబేట్ పోటీల్లో పదో తరగతికి చెందిన వంజరి సాయి సహస్ర, తొమ్మిదో తరగతికి చెందిన మర్రి సహస్ర, ఎనిమిదో తరగతికి చెందిన వంజరి శివ ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయి డిబేట్ పోటీలకు ఎంపికయ్యారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి. మురళీధర్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులను అభినందించారు. గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ విద్యార్థులను ప్రత్యేకంగా అభినందిస్తూ జిల్లా స్థాయి పోటీల్లోనూ ప్రథమ స్థానం సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# 22ఏ సమస్యపై ప్రతి ఫిర్యాదుకు పరిష్కారం..
# ప్రజలకు పూర్తి భరోసా

కాల్ సెంటర్‌కు వచ్చిన ఫిర్యాదు పరిష్కారమయ్యే వరకు అధికారుల పర్యవేక్షణ

ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదు

22ఏ సమస్యను ప్రత్యేక టాస్క్‌గా తీసుకుని పనిచేయాలి

అధికారులకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశం

హైదరాబాద్ : 22ఏ నిషేధిత భూముల అంశంలో ప్రజలకు పూర్తి భరోసా కల్పించే దిశగా రెవెన్యూ శాఖ చర్యలను మరింత వేగవంతం చేసిందని కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి దరఖాస్తును కేవలం ఒక ఫిర్యాదుగా కాకుండా ఒక బాధ్యతగా తీసుకోవాలని, సమస్య పరిష్కారమయ్యే వరకు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రి గారు స్పష్టం చేశారు. నిజమైన హక్కుదారులకు ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అర్హత ఉన్న ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. 22ఏ ఫిర్యాదులకు సంబంధించి ఏర్పాటు చేసిన కాల్ సెంటర్‌కు వస్తున్న కాల్స్, వాటి పరిష్కారం, ఏయే సమస్యలపై ఎక్కువగా ఫిర్యాదులు వస్తున్నాయి, వచ్చిన కాల్స్‌కు ఎలాంటి సమాచారం అందిస్తున్నారు తదితర అంశాలపై బుధవారం అధికారులతో నిర్వహించిన టెలికాన్ఫరెన్స్‌లో మంత్రి గారు సమీక్షించారు. నాలుగు జిల్లాల్లో 22ఏ అంశంపై ప్రస్తుత పరిస్థితి, దరఖాస్తుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు సుమారు 400 కాల్స్ వచ్చినట్లు ఈ సందర్భంగా అధికారులు మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ కాల్ సెంటర్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదును నమోదు చేసి వదిలేయకుండా, దరఖాస్తుదారుడి పూర్తి వివరాలను ఎప్పటికప్పుడు సంబంధిత తహసీల్దార్, ఆర్డీవో, సబ్‌రిజిస్ట్రార్ తదితర అధికారులకు పంపించాలని ఆదేశించారు. ఆ సమస్య పరిష్కారమయ్యే వరకు దాని పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కాల్ సెంటర్ నుంచి ఆన్‌లైన్‌లో ఫిర్యాదు స్వీకరించిన అధికారులు తక్షణమే స్పందించాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదుపై నిజానిజాలను నిర్ధారించి, దరఖాస్తుదారు పేర్కొన్న సమస్య వాస్తవమా? భూమి 22ఏ జాబితాలోకి ఎందుకు వచ్చింది? దరఖాస్తుదారుడికి అర్హత ఉందా? అనే అంశాలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా పరిశీలించాలని సూచించారు. పరిశీలన అనంతరం స్పష్టమైన కారణాలతో నిర్ణయం తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలు తమ సమస్యను చెప్పిన తర్వాత పరిష్కారం కోసం మళ్లీ మళ్లీ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా చూడాలని స్పష్టం చేశారు. ఇప్పటికే సబ్‌రిజిస్ట్రార్లు, తహసీల్దార్లు, ఆర్డీవోలు, కలెక్టర్ల స్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులతో పాటు, గడచిన రెండు మూడు రోజుల్లో కొత్తగా వచ్చిన దరఖాస్తులను కూడా వెంటనే పరిశీలించి పరిష్కరించాలని ఆదేశించారు. ఇకపై కొత్తగా వచ్చే దరఖాస్తులు పెండింగ్‌లో పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. 22ఏ సమస్య పరిష్కారాన్ని ప్రత్యేక టాస్క్‌గా తీసుకుని అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేయాలని మంత్రి ఆదేశించారు. రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. "రెవెన్యూ కార్యాలయానికి వచ్చిన వ్యక్తి తన సమస్య పరిష్కారమవుతుందనే నమ్మకంతో బయటకు వెళ్లాలి. వచ్చిన దరఖాస్తును మరో కార్యాలయానికి పంపించి చేతులు దులుపుకోకండి. చివరి వరకు పర్యవేక్షించండి. మీ పనితీరుతో ప్రజల అభిమానాన్ని చూరగొనండి" అని అధికారులకు సూచించారు. అధికారులు సొంత నిర్ణయాలతో ప్రజలకు ఇబ్బంది కలిగించకూడదని, ప్రభుత్వ ఆలోచనలు, విధానాలకు అనుగుణంగా పనిచేయాలని స్పష్టం చేశారు.

# ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళిక నిధులు పక్కదారి మళ్లిస్తే కఠిన చర్యలు తప్పవు

సమావేశంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య తెలిపారు

ఎస్సీ,ఎస్టీ యువత

ప్రభుత్వం

కల్పిస్తున్న పథకాల ద్వారా శిక్షణ

పొంది ఉపాధి పొందాలి



అరుణప్రభ మహబూబాబాద్ అర్బన్ ఆగస్ట్.20 గురువారం ప్రభుత్వ గిరిజన డిగ్రీ కళాశాల ను సందర్శించారు అనంతరం ఐడిఓసిలో ఎస్సి, ఎస్టీలకు సంబంధించిన భూ సమస్యలు, ఆర్ ఓ ఆర్, ఉద్యోగుల పదోన్నతులు, ఉప ప్రణాళిక నిధులు వినియోగం, సంక్షేమం, హక్కుల పరిరక్షణ, ప్రభుత్వ పథకాల అమలు, ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసుల పురోగతి తదితర అంశాలపై, ఎస్పీ డాక్టర్ శబరిష్, రెవెన్యు అదనపు కలెక్టర్ కె.అనిల్ కుమార్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ పురుషోత్తం తో



కలిసి వివిధ శాఖల అధికారులతో కమిషన్ చైర్మన్, సభ్యులు సమీక్ష సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ మంజూరైన నిధులను ఎస్సి, ఎస్టీ ఆవాసాలకు ఖర్చు చేయకపోతే ఆయా శాఖల అధికారులదే భాద్యత ఉంటుందని ఆయన స్పష్టం చేశారుఎస్సీ, ఎస్టీలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, రక్షణలు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారుఎస్సీ, ఎస్టీల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, అభివృద్ధి కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారుప్రజల సమస్యలను కేవలం కార్యాలయాలకే పరిమితం చేయకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కరించాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీలపై జరిగే అఘాయిత్యాలకు సంబంధించిన కేసుల విషయంలో పోలీసులు, రెవెన్యూ తదితర శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఛైర్మన్ సూచించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద నమోదైన కేసుల పురోగతిపై సమీక్షించారుకేసుల దర్యాప్తు, బాధితులకు న్యాయం, పరిహారం అందించడం వంటి అంశాల్లో ఎలాంటి జాప్యం ఉండకూడదని స్పష్టం చేశారు. పెండింగ్‌లో ఉన్న కేసులను నిబంధనల ప్రకారం త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పోలీసు, రెవెన్యూ అధికారులను ఆదేశించారుకేసుల పురోగతిని సమర్థవంతంగా పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పీతో పాటు సంబంధిత అధికారులను ఆయన అభినందించారుప్రమోషన్లలో రోస్టర్ రిజర్వేషన్లు తప్పనిసరిగా పాటించాలని అన్నారు. ప్రభుత్వ శాఖల్లో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు పదోన్నతులు కల్పించే సమయంలో రోస్టర్ రిజర్వేషన్ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని ఆయన స్పష్టం చేశారుప్రమోషన్లలో రిజర్వేషన్ నిబంధనల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని, సంబంధిత అధికారులు నిబంధనలను పూర్తిగా పాటించాలని సూచించారు. ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు రాజ్యాంగపరంగా కల్పించిన హక్కులకు భంగం కలగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారుబాధితులకు పరిహారంతో పాటు ఉపాధి, పునరావాసంతీవ్రమైన నేరాలకు, ముఖ్యంగా హత్య, అత్యాచారం వంటి ఘటనలకు గురైన ఎస్సీ, ఎస్టీ బాధిత కుటుంబాలను కేవలం పరిహారంతోనే వదిలేయకుండా వారి పునరావాసంపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఛైర్మన్ సూచించారునిబంధనల ప్రకారం అర్హులైన బాధితులకు పరిహారం అందించడంతో పాటు అవసరాన్ని బట్టి ఉపాధి అవకాశాలు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగాలు, గృహ వసతి, పునరావాస సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.బాధిత కుటుంబాలు ఆర్థికంగా, సామాజికంగా నిలదొక్కుకునేలా సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలని తెలిపారుప్రతి గ్రామంలో సివిల్ రైట్స్ డేను సమర్థవంతంగా నిర్వహించాలిప్రతి నెల గ్రామ

స్థాయిలో నిర్వహించే సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలకు కేవలం కింది స్థాయి సిబ్బంది మాత్రమే హాజరుకాకుండా తహశీల్దార్లు, ఎస్ఐలు, సంబంధిత శాఖల అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు. గ్రామీణ ప్రజలకు ఎస్సీ, ఎస్టీల హక్కులు, చట్టపరమైన రక్షణలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అందుబాటులో ఉన్న ఫిర్యాదు పరిష్కార వ్యవస్థలపై అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామస్థాయిలోనే ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించే విధంగా సివిల్ రైట్స్ డే కార్యక్రమాలను నిర్వహించాలని సూచించారుగ్రామాల్లో సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయాలిగ్రామీణ ప్రాంతాల్లో భూ వివాదాలు, ఇతర నేరాల నియంత్రణకు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు ఉపయోగకరంగా ఉంటుందని ఛైర్మన్ పేర్కొన్నారుప్రతి గ్రామంలో అవసరమైన ప్రాంతాలను గుర్తించి పంచాయతీ నిధులు లేదా సీఎస్ఆర్ నిధుల ద్వారా సిసి కెమెరాలు ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలించాలని సూచించారుప్రధాన కూడళ్లు, ప్రభుత్వ కార్యాలయాల పరిసరాలు, ప్రజలు ఎక్కువగా రాకపోకలు సాగించే ప్రాంతాలు, సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీటీవీ నిఘా పెంచడం ద్వారా నేరాల నియంత్రణతో పాటు నేరాలు జరిగినప్పుడు దర్యాప్తుకు కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాలకు తమ సమస్యలు చెప్పుకునేందుకు వచ్చే ఎస్సీ, ఎస్టీ ప్రజల పట్ల అధికారులు మానవీయ కోణంతో, గౌరవప్రదంగా వ్యవహరించాలని అన్నారుఫిర్యాదుదారుల సమస్యలను ఓపికగా విని, వాటిని నిబంధనల ప్రకారం సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలపై నమ్మకం పెరిగేలా అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారుఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సంబంధిత శాఖలు సమయపాలనతో పరిష్కరించాలని స్పష్టం చేశారుసంక్షేమ పథకాల అమలుపై నిరంతర పర్యవేక్షణఎస్సీ, ఎస్టీల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల అమలుపై జిల్లా స్థాయి అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలని ఛైర్మన్ సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని, అర్హత ఉన్న వారికి పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారుఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన సమస్యలను అధికారులు ప్రాధాన్యతతో పరిష్కరించి, వారి సామాజిక, ఆర్థిక అభివృద్ధికి తోడ్పడాలని ఆయన పేర్కొన్నారుఅధికారుల సమన్వయంతోనే మెరుగైన ఫలితాలుఎస్సీ, ఎస్టీల సంక్షేమం ఒక్క శాఖ బాధ్యత కాదని, అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. జిల్లా స్థాయిలో అధికారుల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేసి, క్షేత్రస్థాయిలో పథకాల అమలును పర్యవేక్షించాలని సూచించారు. విదేశీ విద్యా, బాధితులకు పరిహారం, కులాంతర వివాహం చెల్లింపులు పెండింగ్ ఉన్నవాటి నివేదిక అందచేయాలని ఎస్సి అభివృద్ధి అధికారిని ఆదేశించారుఎస్పి డాక్టర్ శబరిష్ మాట్లాడుతూ అత్యాచార తదితర సంఘటనలపై తక్షణమే కేసులు నమోదు చేస్తామని తెలిపారు. కమిషన్ నుండి వచ్చిన దరఖాస్తులు, వాటిలో కేసులు విచారణలో ఉన్నట్లు తెలిపారు. అనంతరం ఛైర్మన్ కు సభ్యులకు జ్ఞాపిక అందచేశారుఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.అనిల్ కుమార్, మాట్లాడుతూ కమిషన్ సూచించిన విధంగా ఇళ్ళు కేటాయింపుకు, చేస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్ ఏర్పాటుకు, అంబేద్కర్ భవనం, నిర్మాణం నిమిత్తం, గిరిజన సంక్షేమ డిగ్రీ కళాశాలలో ఆర్వో ప్లాంట్, ఏర్పాటు, విదేశీ విద్య, బెస్ట్ అవైలబుల్ స్కూల్, తదితర సూచనలు పై సంబంధిత అధికారులతో చర్చించి వెంటనే చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి నెలా క్రమం తప్పక పౌర హక్కుల దినోత్సవం నిర్వహిస్తామని తెలిపారుజిల్లాలో క్రైమ్ రేట్ తక్కువగా నమోదు అవుటకు ప్రత్యేక చర్యలు తీసుకొని ముందుకు సాగిన జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ ని చైర్మన్ ప్రత్యేకంగా సన్మానించారుఈ సమావేశంలో రాష్ట్ర కమిషన్ సభ్యులు కుసురం నీలాదేవి, రాంబాబు నాయక్, కొంకటి లక్ష్మి నారాయణ, జెల్ల

శంకర్ ఎస్.సి డెవలప్మెంట్ అధికారి శ్రీనివాస రావు, ఎస్టీ సంక్షేమ శాఖ అధికారి దేశీ రామ్ నాయక్, జిల్లా రెవెన్యూ అధికారిని నాగలక్ష్మి, మహబూబాబాద్ తొర్రూరు ఆర్డీవోలు రాజేశ్వరి, గణేష్, జిల్లా సభ్యులు గూగులోత్ కిషన్ నాయక్, పంజాలా కల్పన, రజినీకుమార్, పుష్పలత, అన్ని శాఖల జిల్లా అధికారులు, అన్ని మండలాల తహశీల్దార్లు, ఎంపిడివోలు, మున్సిపల్ కమిషనర్లు, వివిధ శాఖల జిల్లా అధికారులు, కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

అరుణ ప్రభ
ARUNAPRABHA TELUGU DAILY
www.arunaprabha.com



# యువతకు ఉద్యోగ మేళా



అరుణప్రభ మహబూబాబాద్, ఆగస్ట్. 20ఆదర్శ ఆటో మోటివ్స్ సంస్థ నందు మహబూబాబాద్ పరిధిలో పనిచేయుటకు అర్హత కలిగిన అభ్యర్థులకు అవకాశాలు కల్పించుటకు, తేది: 22.08.2026 న జిల్లా ఎంప్లాయ్మెంట్ కార్యాలయం, మహబూబాబాద్ నందు జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పనాధికారి టి. రజిత ఒక ప్రకటనలో తెలిపారు ఆదర్శ ఆటో మోటివ్స్ కంపెనీలో గల సేల్స్ ఎగ్జిక్యూటివ్స్, డ్రైవర్, ఆఫీస్ బాయ్స్, సర్వీస్ అడ్వైసర్, వర్క్ మేనేజర్, వాష్ బాయ్స్, కస్టమర్ కేర్ పోస్టుల కోసం అభ్యర్థులు 18-30 సంవత్సరాలు (పురుషులు ) మధ్య వయసు కలిగి ఇంటర్మీడియట్ / ఏదైనా డిగ్రీ, ఐ.టి.ఐ /డిప్లొమా ఇన్ మెకానిక్ అర్హతలతో, ఆసక్తి కల్గిన అభ్యర్థులు తేది: 22.08.2026 న ఐ.డి.ఓ.సి లోని జిల్లా ఎంప్లాయ్మెంట్ కార్యాలయంలో జరుగు జాబ్ మేళాకు విద్యార్హత సర్టిఫికేట్లతో, వివరాలతో హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారి ఈ సందర్భంగా పేర్కొన్నారు

## అంతరాష్ట్ర దొంగల అరెస్టు.. రిమాండ్‌కు తరలింపు



ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 20 (అరుణప్రభ న్యూస్):ఎల్లారెడ్డిపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో స్కూటీల డిక్కీలు పగులగొట్టి నగదు దొంగతనాలకు పాల్పడుతున్న అంతరాష్ట్ర దొంగల ముఠాకు చెందిన ఇద్దరిని పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వారి వద్ద నుంచి రూ.66 వేల నగదు, మూడు మొబైల్ ఫోన్లు, ఒక కారును స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల వివరాల ప్రకారం.. గత నెలలో కోరుట్లపేట గ్రామానికి చెందిన తడ రాజిరెడ్డి తెలంగాణ గ్రామీణ బ్యాంకు నుంచి రూ.30 వేల నగదు డ్రా చేసి స్కూటీ డిక్కీలో పెట్టుకుని వెళ్తుండగా నిందితులు అతడిని వెంబడించారు. రాజిరెడ్డి మెడికల్ షాప్ వద్ద స్కూటీ నిలిపి మందులు కొనుగోలు చేస్తున్న సమయంలో డిక్కీ పగులగొట్టి రూ.30 వేల నగదు అపహరించారు. అదేవిధంగా ఏగడండి చంద్రయ్య స్కూటీ డిక్కీ నుంచి రూ.20 వేల నగదును దొంగిలించారు.బాధితుల ఫిర్యాదుల మేరకు కేసులు నమోదు చేసిన ఎల్లారెడ్డిపేట పోలీసులు సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో నిందితులైన ఆకుల కిరణ్ అలియాస్ ఆకుల వీర కిరణ్, అతని భార్య ఆకుల సుకన్యను గుర్తించి అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి దొంగిలించిన సొత్తును రికవరీ చేసి రిమాండ్‌కు తరలించారు.మరో నలుగురు నిందితులు కిరణ్‌కుమార్ స్నేహితులు పరారీలో ఉన్నారని, వారి కోసం గాలిస్తున్నామని సీఐ ఓ.వెంకటేష్ తెలిపారు. నిందితులు తెలంగాణతో పాటు కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల్లో దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో వెల్లడైందన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో తంగళ్లపల్లి, సిరిసిల్ల, వేములవాడ, కోరుట్లతో పాటు మహబూబాబాద్, రామాయంపేట, చేగుంట, నిర్మల్, వర్ధన్నపేట తదితర ప్రాంతాల్లోనూ నేరాలకు పాల్పడ్డారని, వీరిపై సుమారు 30కి పైగా కేసులు ఉన్నట్లు తెలిపారు.నిందితులను పట్టుకోవడంలో కృషి చేసిన ఎస్ఐ ఎన్.రమేష్, ఎస్ఐ-2 కేఎన్.మూర్తి, సిబ్బంది జె.రాజేందర్, కె.విజయ్, ఎస్.దిలీప్, బి.రోజాలను సీఐ ఓ.వెంకటేష్ అభినందించారు.

## సర్ --2026 రెండో దశ
## మానుకోట నియోజకవర్గ స్థాయి కార్యశాల



అరుణప్రభ 20 ఆగస్ట్ మహబూబాబాద్ అర్బన్ మానుకోట జిల్లా బీజేపీ అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు అధ్యక్షతన, సర్ --2026 రెండో దశలో భాగంగా తదుపరి చేపట్టాల్సిన కార్యక్రమాలు, పాటించాల్సిన విధానాలపై నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు మరియు బి ఎల్ ఎ లకు అవగాహన కల్పించే ఉద్దేశంతో మానుకోట నియోజకవర్గ స్థాయి కార్యశాల నిర్వహించబడిందిఈ సందర్భంగా సర్ సర్వే ప్రక్రియ పురోగతిపై సమీక్షతో పాటు, రెండో దశలో చేపట్టాల్సిన ముఖ్యమైన అంశాలపై డా. ధరంసోత్ సీతారాం నాయక్ ప్రజెంటేషన్ ఇచ్చారు. డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో తప్పులు, లోపాల గుర్తింపు ఓటర్ల వివరాల పరిశీలన, ధృవీకరణక్లెయిమ్స్ ఆబ్జెక్షన్స్ దాఖలు చేసే విధానం క్లెయిమ్స్, అభ్యంతరాల పరిష్కార ప్రక్రియనోటీసులు వచ్చినప్పుడు స్పందించే విధానం అవసరమైన డాక్యుమెంట్లు, ఆధారాలు డాక్యుమెంట్లను సమర్పించే విధానం సర్ తదుపరి దశలో పాటించాల్సిన విధానాలుఈ సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ఓటర్లకు అవగాహన కల్పించే విధానంవంటి ముఖ్యమైన అంశాలను వివరించారు.ఈ సందర్భంగా జిల్లా బీజేపీ అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, సర్ --2026 రెండో దశ ప్రక్రియలో జిల్లా, పట్టణ స్థాయి బీజేపీ నాయకులు, కార్యకర్తలు, బూత్ అధ్యక్షులు మరియు బి ఎల్ ఎ లు ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. ముఖ్యంగా క్లెయిమ్స్ ఆబ్జెక్షన్స్ , నోటీసులు, వాటికి స్పందించే విధానం, ఓటర్లకు అవసరమైన సహకారం మరియు సంబంధిత అధికారులతో సమన్వయం వంటి అంశాలపై కార్యకర్తలు సమర్థవంతంగా పనిచేసి, ప్రజలకు అవసరమైన అవగాహన కల్పించాలని వివరించారుఈ కార్యక్రమంలో మానుకోట జిల్లా బీజేపీ అధ్యక్షులు వల్లభు వెంకటేశ్వర్లు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కాచ్వాల్ శ్యామ్ సుందర్ శర్మ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దిరాజు రామచందర్ రావు జిల్లా ఉపాధ్యక్షురాలు ఓర్సు పద్మావతి జిల్లా ప్రధాన కార్యదర్శులు గడ్డం అశోక్ చికటి మహేశ్ సింగారం సతీష్ మానుకోట మున్సిపాలిటీ బీజేపీ కౌన్సిలర్ శ్రీమతి శ్రీదేవి బాలునాయక్ గారు, వివిధ మండల, మోర్చాల జిల్లా అధ్యక్షులు, నాయకులు, పట్టణ నాయకులు, బూత్ అధ్యక్షులు, బి ఎల్ ఎ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. ఖచ్చితమైన ఓటర్ల జాబితా -- బలమైన ప్రజాస్వామ్యానికి పునాది. సర్ --2026 రెండో దశను విజయవంతం చేసేందుకు ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేద్దాం అని అన్నారు

## భౌతిక శాస్త్రంలో డా. వూరే గురునాథరావుకు పీహెచ్‌డీ పట్టా



మహబూబాబాద్ పట్టణానికి చెందిన భౌతిక రసాయన శాస్త్ర ఉపాధ్యాయుడు పనిచేస్తున్న వూరే గురునాథరావు భౌతిక శాస్త్రంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (గ్రాష్ట్ర.ఐ.) పట్టా పొందారు.ద్రావిడియన్ యూనివర్సిటీ, కుప్పం భౌతిక శాస్త్ర విభాగంలో పరిశోధక విద్యార్థిగా కొనసాగిన ఆయన "ఎ స్టడీ ఆన్ ప్రాపర్టీస్ ఆఫ్ పాలీ (ఇథిలీన్ టెరెఫ్తాలేట్) విత్ నానో క్లే"అనే అంశంపై పరిశోధన పూర్తి చేశారు. ఈ పరిశోధనను కాకతీయ యూనివర్సిటీ, వరంగల్‌కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. ఎస్. కాళహస్తి మార్గదర్శకత్వంలో నిర్వహించారు.పాలిథిలీన్ టెరెఫ్తాలేట్ (గ్రాజు) పదార్థ లక్షణాలు, నానో క్లే ప్రభావం తదితర అంశాలపై ఆయన చేసిన పరిశోధన భౌతిక శాస్త్రం, పాలిమర్ సైన్స్ మరియు నానో మెటీరియల్స్ రంగాలకు ప్రాధాన్యతను కలిగి ఉంది.ప్రస్తుతం కేసముద్రం మండలంగ్రామం పెనుగొండ పాఠశాలలో భౌతిక రసాయనశాస్త్ర ఉపాధ్యాయులుగా పని పనిచేస్తున్నారు.విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, పరిశోధన పట్ల ఆసక్తిని కొనసాగిస్తూ పీహెచ్‌డీ పట్టా సాధించడం పట్ల డా. వూరే గురునాథరావును పాఠశాల, ప్రధాన ఉపాధ్యాయులు కె.యాదగిరి, ఉపాధ్యాయులు , మిత్రులు మరియు శ్రేయోభిలాషులు అభినందించారు.ఈ సందర్భంగా డా. గురునాథరావు మాట్లాడుతూ, తన పరిశోధనా ప్రయాణంలో మార్గదర్శకత్వం అందించిన డా. ఎస్. కాళహస్తి, తనకు సహకరించిన అధ్యాపకులు, కుటుంబ సభ్యులు, మిత్రులు, సహచరులు మరియు శ్రేయోభిలాషులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఉపాధ్యాయ వృత్తితో పాటు పరిశోధన రంగంలోనూ రాణిస్తూ పీహెచ్‌డీ పట్టా సాధించడం ద్వారా డా. గురునాథరావు పలువురికి స్ఫూర్తిగా నిలిచారు.

# ఆదిభట్ల సర్కిల్‌లో రూ.71 లక్షల స్వీపింగ్ మిషన్ ఎవరు మాయం చేశారు?

ఆదిభట్ల సర్కిల్ కార్యాలయం ఎదుట బిజెపి నాయకుల ధర్నా

ప్రజా ధనం వృథా చేస్తే సహించేది లేదు

బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్



తుర్కయంజాల్,అరుణ ప్రభ: ఆదిభట్ల సర్కిల్ పరిధిలో ప్రజా అవసరాల కోసం వినియోగించాల్సిన సుమారు రూ.71 లక్షల విలువైన స్వీపింగ్ మిషన్ మాయమైన ఘటనపై రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం రాగన్నగుడలోని ఆదిభట్ల సర్కిల్ కార్యాలయం వద్ద 53, 56వ డివిజన్ల అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, అధికారుల తీరును ఎండగాడుతూ నినాదాలు చేశారు. అనంతరం రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల పన్నుల రూపంలో సమకూరిన నిధులతో కొనుగోలు చేసిన ప్రభుత్వ యంత్రం ఎక్కడికి వెళ్లింది దానిని ఎవరు మాయం చేశారు ప్రస్తుతం అది ఎక్కడ ఉంది అనే అంశాలపై అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేసినా, ప్రభుత్వ ఆస్తులను నిర్లక్ష్యం చేసినా సహించేది లేదన్నారు. స్వీపింగ్ మిషన్ వ్యవహారంపై బాధ్యులను గుర్తించి, ప్రభుత్వ ఆస్తిని తిరిగి స్వాధీనం చేసుకోవడంతో పాటు బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. స్లీపింగ్ మిషిన్ విషయమై అధికారులు పూర్తి వివరాలను తెలపాలని, అధికారులు త్వరితగతిన స్లీపింగ్ మిషన్ ను తీసుకువచ్చి ప్రజల అవసరాలకు వినియోగించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొత్త అశోక్ గౌడ్,నోముల దయానంద్ గౌడ్,బచ్చిగళ్ళ రమేష్,కొంద్రు పురుషోత్తం,కందాల బలదేవరెడ్డి,మాజీ కౌన్సిలర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్,తుల నరసింహ గౌడ్, కొత్త రామ్ రెడ్డి,సానేశీ అర్జున్ గౌడ్, పాపయ్య గౌడ్,శ్రవణ్ కుమార్ గౌడ్,నందగిరి సురేష్,గుండ కృష్ణ,ధార వెంకటేష్,విశాల్ గౌడ్, శివ గౌడ్ మహిళా నాయకురాలు తదితరులు పాల్గొన్నారు.

## గర్భకోశ క్యాన్సర్ నివారణే వైద్య ఆరోగ్య శాఖ లక్ష్యం




అరుణప్రభ 20 ఆగస్ట్ మహబూబాబాద్ అర్బన్ మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని స్థానిక ఏకశిల ఏంజెల్స్ పాఠశాల యందు హెచ్ పి వి వ్యాక్సిన్ గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం ఒక అవకాశం ముందు జాగ్రత్త కోసం ఒక అడుగు అనే నినాదంతో డి ఎమ్ హెచ్ ఓ రవి రాథోడ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ టీకా 14 సంవత్సరాలు పూర్తయి 15 సంవత్సరాలు దాటని బాలికలకు మాత్రమే ఇచ్చే టీకా అని తెలియజేశారు.దీనివలన గర్భకోశా క్యాన్సర్ ను నివారించేటందుకు ఎంతగానో తోడ్పడుతుందని డిఎంహెచ్వో తెలిపారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ కె .రమేష్ రెడ్డి మాట్లాడుతూ హెచ్ పి వి టీకా వేసుకోవడం వల్ల భవిష్యత్తులో క్యాన్సర్ నివారించి, అది రాకుండా ఉండేందుకు తోడ్పడుతుందన్నారు.14 సంవత్సరాలు నిండిన ప్రతి బాలికకు టీకా వేసుకోవాలని అవగాహన కల్పించారు.ఈ టీకా మీ బిడ్డ భవిష్యత్తుకు రక్షణ కవచంగా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ఈ క్యాంపులో 56 మంది బాలికలు టీకాలు తీసుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ కె. రమేష్ రెడ్డి డి ఎమ్ హెచ్ ఓ రవి రాథోడ్ ప్రోగ్రాం ఆఫీసర్ టి. శివకుమార్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి .అనిత కే ఎల్ ఎన్ స్వాశ్రీమి శ్రీనివాస్ ,పుష్పలత, రాజేందర్ ,వైద్య సిబ్బంది, పాఠశాల ఇన్చార్జిలు మయూరి , ఐస్లీన్ మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు .

## తెలంగాణ గ్రామ పంచాయతీ
## సమగ్ర అభివృద్ధి ప్రణాళికకు జంగిలిగొండ గ్రామం ఎంపిక

జిల్లా నుంచి పైలట్ గ్రామ పంచాయతీగా ఎంపిక

హైదరాబాద్‌లో శిక్షణకు సర్పంచ్ గుండెల రేణుకకు ఆహ్వానం

హర్షం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు



అరుణప్రభ 20 ఆగస్ట్ మహబూబాబాద్ అర్బన్ అన్ని రంగాల అభివృద్ధే లక్ష్యంగా 2026--27 జీపీడీపీ రూపకల్పనతెలంగాణ గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) అమలులో భాగంగా మహబూబాబాద్ మండలంలోని జంగిలిగొండ గ్రామ పంచాయతీ జిల్లా నుంచి పైలట్ గ్రామ పంచాయతీగా ఎంపికైంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లోని రాజేంద్రనగర్‌లో ఉన్న తెలంగాణ గ్రామీణాభివృద్ధి సంస్థ (టీజీఐఆర్‌డీ)లో శుక్రవారం నిర్వహించే శిక్షణ తరగతులకు జంగిలిగొండ గ్రామ సర్పంచ్ గుండెల రేణుకకు ఆహ్వానం అందింది. గ్రామాన్ని అన్ని రంగాల్లో సమగ్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికను రూపొందిస్తున్నారు. గ్రామాల్లో కేవలం రోడ్లు, డ్రైనేజీలు వంటి మౌలిక వసతుల కల్పనకే పరిమితం కాకుండా ఆర్థిక, సామాజిక, ఆరోగ్య, విద్య, పారిశుద్ధ్యం, పర్యావరణం, ఉపాధి, జీవనోపాధి, ప్రజా సంక్షేమం, మౌలిక వసతులు, సుపరిపాలన తదితర రంగాలను సమన్వయం చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జీపీడీపీ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ప్రజల భాగస్వామ్యంతో గ్రామంలో అందుబాటులో ఉన్న వనరులు, ప్రజల అవసరాలు, సమస్యలు, అభివృద్ధికి ఉన్న అవకాశాలను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పనులు చేపట్టేందుకు ఈ ప్రణాళిక ఉపయోగపడుతుంది. గ్రామంలోని వనరులను సమర్థంగా వినియోగించడంతో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం, ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి చేరవేయడం, పారదర్శకమైన పాలన అందించడం వంటి అంశాలకు ప్రణాళికలో ప్రాధాన్యం ఉంటుంది.సమగ్ర సమాచార సేకరణజంగిలిగొండ గ్రామానికి సంబంధించిన 2026--27 సమగ్ర గ్రామ అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనలో భాగంగా గ్రామంలోని వివిధ అంశాలపై సమాచారాన్ని సేకరించి నమోదు చేశారు. ప్రధానంగా కుటుంబాల వివరాలు, విద్య, వైద్యం, ఉపాధి, సామాజిక భద్రతా పింఛన్లు, తాగునీరు, పారిశుద్ధ్యం, మౌలిక వసతులు, ప్రజా సంక్షేమ పథకాలు, రవాణా సౌకర్యాలు, జీవనోపాధి, గ్రామంలో అందుబాటులో ఉన్న వనరులు తదితర అంశాలను ప్రణాళికలో పొందుపరిచారు. గ్రామంలో ప్రస్తుతం అందుబాటులో ఉన్న సదుపాయాలతో పాటు ఇంకా అవసరమైన పనులను గుర్తించి, వాటికి ప్రాధాన్యత నిర్ణయించి దశలవారీగా అమలు చేసే విధంగా ప్రణాళిక రూపొందిస్తున్నారు. వివిధ శాఖల సమన్వయంతో గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను చేపట్టేందుకు జీపీడీపీ మార్గదర్శకంగా ఉపయోగపడనుంది.పారదర్శక పాలనతో అభివృద్ధి బాటలో నడిపిస్తాం: సర్పంచ్ గుండెల రేణుకఈ సందర్భంగా జంగిలిగొండ గ్రామ సర్పంచ్ గుండెల రేణుక మాట్లాడుతూ, గ్రామ పంచాయతీని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు జీపీడీపీ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. జంగిలిగొండ గ్రామానికి 2026--27 సంవత్సరానికి సమగ్ర గ్రామ అభివృద్ధి ప్రణాళికను రూపొందిస్తున్నాం. గ్రామంలోని ప్రతి కుటుంబానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, విద్య, వైద్యం, తాగునీరు, పారిశుద్ధ్యం, ఉపాధి, సంక్షేమం తదితర అంశాలకు ప్రాధాన్యం ఇస్తాం. ప్రజల భాగస్వామ్యంతో, పారదర్శక పాలనతో జంగిలిగొండను అన్ని రంగాల్లో అభివృద్ధి బాటలో నిలిపేందుకు కృషి చేస్తాం. జిల్లా నుంచి పైలట్ గ్రామ పంచాయతీగా ఎంపిక కావడం సంతోషంగా ఉంది" అని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. మురళి నాయక్, కలెక్టర్ స్నేహ శబరీష్ , డీపీవో రేవంత్, డీఆర్డీవో మధుసూదన రాజు, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శి, ఉపసర్పంచ్, వార్డు సభ్యులకు, గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మండల కాంగ్రెస్ పార్టీ
## ఆధ్వర్యంలో ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు

రాజీవ్ గాంధీ ఆశయాలను కొనసాగించాలి - ఏ ఎమ్ సి చైర్మన్ గంట, మండల అధ్యక్షులు సమ్మిగౌడ్



అరుణప్రభ 20 ఆగస్ట్ మహబూబాబాద్ నియోజకవర్గం కేసముద్రం మున్సిపాలిటీ మార్కెట్‌లో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత మాజీ ప్రధానమంత్రి, యువ నాయకుడు రాజీవ్ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ యువతపై నమ్మకంతో ఓటు హక్కు వయసును 21 నుంచి 18 సంవత్సరాలకు తగ్గించి ప్రజాస్వామ్యంలో యువతకు భాగస్వామ్యం కల్పించారని తెలిపారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం నూతన విద్యా విధానం, ఐటీ, సాంకేతిక రంగాల అభివృద్ధికి ఆయన చేసిన కృషిని కొనియాడారు.అత్యంత చిన్న వయస్సులోనే ప్రధాని అయ్యిన ఘనత మన రాజీవగాంధీ ది అని,దేశ అభివృద్ధి, పేదల సంక్షేమం, యువతకు అవకాశాల కల్పనలో రాజీవ్ గాంధీ సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆధునిక భారత నిర్మాణంలో ఆయన చూపిన దూరదృష్టి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. శ్రీలంకలో శాంతి స్థాపనకు కృషి చేసిన రాజీవ్ గాంధీ 1991లో శ్రీ పెరంబుదూరులో ఎల్‌టీటీఈ మానవ బాంబు దాడిలో ప్రాణాలు కోల్పోయారని గుర్తుచేశారు.నవ భారత నిర్మాణానికి కంప్యూటర్ యుగాన్ని పరిచయం చేసి ఈ రోజు భారతదేశ యువత ప్రపంచ నలుమూలల అగ్రగామి లో ఉండేలా చేసిన ఘనత రాజీవ్ గాంధీ ది అని గుర్తుచేశారురాజీవ్ గాంధీ ఆశయాలు, సద్భావన, ఐక్యత యువత సాధికారతను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,మున్సిపల్ చైర్‌పర్సన్ సునీత వెంకన్న , గ్రాూజూ వైస్ చైర్మన్అంబటి మహేందర్ రెడ్డి , కౌన్సిలర్లు వల్లందాసు ఉమా రవి,సునీత బధ్యనాయక్, రాంబాబు, రడం వెంకన్న, రడం శ్రీనివాస్, తరాల వీరేష్, దామరకొండ ప్రవీణ్, సామల నర్సయ్య,వసంత రావు,ఆరిద్రపు కుమార్, పార్వతి, ప్రభావతి,మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు,గ్రామ పార్టీ అధ్యక్షులు,ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ శాఖ నాయకులు, యువజన, మహిళా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, కాంగ్రెస్ శ్రేణులు, పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## వారధి ఫౌండేషన్ జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 20 (అరుణప్రభ న్యూస్):వారధి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే జిల్లా స్థాయి డిబేట్, వ్యాసరచన పోటీలకు ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఎంపికయ్యారు.స్థానిక జడ్పీహెచ్ఎస్ ఎల్లారెడ్డిపేట పాఠశాలలో జూూూ ఎల్లారెడ్డిపేట సౌజన్యంతో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఎంపికైన విద్యార్థుల వివరాలను వెల్లడించారు. జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలకు జడ్పీహెచ్ఎస్ దుమాల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మందాటి శ్రీజ, కావటి దీక్షిత, రామిండ్ల యోగిత ఎంపికయ్యారు. డిబేట్ పోటీలకు జడ్పీహెచ్ఎస్ గొల్లపల్లి పాఠశాల విద్యార్థులు మర్రి సహస్ర (9వ తరగతి), వంజరి శివ (8వ తరగతి), వంజరి సాయి సహస్ర (10వ తరగతి) ఎంపికయ్యారు.ఈ సందర్భంగా ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారి కృష్ణహరి ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఆంగ్లం మాట్లాడటం రాదనే అపోహను ఎంపికైన విద్యార్థులు తమ ప్రతిభతో తప్పని నిరూపించారని అన్నారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే ఆంగ్ల భాషపై పట్టు సాధించి, ఉన్నత చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టి. మనోహరాచారి, జూూూ మండల బాధ్యులు ఎస్. జయరాం, లింగాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్ కు సహకరించండి



సెప్టెంబర్ 12న నిర్వహించబోయే జాతీయ లోక్ అదాలత్ కు ప్రాసిక్యూషన్ తరపున తగిన సహకారం అందించి ఎక్కువ సంఖ్యలో కేసులను పరిష్కరించేలా తోడ్పడాలని ప్రాసిక్యూటర్లను జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె మురళీమోహన్ కోరారు. ఏదేని ఒక కేసులో నేరం రాజీ పడదగినది కాకపోయినప్పటికీ ఇరుపక్షాలు రాజీ పడ్డట్లయితే మరియు సమాజ శాంతి భద్రతల దృష్ట్యారాజీ అవసరమని భావించిన సందర్భంలో అటువంటి కేసులను రాజీ మార్గంలో పరిష్కరించేలా చూడాలన్నారు. లోక్ అదాలత్ అంతిమ ధ్యేయం ఇరు పార్టీల మధ్య సుహృద్భావ వాతావరణం కలిగించటమేనని దానికి పబ్లిక్ ప్రాసిక్యూటర్లు తోడ్పాటు అందించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్లు కొంపెల్లి వెంకటయ్య, జయలత లు పాల్గొన్నారు.

## మూడు గ్రామాల్లో విద్యుత్ అంతరాయం

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 20 (అరుణప్రభ న్యూస్):అక్కపల్లి 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనుల కారణంగా శుక్రవారం (ఆగస్టు 21) విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది.మరమ్మతు పనుల నేపథ్యంలో అక్కపల్లి, దుమాల, బుగ్గ రాజేశ్వర తండా గ్రామాల్లో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోనుందని ఎల్లారెడ్డిపేట ఏఈ ఒక ప్రకటనలో తెలిపారు.విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖ సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## అటల్‌జీ స్ఫూర్తితో యువతకు క్రీడా సంబరం



ధర్మవరం, ఆగస్టు 20; (అరుణ ప్రభ న్యూస్)ధర్మవరం ఆర్డీటీ గ్రౌండ్లో అటల్ బిహారీ వాజ్‌పేయి స్మారక క్రికెట్ టోర్నమెంట్ సీజన్-3 గురువారం ఘనంగా ప్రారంభమైంది. ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ జన్మదినాలను పురస్కరించుకుని ఈ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఆర్డీఓ రాంభూపాల్ రెడ్డి, డీఎస్పీ బీవీ జగన్నాథ్ రాజు, మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు టోర్నమెంట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల ద్వారా యువతలో ఆరోగ్యం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, టీమ్ స్పిరిట్ పెంపొందుతాయని తెలిపారు. అటల్ బిహారీ వాజ్‌పేయి దేశ అభివృద్ధికి చూపిన మార్గాన్ని యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. గోల్డెన్ క్వాడ్రిలేటరల్, గ్రామీణ రహదారుల అభివృద్ధి వంటి కార్యక్రమాలు అటల్‌జీ దూరదృష్టికి నిదర్శనమన్నారు.తొలి మ్యాచ్‌లో డ్రాగన్ జట్టు 155/5 పరుగులు చేయగా, రైజింగ్ స్టార్ 86/5 పరుగులు సాధించింది. దీంతో డ్రాగన్ విజయం సాధించింది. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా వెంకీ ఎంపికయ్యాడు. రెండో మ్యాచ్‌లో స్టార్ 122/8 పరుగులు చేసి, జై శ్రీరామ్ జై హనుమాన్ జట్టుపై 77/8 పరుగుల తేడాతో గెలిచింది. లోకేష్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది.కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు, పట్టణ అధ్యక్షుడు జింక చంద్ర, రూరల్ అధ్యక్షుడు గొట్లూరు చంద్ర, నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# దళితవాడల సమస్యలు పరిష్కరించాలి



ధర్మవరం, ఆగస్టు 20; (అరుణ ప్రభ న్యూస్)దళితవాడల్లో నెలకొన్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీపీఎం అనుబంధ ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆగస్టు 24న కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ బడన్నపల్లి, గొల్లపల్లి గ్రామాల్లో దళితవాడల సమస్యలపై సర్వే నిర్వహించారు.ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జంగాలపల్లి పెద్దన్న, చేనేత కార్మిక సంఘం నాయకులు ఎస్‌హెచ్ భాష, జె.వి. రమణ, సీఐటీయూ నాయకులు టీ. అయూబ్ ఖాన్, ఎల్. ఆదినారాయణ మాట్లాడుతూ దళితులకు ప్రత్యేక స్మశానవాటికలు ఏర్పాటు చేయాలని, ఉన్న వాటిని చదును చేసి బోర్లు, ప్రహరీ గోడలు నిర్మించాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో విద్యుత్, తాగునీటి సమస్యలను పరిష్కరించడంతో పాటు పేద దళితులకు సాగుభూములు ఇవ్వాలని కోరారు.సమస్యలు పరిష్కరించే వరకు పోరాటాలు కొనసాగిస్తామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# సేవా స్ఫూర్తిని చాటిన మానవతా సంస్థ ర్యాలీఫోటో నం. 15



ధర్మవరం, ఆగస్టు 20; (అరుణ ప్రభ న్యూస్)మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలో విద్యార్థులు, సంస్థ సభ్యుల ఆధ్వర్యంలో శాంతి ర్యాలీ నిర్వహించారు. సుమారు 200 మంది లయోలా పాఠశాల విద్యార్థులు పాల్గొన్న ఈ ర్యాలీ ప్రజలను ఆకట్టుకుంది.సంస్థ అధ్యక్షుడు శంకర్ నాయుడు, చైర్మన్ తెల్లం నారాయణమూర్తి మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. సంస్థ ఆశయాల సాధనకు సభ్యత్వ నమోదు, సేవా కార్యక్రమాల్లో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు. ఈ సంస్థ పశ్చిమగోదావరి జిల్లా జంగారెడ్డిగూడెంలో ఆవిర్భవించిందన్నారు.కార్యక్రమంలో కార్యదర్శి గుంటప్ప, ఉపాధ్యక్షుడు మంజునాథ్, డైరెక్టర్లు వేణుగోపాల్, జింక చిన్నప్ప, పల్లెం జనార్ధన్, ఆంజనేయ చౌదరి, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టీఏ రద్దు చేయాలి -



ధర్మవరం, ఆగస్టు 20; (అరుణ ప్రభ న్యూస్)విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం వేధింపులు ఆపాలని, ఎన్‌టీఏను వెంటనే రద్దు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున, ఉపాధ్యక్షుడు శ్రీనాథ్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్మవరం తహసీల్దార్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరసన దీక్షలు కొనసాగాయి. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు దీక్షలను ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నీట్ పరీక్ష నిర్వహణలో ఎన్‌టీఏ విఫలమైందని ఆరోపించారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని పరీక్షా విధానంలో సమూల మార్పులు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలపై ఢిల్లీలో సాగిన పోరాటం స్ఫూర్తితో ఉద్యమాలను కొనసాగిస్తామని తెలిపారు.నిరసనకు రైతు సంఘం, చేనేత కార్మిక సంఘం, సీఐటీయూ, ఏఐఎస్‌యూ, వైఎస్సార్ఎస్‌యూ, యూటీఎఫ్ తదితర సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షుడు అమన్, ఉపాధ్యక్షుడు బాలాజీ గోవర్ధన్, సహాయ కార్యదర్శి సాయితేజ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ట్యూషన్‌తో అదనపు ప్రయోజనం"



ధర్మవరం, ఆగస్టు 20; (అరుణ ప్రభ న్యూస్)ఏకలవ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మున్సిపల్ పాఠశాలలో నిర్వహిస్తున్న ట్యూషన్ తరగతులు విద్యార్థుల విద్యాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడతాయని ఎంఈఓ గోపాల్ నాయక్ తెలిపారు. గాంధీనగర్ మున్సిపల్ పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.పాఠశాల సమయానికి ముందు, అనంతరం రెండు పూటలా ట్యూషన్ నిర్వహించడం ద్వారా విద్యార్థులకు బేసిక్ నాలెడ్జ్ పెంపొందుతుందని తెలిపారు. చదువుతో పాటు నైతిక విలువలను నేర్పడం అభినందనీయమన్నారు.కార్యక్రమంలో ఏకలవ్య ఫౌండేషన్ కోఆర్డినేటర్ అరుణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజ్‌కుమార్, వార్డు ఇన్‌చార్జ్ వంశీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దోమల వ్యాధులపై అప్రమత్తత అవసరం




ధర్మవరం, ఆగస్టు 20; (అరుణ ప్రభ న్యూస్)దోమల ద్వారా వ్యాపించే వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని దర్శనమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ పుష్పలత సూచించారు. ప్రపంచ దోమల దినోత్సవం సందర్భంగా పీహెచ్‌సీలో అవగాహన సదస్సు, గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, ఫైలేరియా వంటి వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించారు. దోమల నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వారంలో ఒకరోజు 'ఫ్రైడే డ్రై డే' పాటించాలని సూచించారు. దోమతెరలు వినియోగించాలని, దోమల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు.కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రాజశేఖర్ రెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఏఐపై అవగాహన



ధర్మవరం, ఆగస్టు 20; (అరుణ ప్రభ న్యూస్)ధర్మవరం కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ)పై వన్‌డే వర్క్‌షాప్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. కె. ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి బెంగళూరుకు చెందిన సవ్యసాయ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ కె. జగదీష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జగదీష్ మాట్లాడుతూ ఆధునిక సమాజంలో సాంకేతికత కీలకంగా మారిందని, వివిధ రంగాల్లో సమస్యలను సులభంగా పరిష్కరించేందుకు ఏఐ ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులకు ఏఐపై అవగాహన కల్పించారు. వర్క్‌షాప్‌కు కె. రాజేష్ ట్రైనర్‌గా వ్యవహరించారు.కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేరాలు, మాదకద్రవ్యాల రహిత ధర్మవరమే లక్ష్యం



ధర్మవరం, ఆగస్టు 20; (అరుణ ప్రభ న్యూస్)ధర్మవరాన్ని నేరాలు, గంజాయి, మాదకద్రవ్యాల రహిత నగరంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ తెలిపారు. ధర్మవరం వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన స్టేషన్ రికార్డులు, పెండింగ్ కేసులు, ట్రాఫిక్ నిర్వహణపై సమీక్షించారు.క్రైమ్ రేట్ తగ్గించేందుకు పోలీసులు బాధ్యతగా పనిచేయాలని, రౌడీషీటర్లపై నిరంతర నిఘా ఉంచాలని ఆదేశించారు. పాఠశాలలు, కళాశాలల పరిసరాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.అపరిచితుల మాటలు నమ్మవద్దని, ఎవరైనా ఇబ్బంది పెడితే వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. మాదకద్రవ్యాలు, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని కోరారు.ధర్మవరాన్ని సురక్షిత నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రజలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పోలీసులకు సహకరించాలని ఎస్పీ సతీష్ కుమార్ పిలుపునిచ్చారు.

# పేదలకు చేయూత అందించిన మహోన్నత వ్యక్తి సిద్ధారెడ్డి జనార్ధన్ రెడ్డి



గూడూరు - (అరుణ ప్రభ న్యూస్ ):ఎంతోమంది పేద ప్రజలకు చేయూత అందించిన మహోన్నతమైన వ్యక్తి సిద్ధారెడ్డి జనార్దన్ రెడ్డి అని సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం కార్యదర్శి ప్రజేంద్రరెడ్డి తెలిపారు.గూడూరు పట్టణంలోని సింహపురి రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కీర్తిశేషులు సిద్ధారెడ్డి జనార్దన్ రెడ్డి 89వ జయంతి సందర్భంగా వారి ధర్మపత్ని తూర్పు కనుపూరు ముత్యాలమ్మ ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ సిద్ధారెడ్డి ఇంద్రసేనారెడ్డి, వారి కుమారులు వెంకట సుధీర్ రెడ్డిల దాతృత్వంతో పట్టణంలోని సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అల్పాహారం అందజేశారు. అలాగే ప్రభుత్వ ఏరియా వైద్యశాల నందు బాలింతలకు బెడ్లు, పళ్ళు అందజేశారు. ఈ సందర్భంగా కార్యదర్శి ప్రజేంద్రరెడ్డి మాట్లాడుతూ...ఎంతోమంది పేద ప్రజలకు చేయూత అందించిన మహోన్నతమైన వ్యక్తి సిద్ధారెడ్డి జనార్దన్ రెడ్డి అని, అళగనాథ స్వామి దేవస్థానం చైర్మన్ గా విశిష్టమైన సేవలను అందించారని, టిటిడి కి మార్గదర్శకులుగా ఉండి విలువైన సలహాలను అందజేసి ఆలయ అభివృద్ధికి కృషి చేశారని,వారు అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దశరథ రామిరెడ్డి, మండి శ్రీనివాసులు రెడ్డి, గోపాల్ యాదవ్,ధనుంజయ రెడ్డి, సనత్ కుమార్ రెడ్డి, సిద్ధారెడ్డి, హరినాథ్ రెడ్డి, శారదా రెడ్డి, సురేష్ రెడ్డి, కిషోర్ రెడ్డి, ఆర్.ఎం.ఓ డాక్టర్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో ఘనంగా కాంగ్రెస్ ఐఎన్‌టీయూసీ అఖిల భారత సర్వసభ్య సమావేశం




ధర్మవరం, ఆగస్టు 20; (అరుణ ప్రభ న్యూస్)ఛత్తీస్‌గఢ్‌లో గురువారం నిర్వహించిన కాంగ్రెస్ ఐఎన్‌టీయూసీ అఖిల భారత సర్వసభ్య సమావేశం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాజీ ప్రధానమంత్రి, దివంగత రాజీవ్‌గాంధీ 80వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి నాయకులు నివాళులర్పించారు.ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షులు డాక్టర్ హౌశాలి ప్రసాద్ శర్మ, జాతీయ కార్యనిర్వాహక అధ్యక్షులు శైతాన్ సిన్హా సోలంకి ముఖ్య అతిథులుగా హాజరుకాగా, ఛత్తీస్‌గఢ్ ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు మునవాన్ కశ్యప్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. దేశవ్యాప్తంగా పాల్గొన్న జాతీయ, రాష్ట్ర నాయకులు ఐఎన్‌టీయూసీని మరింత బలోపేతం చేసేందుకు చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించి దిశానిర్దేశం చేశారు.కార్మికుల హక్కులు, చట్టాల పరిరక్షణ, కార్మికుల భద్రత తదితర అంశాలపై నిరంతర పోరాటం కొనసాగించాలని నాయకులు పిలుపునిచ్చారు. కార్మికులు, ప్రజల పక్షాన నిలుస్తూ కాంగ్రెస్ పార్టీని దేశవ్యాప్తంగా తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ ఐఎన్‌టీయూసీ రాష్ట్ర అధ్యక్షులు పూల చంద్రశేఖర్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బీజ్జుల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విప్పుల శ్రవణ్ గుప్తా, సంయుక్త కార్యదర్శి నందరం రమేష్ యాదగిరి, జిల్లా శ్రీనివాస్ తదితరులతో కలిసి సత్యసాయి జిల్లా ఐఎన్‌టీయూసీ అధ్యక్షులు తుంపర్తి పరమేష్ పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితాపై ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు

ధర్మవరం, ఆగస్టు 20; (అరుణ ప్రభ న్యూస్)ఎస్. ఐ ఆర్ --2026 కార్యక్రమంలో భాగంగా ఓటర్ల జాబితాలో క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్ ల స్వీకరణకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు 160--ధర్మవరం అసెంబ్లీ నియోజకవర్గ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి తెలిపారు. ఈ నెల 22, 23, 29, 30 తేదీల్లో ప్రత్యేక క్యాంపెయిన్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.ఈ ప్రత్యేక ప్రచార రోజుల్లో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు సంబంధిత పోలింగ్ స్టేషన్ల పరిధిలోని బి.ఎల్.ఓ లు అందుబాటులో ఉంటారని తెలిపారు. ప్రజలు తమ పేర్లు, వివరాలను ఓటర్ల ముసాయిదా జాబితాలో లో పరిశీలించుకోవచ్చన్నారు.అలాగే ఎ. ఎస్. డి. డి జాబితాలో తమ వివరాలు ఉన్నాయా లేదా పరిశీలించుకోవచ్చని, అభ్యంతరాలు లేదా మార్పుల కోసం ఫారం-6, ఫారం -7, ఫారం-8 ద్వారా సమర్పించవచ్చని సూచించారు. ఓటరు జాబితాకు సంబంధించిన సందేహాలను సంబంధిత బి.ఎల్ ఓ ల ద్వారా నివృత్తి చేసుకోవచ్చన్నారు.ప్రత్యేకంగా 18--19 సంవత్సరాల వయస్సు గల అర్హులైన యువత ఓటర్లుగా నమోదు కావడానికి ఈ ప్రత్యేక ప్రచార దినాలను వినియోగించుకోవాలని అధికారులు సూచించారు. సంబంధిత బి.ఎల్. ఓ లు దావాలు, అభ్యంతరాలు దరఖాస్తులను స్వీకరించి పై పరిశీలన చేపడతారని తెలిపారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఓటర్ల ముసాయిదా జాబితా లో తమ పేర్లు, వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలని, అవసరమైతే సంబంధిత ఫారాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారి కోరారు.

# మీరు సెకండ్‌హ్యాండ్ వాహనం కొంటున్నారా? జర జాగ్రత్త!

## కొనుగోలు చేసే ముందు ట్యాక్స్, ఆర్‌సీ, ఇన్సూరెన్స్, ఫైనాన్స్, కేసుల వివరాలు తప్పనిసరిగా పరిశీలించాలి



అరుణప్రభ 20 ఆగస్ట్ మహబూబాబాద్ అర్బన్ మహబూబాబాద్ సెకండ్‌హ్యాండ్ వాహనం కొనుగోలు చేస్తున్నారా? అయితే జర జాగ్రత్త! వాహనం కొనుగోలు చేసే ముందు దానికి సంబంధించిన అన్ని పత్రాలు, ట్యాక్స్ చెల్లింపులు, ఫైనాన్స్ వివరాలు, ఇన్సూరెన్స్, కేసులు తదితర అంశాలను పూర్తిగా పరిశీలించిన తర్వాతే కొనుగోలు చేయాలని మహబూబాబాద్ జిల్లా రవాణా అధికారి శంకర్ నాయక్ వాహనదారులకు సూచించారుప్రస్తుతం ట్యాక్స్ పెండింగ్‌లో ఉన్న వాహనాల యజమానులకు రవాణా శాఖ అధికారులు నోటీసులు జారీ చేస్తున్న నేపథ్యంలో, సెకండ్‌హ్యాండ్ వాహనాలు కొనుగోలు చేసిన పలువురు వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనం కొనుగోలు చేసే సమయంలో అన్ని పత్రాలు చెల్లుబాటులో ఉన్నాయని విక్రయదారులు చెప్పారని, ప్రస్తుతం ట్యాక్స్ చెల్లించాలని అధికారులు కోరుతున్నారని కొందరు వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారుఈ నేపథ్యంలో సెకండ్‌హ్యాండ్ వాహనం కొనుగోలు చేసే ముందు సంబంధిత ఆర్ టి ఓ కార్యాలయంలో వాహనానికి ట్యాక్స్ చెల్లించారా లేదా, పత్రాలు చెల్లుబాటులో ఉన్నాయా లేదా అనే విషయాలను ముందుగానే నిర్ధారించుకోవాలని జిల్లా రవాణా అధికారి శంకర్ నాయక్ సూచించారుఅలాగే వాహనంపై ఫైనాన్స్ ఉందా? ఫైనాన్స్ పూర్తిగా చెల్లించారా? అనే విషయాలను తెలుసుకోవడంతో పాటు, వాహనం గతంలో ఏదైనా ప్రమాదానికి గురైందా? రవాణా శాఖ అధికారులు ఏమైనా కేసులు నమోదు చేశారా? కేసులు పెండింగ్‌లో ఉన్నాయా? అనే వివరాలను కూడా పరిశీలించుకోవాలని తెలిపారువాహనానికి ఇన్సూరెన్స్, ఆర్ సి పర్మిట్, ఎఫ్ సి తదితర పత్రాలు సక్రమంగా ఉన్నాయో లేదో నిర్ధారించుకున్న తర్వాతే కొనుగోలు చేయాలని సూచించారుముఖ్యంగా వాహనం కొనుగోలు చేసే సమయంలో మొత్తం డబ్బును ముందుగానే చెల్లించవద్దని, వాహనం తమ పేరు మీద అధికారికంగా ట్రాన్స్‌ఫర్ అయిన తర్వాతే పూర్తి మొత్తాన్ని చెల్లించాలని శంకర్ నాయక్ సూచించారుసెకండ్‌హ్యాండ్ వాహనం కొనుగోలు చేసే ముందు అన్ని వివరాలను పూర్తిగా పరిశీలించడం ద్వారా భవిష్యత్‌లో ట్యాక్స్ బకాయిలు, ఫైనాన్స్ సమస్యలు, కేసులు, పత్రాల సమస్యలతో ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవచ్చని ఆయన తెలిపారు

# బుగ్గరాజేశ్వర తండాలో ఘనంగా గానంగ తీజ్ పండుగ



ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 20 (అరుణప్రభ న్యూస్):ఎల్లారెడ్డిపేట మండలంలోని బుగ్గరాజేశ్వర తండాలో గానంగ తీజ్ పండుగను గురువారం సర్పంచ్ అజ్మీరా తిరుపతినాయక్ ఆధ్వర్యంలో ఘనంగా



నిర్వహించారు. తండా ప్రజలు సంప్రదాయబద్ధంగా పండుగ వేడుకల్లో పాల్గొని సందడి చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణహరి, పీఏసీఎస్ చైర్మన్ గుండారపు కృష్ణారెడ్డి, సెస్ మాజీ డైరెక్టర్ మల్లారెడ్డి, తిమ్మాపూర్ సర్పంచ్ సుభాష్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మోహన్, బాలు, రమేష్, దేవేందర్, హీరామన్, కాలు, రమల్‌రెడ్డి తదితరులతో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు తీజ్ పండుగ ప్రాధాన్యతను వివరించి, తండా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.

# రాజీవ్ గాంధీ జయంతి సందర్భంగా ఘనంగా సేవా కార్యక్రమం

## డిచ్‌పల్లి మండలం ఘన్‌పూర్ గ్రామంలో మానవత సాధన్ స్కూల్ విద్యార్థులకు పండ్ల పంపిణీ



నిజామాబాద్: మాజీ ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకుని నిజామాబాద్ రూరల్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. నిజామాబాద్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విపుల్ గారి ఆదేశాల మేరకు, డిచ్‌పల్లి మండలం ఘన్‌పూర్ గ్రామంలోని మానవత సాధన్ స్కూల్ విద్యార్థులకు పండ్లను పంపిణీ చేశారు. మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పండ్లు అందించి రాజీవ్ గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ రూరల్ అధ్యక్షులు తూంపల్లి మహేందర్ హాజరై విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాజీవ్ గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువత సమాజ సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ సెక్రటరీ ఆకాష్ రెడ్డి, ఉపాధ్యక్షులు సోప్పిరి వినోద్, జనరల్ సెక్రటరీ పురుషోత్తం రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, ఇందల్వాయి మండల అధ్యక్షులు ధామ సుమన్, సీనియర్ నాయకులు సంతోష్ నాయక్, ఫరూక్, హరీష్, ప్రణయ్, వినోద్, రాజ్ కుమార్, సంజీవ్, శివ తదితర యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.రాజీవ్ గాంధీ జయంతిని కేవలం వేడుకగా కాకుండా సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు చేరువ చేసే కార్యక్రమంగా నిర్వహించడం పట్ల పలువురు అభినందనలు తెలిపారు.

# యువజన కాంగ్రెస్ నిజామాబాద్ రూరల్ కార్యవర్గ సమావేశం



యువజన కాంగ్రెస్ బలోపేతం, సంక్షేమ పథకాల అమలుపై నాయకులకు దిశానిర్దేశం - తుంపల్లి మహేందర్ యువజన కాంగ్రెస్ నిజామాబాద్ రూరల్ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నిజామాబాద్ రూరల్ అధ్యక్షులు తుంపల్లి మహేందర్ అధ్యక్షతన నిజామాబాద్ రూరల్ యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్‌ను గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడం, నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని పెంపొందించడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా క్షేత్రస్థాయిలో పనిచేయడం వంటి అంశాలపై నాయకులు, మండల అధ్యక్షులకు దిశానిర్దేశం చేశారు.ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, యువతను పెద్ద సంఖ్యలో యువజన కాంగ్రెస్‌లో భాగస్వామ్యం చేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి నాయకుడు, కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు యువజన కాంగ్రెస్ కార్యకలాపాలను విస్తృతం చేయడం, ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయడం, యువతకు అందుబాటులో ఉండేలా పార్టీ కార్యక్రమాలను మరింత చురుకుగా నిర్వహించడం వంటి అంశాలపై కూడా చర్చించారు.ఈ కార్యక్రమం డిచ్పల్లి మండల అధ్యక్షులు సతీష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జిల్లా జనరల్ సెక్రటరీ ఆకాష్ రెడ్డి, ఉపాధ్యక్షులు సోప్పిరి వినోద్, జనరల్ సెక్రటరీ పురుషోత్తం రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, , ఇందల్వాయి మండల అధ్యక్షులు ధామ సుమన్, సీనియర్ నాయకులు సంతోష్ నాయక్, ఫరూక్, హరీష్, ప్రణయ్, వినోద్, రాజ్ కుమార్, సంజీవ్, శివ తదితర యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మిడ్ డే మీల్స్‌లో విద్యార్థులతోనే భోజనం వడ్డింపు.. ప్రభుత్వ పాఠశాలలో ఇదేం తీరు?

– విద్యార్థుల చేతిలో పుస్తకాలు ఉండాలి.. భోజనం వడ్డించే పాత్రలు కాదు!




ఉమ్మడి కరీంనగర్ జిల్లా బి: జగిత్యాల జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల కోసం అందించే మిడ్ డే మీల్స్ నిర్వహణపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. విద్యార్థులకు భోజనం అందించాల్సిన సమయంలో వారితోనే భోజనం వడ్డిస్తున్న దృశ్యాలు కనిపించడం చర్చనీయాంశంగా మారింది.విద్యార్థులు చదువుకోవడంతో పాటు భోజనం చేసేందుకు పాఠశాలకు వస్తుండగా, భోజన పంపిణీ బాధ్యతలను విద్యార్థుల చేతుల్లో పెట్టడం ఎంతవరకు సమంజసమని తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. చిన్నారులతో ఇలాంటి పనులు చేయించడం వల్ల వారి చదువుకు ఆటంకం కలగడంతో పాటు, భోజన పరిశుభ్రత, భద్రతపై కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయి.మిడ్ డే మీల్స్‌ను పర్యవేక్షించాల్సిన ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు ఈ అంశంపై దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు. విద్యార్థులతో భోజనం వడ్డించే పరిస్థితికి కారణాలేమిటో పరిశీలించి, ఇకపై ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## మంథని మున్సిపల్ కౌన్సిల్ సమావేశం



మంథని, ఆగస్టు 20 : మంథని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ అధ్యక్షతన కమిషనర్ ఎన్. మనోహర్ ఆధ్వర్యంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం పోలీస్ కమిషనరేట్ ఏసీపీ మడత రమేష్ పాల్గొని అభివృద్ధి, పారిశుద్ధ్య పనులతో పాటు పలు అంశాలపై పాలకవర్గ సభ్యులతో చర్చించారు. పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా పాలకవర్గం విజ్ఞప్తి మేరకు జిల్లా కలెక్టర్ ప్రత్యేక నిధుల నుంచి ఐదు స్వచ్ఛ ఆటోలు కొనుగోలు చేసేందుకు సానుకూలంగా అంగీకరించారు. మంథనిలో వినాయక ఉత్సవాలు, గోదావరి పుష్కరాల సందర్భంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తీసుకోవాల్సిన చర్యలతో పాటు మాదకద్రవ్యాల నియంత్రణపై ఏసీపీ మడత రమేష్ సూచనలు చేశారు. వర్షాకాలంలో రోడ్లపై ఏర్పడిన గుంతలను స్టోన్ డస్ట్‌తో పూడ్చడం, అంబేద్కర్‌నగర్‌లో నూతన బోర్‌వెల్ ఏర్పాటు, 9వ వార్డులోని మహాలక్ష్మి దేవాలయ ఆవరణలో బోర్ మోటార్ కొనుగోలు, తాత్కాలిక మార్కెట్ వద్ద గ్రీన్ మ్యాట్ ఏర్పాటు తదితర అంశాలపై చర్చించి కౌన్సిల్ ఆమోదం తెలిపారు. సమావేశంలో మంథని సీఐ బి. స్వామి, వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మాచిడి రాజు గౌడ్, మద్దికట్ల స్రవంతి, లైశెట్టి రజిత, మారుపాక నిహారిక, పెంటరి రాజు, వేముల లక్ష్మి, యేల్లంకి వంశీధర్ పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను దూర ప్రాంతాలకు తరలించొద్దు పేదలకు అనుకూలమైన ప్రాంతాల్లోనే కొనసాగించాలి

సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్



అశ్వరావుపేట ఆర్ సి/ అంగన్వాడీ కేంద్రాలు ప్రజలు నివసించే ప్రాంతాల్లోనే కొనసాగించడం ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం సులభంగా అందేలా చూడాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. అద్దెభవనాల్లోకొనసాగుతున్న అంగన్వాడీ కేంద్రాలను దూర ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు తరలించరాదని కోరారు. గురువారం అంగన్వాడీ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై ఐసీడీఎస్ సీడీపీఓ హేమసత్యకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ.. పేద ప్రజలకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో ఐసీడీఎస్ వ్యవస్థ ఏర్పడిందన్నారు. అయితే దమ్మపేట మండలంలోని అనేక గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు లేకపోవడంతో సగానికి పైగా కేంద్రాలు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని తెలిపారు. అద్దె భవనాల్లో ఉన్న కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించకుండా ప్రభుత్వ పాఠశాలలకు తరలించాలని రాష్ట్ర ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయం నుంచి సర్క్యులర్ జారీ చేయడం అన్యాయమన్నారు.అంగన్వాడీ కేంద్రాలను గ్రామాల చివరికి లేదా దూర ప్రాంతాల్లోని పాఠశాలలకు తరలిస్తే పేద కుటుంబాలకుఇబ్బందులు ఏర్పడతాయని, చిన్నారుల హాజరు తగ్గే అవకాశం ఉందని అన్నారు. పిల్లలకు అనుకూలమైన అభ్యసన వాతావరణం కల్పించడంతో పాటు గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారం అందించాలంటే ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రాంతాల్లోనే కేంద్రాలను కొనసాగించాలని కోరారు.అద్దె భవనాల్లో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రాలకు ఏడాది కాలంగా అద్దెలు ప్రభుత్వం చెల్లించలేదని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న కేంద్రాల అద్దెలతో పాటు గ్యాస్, కూరగాయల బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలు నిర్మించి, సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు, జ్యోతి, జయ, గౌసియా తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ తోటను సందర్శిం చిన,వ్యవసాయ శాఖ ముఖ్య కా ర్యదర్శి సురేంద్ర మోహన్.





నారాయణపేట జిల్లా ప్రతినిధి 2 0 ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్ నా రాయణ పేట జిల్లా నర్వ మండల కేంద్రంలోని కోమర్ లింగంపల్లి గ్రామం లో రైతు గోపాల్ రెడ్డి సా గు చేస్తున్న ఆయిల్‌పామ్ తోట ను గురువారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయిల్‌పామ్ రై తు గోపాల్ రెడ్డి తో ముఖ్య కార్య దర్శి మాట్లాడి,ఆయిల్ పామ్ సా గు లో ఆయన అనుభవాలు, సా గు విధానం, దిగుబడులు, ఆదా యం తదితర వివరాల ను తెలు సుకున్నారు.రైతు గోపాల్ రెడ్డి20 22 సంవత్సరంలో తన 8 ఎకరా ల భూమిలో ఆయిల్‌పామ్ తోట ను ఏర్పాటు చేసుకున్నారు. గత సంవత్సరం నుండి తోటలో దిగు బడి ప్రారంభమై,సుమారు 40 ట న్నుల దిగు బడిని పొందడం తో రూ. 6.80 లక్షల ఆదాయం సా ధించినట్లు తెలిపారు.ఆయిల్‌పామ్ సాగు ద్వారా రైతు సాధించిన ఆదాయం పై ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్ సం తోషం వ్యక్తం చేసి, రైతును అభి నందించారు. అలాగే కోమర్ లిం గంపల్లి గ్రామంలోని ఇతర ఆయి ల్‌పామ్ రైతుల తో మాట్లాడి, ఆ యిల్‌పామ్ సాగు ద్వారా పొందు తున్న ప్రయోజనాలను అడిగి తె లుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయిల్ పామ్ తో ట నుంచే వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి రాష్ట్ర వ్యవ సాయ శాఖ మంత్రి తుమ్మల నా గేశ్వరరావుతో ఫోన్ లో మాట్లా డారు. రైతులతో మంత్రి ని మా ట్లాడించి, ఆయిల్ పామ్ సాగు ద్వారా తాము పొందుతున్న లా భాలు, తమ అనుభవాలను రై తులు మంత్రితో పంచుకున్నారు.రైతులను ఆయిల్‌పామ్ సాగు వై పు మరింతగా ప్రోత్సహిస్తూప్రభు త్వం అందిస్తున్న సహకారాన్ని స ద్వినియోగం చేసుకోవాలని అధి కారులు సూచించారు. ఈ కార్య క్రమంలో జిల్లా ఉద్యాన అధికారి శ్రీ సాయిబాబా,మక్తల్ నియోజక వర్గ ఉద్యాన అధికారిరామకృష్ణ, జిల్లా ఆయిల్‌ఫెడ్ మేనేజర్ రాధా కృష్ణ, ఉద్యాన విస్తరణ అధికారు లు జనార్ధన్,లింగరాజ్,ఫయాజ్, ఈశ్వర్ తదితర అధికారులు పా ల్గొన్నారు.అలాగే కోమర్ లింగం పల్లి గ్రామానికి చెందిన సుమారు 20 మంది ఆయిల్‌పామ్ రైతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## 20 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయండి

.... గ్రామ కంటంలో నిర్మాణ పనులకు అనుమతులు ఇవ్వండి

....... భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు

...... వినయ్ కృష్ణారెడ్డికి వినతిపత్రం అందజేత

..... తోటకూర వజ్రేష్ యాదవ్, శాంతి కోటేష్ గౌడ్



మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి మహంకాళి బిక్షపతి. ఆగస్టు 20మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధి జవహర్ నగర్ డివిజన్ లో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్, సిసి రోడ్ల నిర్మాణానికి 20 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని కార్పొరేషన్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డికి గురువారం రోజున వినతిపత్రం అందజేశారు.మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు, మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జి తోటకూర వజ్రష్ యాదవ్ ఆధ్వర్యంలో జవహర్ నగర్ డివిజన్ అధ్యక్షుడు, మాజీ మేయర్ దొంతగాని శాంతి కోటేష్ గౌడ్ బుధవారం కమిషనర్ ను కలిశారు. జవహర్ నగర్ డివిజన్ లోని పలు కాలనీలలో దెబ్బతిన్న డ్రైనేజ్ వ్యవస్థ, రోడ్లను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని తెలిపారు. 20 కోట్లతో సమగ్ర అభివృద్ధి పనులు చేపట్టేందుకు వెంటనే అనుమతులు ఇవ్వాలని కోరారు.ఈ సందర్భంగా కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి సానుకూలంగా స్పందించారు. ప్రతిపాదనలను పరిశీలించి త్వరలో నిధులు మంజూరుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గ్రామకంఠ పరిధిలో, పాత ఇళ్లకు ఇంటి నిర్మాణ అనుమతులు ఇవ్వాలని కూడా వినతిపత్రంలో కోరారు. అర్హులైన వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అనుమతులు మంజూరు చేస్తామని కమిషనర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు బల్లి శ్రీనివాస్, చింతల శ్రీనివాస్, మాట్లా వినయ్, బొబ్బిలి మంజుల, విజయరాయ్, గాజ్వేల్ శంకర్, వెంకటేశ్వర్, సుబ్రహ్మణ్యం, సాయి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల పర్యటన సందర్బంగా ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలి

ఇబ్రహీంపట్నం ఆగస్టు 20 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం జగిత్యాల జిల్లా కేంద్రంలో పలు వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి తేది 21/08/2026న జిల్లాకు విచేస్తున్న తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఉదయం 11:00 గంటలకు మెట్పల్లి పట్టణంలో నీ జువ్వాడి భవన్ లో జిల్లా మంత్రివర్యులు అడ్లూరిలక్ష్మణ్ కుమార్ తో కలిసి తెనేటి విందు కార్యక్రమంలో పాల్గొంటారు కావున ఇబ్రహీంపట్నం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నూతన సర్పంచులు వార్డు మెంబర్లు ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా పాత్రికేయ మిత్రులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఇబ్రహీంపట్నం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడశ్రీకాంత్ మరియు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు దూదిగాంగంగాధర్ లు ఒక ప్రకటనలో తెలిపారు

## నిర్మాణ పనుల్లో భద్రతా ప్రమాణాల గాలికి.. కార్మికుల ప్రాణాలతో చెలగాటం..!



ఉమ్మడి కరీంనగర్ జిల్లా కరీంనగర్ లో ని తీగల గుట్టపల్లి ఒకటో డివిజన్ పరిధిలోని రైల్వే ఓవర్ బ్రిడ్జ్ (ఆర్‌ఓబి) పనులు భాగంగా సేఫ్టీ పరికరాలు లేకుండానే పనులు.. ఎస్ఎల్ఆర్ సంస్థపై చర్యలు తీసుకోవాలని గుర్రాల రవీందర్ తుడుందెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ డిమాండ్ చేశారు.నిర్మాణ పనుల్లో కార్మికుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాల్సినప్పటికీ, నిబంధనలను పట్టించుకోకుండా కార్మికులతో ప్రమాదకర పరిస్థితుల్లో పనులు చేయిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. నిర్మాణ సంస్థ ఎస్ఎల్ఆర్ ఆధ్వర్యంలో జరుగుతున్న పనుల్లో కొందరు కార్మికులు హెల్మెట్లు, సేఫ్టీ బెల్టులు, సేఫ్టీ షూస్, ఇతర రక్షణ పరికరాలు లేకుండానే ఎత్తైన ప్రదేశాల్లో పనిచేస్తున్న దృశ్యాలు కనిపిస్తున్నాయి.ఎత్తైన నిర్మాణంపై ఇనుప రాడ్ల మధ్య నిలబడి కార్మికులు పనిచేస్తుండటంతో ప్రమాదం జరిగితే ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కార్మికులకు అవసరమైన వ్యక్తిగత రక్షణ పరికరాలు (పిపిఇ), భద్రతా వలలు, సరైన స్కాఫోల్డింగ్, ఇతర భద్రతా ఏర్పాట్లు కల్పించాల్సిన బాధ్యత నిర్మాణ సంస్థపై ఉందని వారు పేర్కొంటున్నారు.కార్మికుల భద్రతపై కార్మిక శాఖ, ఆర్అండ్‌బీ శాఖ అధికారులు వెంటనే స్పందించి నిర్మాణ ప్రదేశాన్ని తనిఖీ చేయాలని, భద్రతా నిబంధనలు పాటిస్తున్నారా లేదా పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు. నిబంధనలు ఉల్లంఘించినట్లు నిర్ధారణ అయితే సంబంధిత సంస్థపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.ప్రాణాలకు ముప్పు కలిగించే పరిస్థితుల్లో పనులు కొనసాగకుండా ముందస్తు భద్రతా చర్యలు తీసుకోవాలని, ప్రతి కార్మికుడికి అవసరమైన సేఫ్టీ పరికరాలు అందించి మాత్రమే పనులు నిర్వహించేలా అధికారులు పర్యవేక్షించాలని కోరుతున్నారు.




## విద్య, వైద్యానికి పెద్దపీట ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ





కరీంనగర్ జిల్లా, ఆగస్టు 20 (:కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తోందని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డా. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.గురువారం శంకరపట్నం మండలంలోని తాడికల్, కన్నాపూర్, మొలంగూర్, కొత్తగట్టు, కేశవపట్నం గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు.తాడికల్, మొలంగూర్, కొత్తగట్టులో వీవో భవన నిర్మాణాలకు భూమిపూజ చేయగా, కన్నాపూర్, కేశవపట్నంలో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలను ప్రారంభించారు.కేశవపట్నంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు, స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశారు.గొల్లపల్లి, కొత్తగట్టు గ్రామాల్లో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్యం, విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అభివృద్ధి పనులను నాణ్యతతో, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామాల సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.కార్యక్రమాల్లో అధికారులు, కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐ స్పెషలిస్ట్ దగ్గర రాజధానిలో ల్యాండ్ ఇప్పిస్తానని 1కోటి 25 లక్షలు లు తీసుకొని మోసం చేసిన బీజేపీ నాయకులు పత్రి శ్రీనివాస్




తెలంగాణ లో ఉన్న ఐ స్పెషలిస్ట్ డాక్టర్ కేశవరావు దగ్గర అమరావతి లో సైట్ ఇప్పిస్తానని 1 కోటి 25 లక్షలు తీసుకున్న బీజేపీ నాయకులు పత్రి శ్రీనివాస్ ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన వాడినని,నారాయణ కాలేజీలో నేను, నా భార్య ప్రొఫెసర్ అని చెప్పి నన్ను మోసం చేశారుఅమరావతి లో స్థలం కూడా మాకు ఇవ్వలేదు. సంవత్సరంన్నర నుంచి తిప్పుతా ఉన్నాడు మేము పిచ్చోళ్ళలాగా హైదరాబాద్ వదిలేసుకొని నేను నా భార్య వచ్చి విజయవాడ వీధి వీధిన అతని ఆచూకీ కోసం అన్ని వీధులు తిరుగుతున్నాం. ఫోన్ చేస్తే రేపు ఇస్తా అంటూ రోజులు గడుపుతున్నాడు మొన్నటిదాకా వైఎస్ఆర్సిపీ లో ఉండి ఇప్పుడు మళ్ళీ ప్రభుత్వ అండ కోసమని బీజేపీ లో జాయిన్ అయ్యాడు నేను కాకుండా హైదరాబాద్ లో కూడా పలువురిని మోసం చేస్తూ కాలం గడుపుతూఉన్నాడు.హైదరాబాదే కాకుండా విజయవాడలో కూడా పలువురిని ఇదే విధంగా మోసం చేస్తూ ఉన్నారు.వాళ్ళ సొంత అత్తమామల్ని కూడా మోసం చేస్తూ ఉన్నారు.వాళ్ళ అత్తమామలు కూడా మా దగ్గర వారి గోడు వెలబోసుకున్నారు.మిమ్మల్ని లోపల వేయిస్తాను నాకు పోలీస్ డిపార్ట్మెంట్ నాకు అండగా ఉంది అని అంటున్నారు ఎవరికి చెప్పుకుంటావ్ నీ దుక్కున్న చోటికి చెప్పుకోండి అని నన్ను బెదిరిస్తూ ఉన్నాడు.అమరావతి పైన ప్రేమతో అక్కడ స్థలం కొనుగోలు చేయాలని మోస పోయాను నాకు న్యాయం జరగపోతే ఆమరణ నిరాహార దీక్ష చేయడానికి వెనుకాడను అని అన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు వల్లే బీసీలకు నిజమైన గుర్తింపు మట్టపర్తి రూపేష్ కుమార్ (బద్రి)




గోపాలపురం నియోజకవర్గం ప్రతినిధి రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 34% రిజర్వేషన్ అమలు ద్వారకాతిరుమల మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్ (బద్రి ) బీసీలకు34% రిజర్వేషన్ కల్పించడం బీసీలకు వరమని తెలుగుదేశం పార్టీలో క్రమశిక్షణతో కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు తగిన పదవులు లభిస్తాయి అని సాధారణ బీసీ మహిళలకు ఎమ్మెల్సీ పదవి ఇచ్చి గౌరవించడమే అందుకు నిదర్శనమని ఆయన తెలిపారు గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకట రాజు బీసీలకు సముచిత స్థానం కల్పించుటకు అండగా ఉన్నారని మరియు గోపాలపురం నియోజకవర్గంలో ద్వారకాతిరుమల దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ నందు ముగ్గురు బీసీ మహిళలకు ట్రస్టు బోర్డు సభ్యులుగా అవకాశం కల్పించిన మద్దిపాటి వెంకటరాజు దాని నిదర్శనమే ఈరోజు ద్వారకాతిరుమల మండల ప్రధాన కార్యదర్శిగా ఉన్నానని ఆయన మట్టపర్తి రూపేష్ కుమార్ (బద్రి) తెలిపారు



## దమ్మపేట మండలంలో కలెక్టర్ అంకిత్ ఆకస్మిక తనిఖీలు..







ఏడాదిగా పనిచేయని అనాలసిస్ యంత్రంపై ఆగ్రహం..

గురుకులంలో నిర్లక్ష్యంపై షోకాజ్ నోటీసులు

అశ్వరావుపేట ఆర్సి/ ఆగస్టు 20(దమ్మపేట మండలంలో అభివృద్ధి పనులు, వైద్య సేవలు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పట్వారిగూడెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గండుగులపల్లి మోడల్ సోలార్ గ్రామం, మదలపల్లి తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాల, కళాశాలను పరిశీలించారు. పట్వారిగూడెం పీహెచ్‌సీలో రక్త పరీక్షల విభాగాన్ని పరిశీలించిన కలెక్టర్.. సుమారు రూ.3 లక్షల విలువైన అనాలసిస్ యంత్రం ఏడాదిగా పనిచేయడం లేదని తెలుసుకుని ఆగ్రహం వ్యక్తం చేశారు. "మీ ఇంట్లో ఏదైనా పరికరం పనిచేయకపోతే ఇలాగే వదిలేస్తారా?" అని సిబ్బందిని ప్రశ్నించారు. జిల్లాలోని అన్ని ఆరోగ్య కేంద్రాల్లో పనిచేయని వైద్య పరికరాలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేయించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం గండుగులపల్లి మోడల్ సోలార్ గ్రామంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. గ్రామంలోని 424 మంది గృహజ్యోతి లబ్ధిదారుల్లో స్లాబ్ ఉన్న 250 ఇళ్లకు సోలార్ యూనిట్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా, ఇప్పటివరకు 242 ఇళ్లలో పనులు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. మిగిలిన ఇళ్లలో పనులను వేగవంతం చేసి గ్రామాన్ని ఆదర్శ మోడల్ సోలార్ గ్రామంగా అభివృద్ధి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.మందలపల్లి గురుకుల పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్.. డిజిటల్ క్లాస్‌రూమ్, పాఠశాల పరిసరాల్లో అపరిశుభ్రతపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డైనింగ్ హాల్, కిచెన్‌ను పరిశీలించి విద్యార్థులతో భోజన నాణ్యత, మెనూ అమలుపై మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం అందకపోవడం, డస్ట్‌బిన్ సక్రమంగా నిర్వహించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.పాఠశాల నిర్వహణ, పరిశుభ్రత, మెనూ అమలులో నిర్లక్ష్యంపై ప్రిన్సిపాల్, వార్డెన్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. విద్యార్థుల ఆరోగ్యం, భద్రత, సంక్షేమం విషయంలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని హెచ్చరించారు. పాఠశాలలో అవసరమైన విద్యుత్ సదుపాయాల కోసం ప్రతిపాదనలు వెంటనే సమర్పించాలని సూచించారు.కలెక్టర్ వెంట శిక్షణ డిప్యూటీ కలెక్టర్, దమ్మపేట తహసీల్దార్ మురళి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భారతరత్న మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ గారి జయంతి వేడుకలు



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి మండలం ప్రతినిధి:బుగ్గ సుధీర్ కుమార్, ఆగస్టు 20 (ఆర్టిఐ ఎక్స్ ప్రెస్ న్యూస్)భారతరత్న, మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోచంపల్లి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రవాణా శాఖ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గారు పాల్గొని రాజీవ్ గాంధీ గారి చిత్రపటానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు, వివిధ గ్రామాల సర్పంచులు, మాజీ మండల అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన కాంగ్రెస్ కుటుంబ సభ్యులందరికీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు మరియు యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇబ్రహీంపట్నం మండలంలో సన్న రకాల వరి సాగు రైతులు ప్రభుత్వం నిర్దేశించిన7సన్నరకాల వివరాలు నమోదు చేసుకోవాలి

ఇబ్రహీంపట్నం ఆగస్టు 20జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వివరాలు ఇలాఉన్నాయి ఇబ్రహీంపట్నం మండలంలోని తెలంగాణ ప్రభుత్వం నిర్దేశించిన ఏడు సన్న రకాలలో సాగు చేసిన వివరలను తేది 10/09/2026లోగా రైతులు నమోదు చేసుకోవాలని ఇబ్రహీంపట్నం మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ తెలిపారు ప్రభుత్వం నిర్దేశించిన సన్న రకాలు తెలంగాణ సోనా (ఆర్ఎన్ఆర్ 15048) సాంబ మషూరి(బిపిటీ 5204) (కెఎంటీ1638)(హెచ్ఎంటీ సోనా) జైశ్రీరామ్ డబ్ల్యూ జిఎల్44 కెఎన్ఎం7715 విత్తనాలను డీలర్ల వద్ద కొనుగోలు చేసిన రైతులు మొబైల్ నెంబర్ లేదా పట్టదారు పాసుబుక్ నెంబర్ ద్వారా డీలర్ల వద్ద ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి నమోదు చేసుకున్న రైతులకు 500 బోనస్ అందజేయబడుతుంది సొంత విత్తనాలు లేదా ఇతర రైతుల నుంచి విత్తనాలు పొందిన వారు ఏఈఓ ద్వారా రైతు ధ్రువీకరణ పత్రం సమర్పించి నమోదు చేసుకోవాలని ఇబ్రహీంపట్నంమండల వ్యవసాయ అధికారి రాజ్ కుమార్ రైతులకు సూచించారు

## రూపా రెడ్డి హత్యను ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలతో నిరసన





మంథని, ఆగస్టు 20: నల్గొండ జిల్లా ప్రిన్సిపాల్ రూపా రెడ్డి దారుణ హత్యను తీవ్రంగా ఖండిస్తూ పెద్దపల్లి జిల్లా మంథని మండలం స్వర్ణపల్లి గ్రామంలోని శాంతినికేతన్ విద్యాలయంలో గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. విద్యాలయ కరస్పాండెంట్ కోరవేన రాజకుమార్ ఆధ్వర్యంలో అధ్యాపక బృందం, విద్యార్థులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రూపా రెడ్డి హత్య ఘటనపై తీవ్ర ఆవేదన, విచారం వ్యక్తం చేశారు. విద్యా రంగంలో బాధ్యతాయుతమైన పదవిలో కొనసాగుతున్న రూపా రెడ్డి దారుణ హత్యకు గురికావడం బాధాకరమని పేర్కొన్నారు. మహిళలు, విద్యా సంస్థల్లో పనిచేస్తున్న సిబ్బంది భద్రతకు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు రూపా రెడ్డి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాద సమయంలో వారికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు.

## ఎస్ఐ-- కానిస్టేబుల్ ఉద్యోగాలకు ఉచిత శిక్షణ.

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్.

- ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు హైదరాబాద్‌కు చెందిన నిపుణులైన ఫ్యాకల్టీ ద్వారా ప్రత్యేక శిక్షణ.




మంచిర్యాల జిల్లా ప్రతినిధి :- ఆగష్టు 20 రామగుండం పోలీస్ కమిషనర్, మంచిర్యాల జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లాలోని నిరుద్యోగ అభ్యర్థులకు ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగాల కోసం అందిస్తున్న ఉచిత శిక్షణను అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్ లో డిసిపి ఎ.భాస్కర్, మంచిర్యాల ఏసిపి ప్రకాష్, బెల్లంపల్లి ఆర్.ఐ. సంపత్ లతో కలిసి ఉచిత శిక్షణ సంబంధిత గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న అర్హులైన అభ్యర్థులకు శిక్షణ అందించడం జరుగుతుందని, 90 రోజుల పాటు నిర్వహించే ఈ ఉచిత శిక్షణలో అభ్యర్థులకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందించడంతో పాటు, ప్రిలిమ్స్, మెయిన్స్ పరీక్షలకు హైదరాబాద్‌కు చెందిన నిపుణులైన ఫ్యాకల్టీ ద్వారా ప్రత్యేక శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. ఎస్ఐ-- కానిస్టేబుల్ ఎంపిక ప్రక్రియలో కీలకమైన ఈవెంట్స్‌కు సంబంధించి పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేక శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. అర్థమెటిక్ ,రీజనింగ్ సబ్జెక్టు కొరకు వరంగల్ లోని లెజెండ్ ఇన్స్టిట్యూట్ నుండి ఎం.రాధాకృష్ణ, కాకినాడలోని శ్యామ్ ఇన్స్టిట్యూట్ నుండి యాకయ్య, కరీంనగర్ లోని కెఎన్ఆర్ ఇన్స్టిట్యూట్ నుండి గోపి, హైదరాబాద్ లోని యూనిక్ ఇన్స్టిట్యూట్ నుండి జి. రమేష్, బిఐపి ఇన్స్టిట్యూట్ నుండి నాగరాజు, జనరల్ స్టడీస్ ఓ కరెంట్ అఫైర్స్ సబ్జెక్టు కొరకు ఆర్ సి. రెడ్డి ఇన్స్టిట్యూట్ నుండి సైదులు, తెలంగాణ హిస్టరీ సబ్జెక్టు కొరకు జయశంకర్ ఇన్స్టిట్యూట్ నుండి రవీందర్, జియోగ్రఫీ సబ్జెక్టు కొరకు హైదరాబాద్ లోని యూనిక్ ఇన్స్టిట్యూట్ నుండి వెంకట్ రెడ్డి, పాలిటి సబ్జెక్టు కొరకు హైదరాబాద్ లోని శ్రీ ఫైన్ ఇన్స్టిట్యూట్ నుండి శ్రీనివాస్, ఫిజిక్స్, కెమిస్ట్రీ సబ్జెక్టుల కొరకు హైదరాబాద్ లోని హెచ్ఐపి ఇన్స్టిట్యూట్ నుండి రాజు లను ఫ్యాకల్టీగా నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ నుండి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ఈ నెల 31వ తేదీన తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. 8712538278, 9490906773 నెంబర్ల ద్వారా అభ్యర్థులు తమ వివరాలు నమోదు చేసుకోవచ్చని, వాట్సాప్ ద్వారా సైతం వివరాల నమోదు జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పోలీస్ ఉద్యోగాల సాధనకు కృషి చేయాలని తెలిపారు.

# జర్నలిస్టు రవితేజపై దాడిని ఖండించిన కీర్తి రెడ్డి,గారు సత్యపాల్ రెడ్డి

దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

బిజెపి రాష్ట్ర నాయకురాలు చందుపట్ల కీర్తి రెడ్డి



భూపాలపల్లి నియోజకవర్గ ప్రతినిధి ఆగస్టు20జయశంకర్ భూపాలపల్లి: చిట్యాల మండలానికి చెందిన జర్నలిస్టు రవితేజపై జరిగిన దాడిని బీజేపీ రాష్ట్ర నాయకులు డా. చందుపట్ల కీర్తి రెడ్డి, చందుపట్ల సత్యపాల్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. భూపాలపల్లి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రవితేజను పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులపై దాడులకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. వార్తా కథనాలపై అభ్యంతరాలు ఉంటే చట్టపరమైన మార్గాలను ఆశ్రయించాలి కానీ, జర్నలిస్టులను భయపెట్టడం, బెదిరించడం, దాడులకు పాల్పడటం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు.రవితేజపై దాడికి పాల్పడిన వారిని వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని, ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసులను డిమాండ్ చేశారు. బాధిత జర్నలిస్టుకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు, ఆయనకు పూర్తి రక్షణ కల్పించాలని కోరారు.జర్నలిస్టుల స్వేచ్ఛను అణచివేసే ప్రయత్నాలను బీజేపీ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించదని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులకు బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని, దాడికి పాల్పడిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుని బాధితుడికి న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దొంగల రాజేందర్, అర్బన్ అధ్యక్షులు గీస సంపత్, నాయకులు తిరుపతి, రవికుమార్, హరీష్, కొమురయ్య, సోషల్ మీడియా కన్వీనర్ రాకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం మండలం లోని ఎఫ్ఎల్ఎన్ కాంపోనెంట్ పాఠశాలలను సందర్శించిన మండల విద్యాధికారి



ఇబ్రహీంపట్నం ఆగస్టు21(ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్) జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వివరాలు ఇలా ఉన్నాయి ఇబ్రహీంపట్నం మండలంలోని ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లీటరసీ అండ్ న్యూమరసీ) కాంపోనెంట్ పాఠశాలలైన ఫకీర్ కొండాపూర్ ప్రైమరీ స్కూల్ మరియు తిమ్మాపూర్ ప్రైమరీ స్కూల్లను ఈరోజు మండల విద్యాధికారి బండారిమధు సందర్శించారు ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న బోధనాభ్యన పప్రక్రియలను పరిశీలించారు విద్యార్థుల అభ్యాసనా సామర్థ్యాలను మెరుగుపరిచే విధంగా భోధనను కొనసాగించాలని ఉపాధ్యాయులకు తగిన సూచనలు సలహాలు అందించారు అనంతరం పాఠశాలల్లోని పూర్వ ప్రాథమిక విభాగాన్ని సందర్శించి ప్రభుత్వం తరపున చేసిన బోధన అభ్యాసనా సామాగ్రిని పరిశీలించారు ఈ సందర్భంగా మండల ఎంఈఓ బండారి మధు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలో తమ పిల్లలను చేర్పించి అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఒకప్రకటనలో తెలిపారు

## స్పార్క్ క్లబ్ ద్వారా సైబర్ మోసాల పట్ల విద్యార్థులకు అవగాహన. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గం ఆగష్టు 20 ప్రతినిధికొత్తగూడెం : ఎంహెచ్ఏ పోర్టల్స్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్ అధికారులను, సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్.స్పార్క్ క్లబ్ ద్వారా సైబర్ మోసాల పట్ల విద్యార్థులకు అవగాహన.మినిస్ట్రీ ఆఫ్ హోమ్ అఫైర్స్ ఆధ్వర్యంలోని ఎంఆర్ఎమ్, జిఆర్ఎమ్, సమన్వయ, సహయోగ్ వంటి ఆధునిక పోర్టల్స్‌ను సమర్థవంతంగా వినియోగిస్తూ ఉత్తమ పనితీరు కనబరిచిన తెలంగాణ పోలీస్ యూనిట్లలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు రాష్ట్ర స్థాయిలో గుర్తింపు లభించింది. ఎంహెచ్ఏ పోర్టల్స్‌లో నమోదైన పనితీరు ఆధారంగా ప్రకటించిన ఉత్తమ ప్రదర్శన జాబితాలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమన్వయ కేటగిరీలో మొదటి స్థానాన్ని సాధించింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఉత్తమ ప్రతిభ కనబరిచిన సైబర్ క్రైమ్ అధికారులు, సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. సైబర్ నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ బాధితులకు వేగవంతమైన సేవలు అందించాలని సూచించారు.సైబర్ నేరాలపై యువతలో అవగాహన పెంపొందించేందుకు జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో స్పార్క్ క్లబ్ ద్వారా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ప్రియదర్శిని డిగ్రీ కళాశాల మరియు గవర్నమెంట్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు శిక్షణ ఇచ్చి వారి ద్వారా సైబర్ క్రైమ్, ఆన్‌లైన్ మోసాలు, ఫేక్ లింకులు, ఓటిపి మోసాలు, సోషల్ మీడియా మోసాలు, డిజిటల్ అరెస్టులు తదితర సైబర్ నేరాలపై కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ మోసాల పట్ల



అవగాహన కల్పిస్తున్నందుకు గాను విద్యార్థులను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు. సైబర్ నేరాల నియంత్రణలో పోలీసుల చర్యలతో పాటు ముఖ్యంగా యువతలో అవగాహన ఎంతో కీలకమని విద్యార్థులు సైబర్ అవగాహన కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని, తమ కుటుంబ సభ్యులు, స్నేహితులకు కూడా సైబర్ భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు.ఎంహెచ్ఏ పోర్టల్స్‌లో జిల్లాకు లభించిన ఈ గుర్తింపు పోలీసు అధికారులు, సైబర్ క్రైమ్ సిబ్బంది సమిష్టి కృషికి నిదర్శనమని పేర్కొంటూ, ఇదే స్ఫూర్తితో సైబర్ నేరాల నియంత్రణకు మరింత సమర్థవంతంగా పనిచేయాలని అధికారులను, సిబ్బందిని అభినందించారు.ఈ కార్యక్రమంలో సైబర్ సెల్ సీఐ జితేందర్, ఎస్సై జుబేదా బేగం, సైబర్ సెల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రత్యేక సాంద్ర పునర్విమర్శ ప్రక్రి యను పారదర్శకంగా నిర్వహిం చాలి.




నారాయణపేట జిల్లా ప్రతినిధి 2 0 వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెట రీ,ఎన్నికల పరిశీలకులు సురేంద్ర మోహన్ గురువారం నారాయణ పేట జిల్లా లో పర్యటించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంక, అదనపు కలెక్టర్ (రెవె న్యూ) శ్రీను, ఆర్డీఓ రమేష్, జిల్లా కు



చెందిన ఏఈఆర్ఓ లు, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సమావేశం లో ప్రత్యేక సాంద్ర పునర్విమర్శ (సర్) కార్యక్రమం పురోగతిని ఎన్నికల పరిశీలకులు సమీక్షించారు. అనంతరం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల తో ఆయన సమావేశమై, ఎస్ఐఆర్ ప్రక్రియలో జరుగుతున్న పురోగ తి, వారు ఎదుర్కొంటున్న సమ స్యలు, ఇబ్బందులను అడిగి తె లుసుకున్నారు.ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అను గుణంగా ఎస్ఐఆర్ ప్ర క్రియను సమర్థవం తంగా, పారదర్శకంగా, నిష్పక్షపా తంగా నిర్వహించేలా సంబంధిత అధికారులకు,ఏ ఈ ఆర్ ఓల కు, రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎన్నికల పరిశీలకులు అవసరమై న సూచనలు,మార్గదర్శకాలు జా రీ చేశారు. ఈ సమావేశంలో రా జకీయ పార్టీల ప్రతినిధులు సుద ర్శన్ రెడ్డి, మహ్మద్ సలీం,రాఘవ చౌదరి, రాములు,వెంకట్రామ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కెంచి నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 23న అర్ధరాత్రి నుండి ఆ టో రవాణా బంద్ విజయవంతం చేయాలి.

ఆర్.డి.ఓ. మున్ని మేడంకి సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది.




నారాయణపేట జిల్లా ప్రతినిధి 2 0 ఆటో, రవాణా బంద్ విజయవం తం చేయాలని నారాయణ పేట జిల్లా కేంద్రంలో ఆర్టీవో మున్ని కి సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి టి. యు.సి. ఐ. జిల్లా కార్యదర్శి బో యిన్ పల్లి రాము, తెలంగాణ ప్ర గతిశీల ఆటో అండ్ మోటార్ వ ర్కర్స్ యూనియన్( టి యు సి ఐ)జిల్లా కార్యదర్శి బి నరసింహ మాట్లాడుతూ.....రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హా మీ ఆటో కార్మికుల కు నెలకు ? 12,000 రూపాయలు అమలు చేయాలని,ఆటో మోటార్ వర్క ర్స్ కు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని,ఆటో కార్మికులకు ప్ర మాదం అన్నానికి5 లక్షల నుండి 10 లక్షలకు పెంచాలి. ఆర్టీసీ సం స్థ ద్వారా ఆటోలను నడిపిస్తామ ని, బస్సు టికెట్ బుక్ చేసినప్పు డే ఆటో టికెట్ కూడా బుక్ చేసు కోవచ్చని ప్రకటించడం జరిగింది. ఇది ఆటో కార్మికుల పొట్టకొట్టే చ ర్య, ఇప్పటికే మహిళల కు ఫ్రీ బ స్సు పెట్టినప్పటి నుండి మహిళా ప్రయాణికులు ఆటోలలో ప్రయా ణించడం తగ్గింది. దీంతో తీవ్రమై న ఆర్థిక భారంతో ఆటో కార్మికు లు తమ జీవితాలను గడుపుతు న్నారు. ఆటో కార్మికులకు ఆర్థిక సహాయం చేయాలి. రాష్ట్ర ప్రభు త్వం ఆర్టీసీ సంస్థ తో ఎలక్ట్రికల్ వెహికల్ సంస్థ దగ్గర తీసుకునేట టువంటి ఒప్పందం రద్దు చేసుకో వాలి. ఇప్పటికే ఆటోలునడిపిస్తు న్నటువంటి ఆటోడ్రైవర్లకే ఆ అ వకాశం కల్పించాలి. ఆటో డ్రైవ ర్లకు ప్రత్యామ్నాయ ఉపాధి కింద రాష్ట్ర ప్రభుత్వం ఉపాధిచూయిం చాలి. ఏ సంస్థలకు కాంట్రాక్టు అ ప్ప గించకుండా ఆటో డ్రైవర్లని భాగ స్వాములు చేసి ఉపాధి క ల్పించాలి. రోడ్డు మీద ఆటో లు నడుపుతున్న ప్రతి ఆటో కార్మికు నికి రాష్ట్ర ప్రభుత్వం ఎలక్ట్రికల్ వెహికల్ ఆటో లను మంజూరు చేయాలి. మీరు చేపట్టే రాష్ట్ర ప్ర భుత్వ కార్యక్రమంలో ఆటో కార్మి కుల్ని భాగస్వాములు చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో టి యు సి ఐ సహాయ కార్య దర్శి ఏజీ భుట్టో, తెలంగాణ ప్రగ తిశీల ఆటో మోటార్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అబ్దుల్లా, జిల్లా సహా కార్యదర్శి సలీ జిల్లా నాయకులు కార్మిక సం ఘం జిల్లా నాయకులు చెన్నారా యుడు ఆటో కార్మిక సంఘం నా యకులు పాల్గొన్నారు.

## ఎన్నో ఏళ్ల కళ ఎమ్మెల్యే అమిలినేని చొరవతో నేడు సాకారం



కళ్యణదుర్గం గోవిందు ఆగస్టు 20అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం మండలం దురదకుంట గ్రామం నుంచి పాలవాయి గ్రామం వైపు ఎన్నో ఏళ్లుగా గుంతలమయమైన రహదారికి ఎట్టకేలకు ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ప్రత్యేక చొరవ కారణంగా నేడు తారు రోడ్డు కల సాకారమైంది..డీఎమ్ ఎఫ్ నిధులు 1,00,00,000 కోటి రూపాయలతో గ్రామం నుంచి పాలవాయి వైపు జిల్లా పరిషత్ హై స్కూల్ అవతలి వరకు 1.5 కిలోమీటర్లు తారు రోడ్డు నిర్మాణం పూర్తయింది.దీంతో గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.

## నీటి సమస్య తెలిసినా ప్రత్యామ్నాయ చర్యలు శూన్యం

నిల్వ నీటిలోనే భక్తుల స్నానాలు.. నుంచి నీరు రాక ఇబ్బందులు



కౌతాళం ఆగస్టు 20 ఉరుకుంద శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి వచ్చే భక్తులకు స్నానాల కోసం ఏర్పాటు చేసిన నీటిలో గత కొన్ని రోజులుగా నీరు నిల్వ ఉండటంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రవాహం లేకుండా నిల్వ ఉన్న నీటిలోనే భక్తులు స్నానాలు చేస్తున్న దృశ్యాలు ఆందోళన కలిగిస్తున్నాయి.దేవస్థానంలో ముందస్తుగా నిర్వహించిన అధికారుల సమావేశాల్లోనే నీటి సమస్యపై చర్చ జరిగినప్పటికీ, సమస్యను ముందుగానే గుర్తించిన అధికారులు భక్తులకు ప్రత్యామ్నాయంగా స్వచ్ఛమైన నీటిని అందించే ఏర్పాట్లు చేయకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం కొందరు కమిటీ సభ్యులు నీటి కోసం ప్రయత్నాలు చేస్తున్నామని చెబుతున్నప్పటికీ, సమస్య తెలిసినప్పుడే ముందస్తు చర్యలు ఎందుకు తీసుకోలేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి.పై నుంచి నీరు రాలేదు.. కామవరం వద్ద నిల్వ ఉన్న నీటిని వదిలాం నీటి సరఫరా పరిస్థితిపై ఇగాజ అధికారులను ఫోన్ ద్వారా సంప్రదించగా, కామవరం సమీపంలో నిల్వ ఉన్న నీటిని వదిలామని, అయితే పై ప్రాంతం నుంచి నీరు రాలేదని అధికారులు వెల్లడించినట్లు సమాచారం. దీంతో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడినట్లు తెలుస్తోంది.అయితే నీటి సరఫరాలో సమస్య ఉంటుందని ముందుగానే తెలిసినప్పటికీ దేవస్థానం సిబ్బంది భక్తుల కోసం ప్రత్యామ్నాయ నీటి వసతి ఎందుకు ఏర్పాటు చేయలేదనే అంశం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.భక్తుల ఆరోగ్యంపై అధికారులు దృష్టి పెట్టాలిచాలా సేపు నిల్వ ఉన్న నీటిలో భక్తులు స్నానాలు చేయడం వల్ల నీటి నాణ్యతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. నీటిని పరీక్షించకుండా వినియోగించడం వల్ల చర్మ సంబంధిత సమస్యలు, ఇతర ఆరోగ్య ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని భక్తులు ఆందోళన చెందుతున్నారు.శ్రావణ మాస ఉత్సవాల సమయంలో భక్తుల రద్దీ అధికంగా ఉన్న నేపథ్యంలో నీటి సరఫరా వంటి ప్రాథమిక సౌకర్యాల్లో ముందస్తు ప్రణాళిక అవసరం. నీటి సమస్యపై సమావేశాల్లోనే చర్చించినా, భక్తులు ఇబ్బంది పడే పరిస్థితి వరకు ఎందుకు చర్యలు తీసుకోలేదనే దానిపై దేవస్థానం ఉన్నతాధికారులు సమీక్షించాల్సిన అవసరం ఉంది.భక్తులకు స్వచ్ఛమైన నీరు అందేలా తక్షణ ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడంతో పాటు, స్నానాల కోసం వినియోగిస్తున్న నీటిని పరీక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.


# గ్లామర్ లోకంలో డాక్టర్ శ్రీలీల!



తెలుగు నటి శ్రీలీల డ్యాన్సలు, నటనతోనే కాదు. చదువు పట్ల తనకున్నఅంకితభావంతోనూ అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. ఒకవైపు స్టార్ హీరోలతో వరుస సినిమాలు చేస్తూ బిజీగా ఉంటూనే మరోవైపు ఎంబీబీఎస్ కోర్సును విజయవంతంగా పూర్తి చేయడం హీరోయిన్లలో అరుదైన విషయం. నటిగా కొనసాగుతూ డాక్టర్ర లాంటి పెద్ద చదువును పూర్తి చేయడం అంటే ఆషామాషీ కాదు. రెండు రంగాలపై ఎంతో ఫ్యాషన్ ఉంటే తప్ప సాధ్యం కాదు. మరి వీటిని శ్రీలీల ఎలా బ్యాలెన్స్ చేస్తుంది? అంటే సినిమా షూటింగులు - మెడికల్ చదువులను మేనేజ్ చేయడం ఎలా సాధ్యమని అడిగితే ఆసక్తికర సమాధానం చెప్పింది. దీనికి అచంచలమైన సంకల్పం ఓపిక ఎంతో అవసరం. ఒక్కోసారి పరిస్థితులు క్లిష్టంగా మారతాయి. ఏమీ అర్థం కానట్టు అనిపిస్తుంది. అలాంటప్పుడు సహనంతో నిరణజ్ఞాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఎంత ఇష్టమున్నా? ఒకేసారి రెండింటిలో కొనసాగి ఇబ్బంది పడటం అవసరమా? అనిపిస్తుంది. కానీ మనసు ప్రశాంతంగా ఉంచుకుని నిర్ణయాలు తీసుకుంటే ఏదైనా సాధించొచ్చు అంటుంది. వైద్య వృత్తిపై ఉన్న ఇష్టం, ఆ సబ్జెక్టుపై ఉన్న మక్కువ తనను ముందుకు నడిపించాయంది. పని ఒత్తిడిలో కూడా మనసును ఒక విషయం నుండి మరొక విషయానికి మార్చుకోగలగడం తన విజయ రహస్యంగా తెలిపింది. శ్రీలీల మామ్ కు, తాతయ్యకు ఇచ్చిన మాట కోసం ఎంబీబీఎస్ పూర్తి చేయడానికి ఎంతో శ్రమించింది. షూటింగ్ బ్రేక్స్‌లో కారవాన్‌లో కూర్చుని చదువుకునేది. సెట్స్‌లో ఉన్నప్పుడు కూడా మెడికల్ పుస్తకాలను వెంట ఉంచుకోవడం అలవాటుగా మార్చుకుంది. ముంబైలోని డి.వై. పాటిల్ యూనివర్సిటీ నుండి ఇటీవల పట్టా పొందిన సమయంలో ఆమె కన్నీళ్లు పెట్టుకున్నారంటే? ఆ డిగ్రీ వెనుక ఎంతటి కష్టం ఉందో అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా తన తల్లి స్పెషలైజేషన్ అయిన గైనకాలజీలో ఆమె మంచి మార్కులు సాధించడం విశేషం. శ్రీలీల తల్లి స్వర్ణలత వృత్తిరీత్యా గైనకాలజిస్ట్. తల్లిని చూస్తూ పెరగడం వల్లే తనకు కూడా వైద్య వృత్తిపై గౌరవం ఏర్పడిందని శ్రీలీల చెబుతుంది. స్టార్ హీరోయిన్‌గా ఎంత బిజీగా ఉన్నా? తన ప్రాథమిక బాధ్యత చదువేనని ఆమె ఎప్పుడూ నమ్ముతుంది. సినిమా సెట్స్‌లో లైట్ల వెలుతురులో గడుపుతూనే, రాత్రిపూట దీపం వెలుగులో మెడికల్ టెక్ట్స్ బుక్స్‌తో కుస్తీ పట్టడం ఆమె దైనందిన జీవితంలో భాగమైపోయింది. ఒకే సమయంలో రెండు విభిన్నమైన కష్టతరమైన రంగాల్లో రాణించడం అనేది నేటి యువతకు ఒక గొప్ప స్ఫూర్తి. నటనపై ఫ్యాషన్ ఉన్నా? విద్యను నిర్లక్ష్యం చేయకుండా రెండు లక్ష్యాలను చేరుకోవచ్చని శ్రీలీల నిరూపించింది. కష్టపడితే సాధించలేనిది ఏదీ లేదని ఆమె ప్రస్థానం చూస్తే అర్థమవుతుంది. గ్లామర్ రంగంలో ఉన్నవారికి చదువు అబ్బదు అనే పాతకాలపు ఆలోచనలను శ్రీలీల పటాపంచలు చేసింది. కేవలం అందం మాత్రమే కాదు. మెదడుకు కూడా పదును పెట్టాలని నిరూపించింది. రోగులకు సేవ చేస్తూనే, మరోవైపు ప్రేక్షకులను అలరించనుంది.

# బన్నీ ఫ్యాన్స్‌కు టెస్ట్ టైమ్.. రాకా కోసం ఇంకా ఎంత వెయిట్?

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, స్టార్ డైరెక్టర్ అట్లీ కాంబినేషన్ లో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ రాకా చుట్టూ తాజా బజ్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. మొదట 2027 ఏప్రిల్‌లో రిలీజ్ కావాల్సిన ఈ సినిమా, ఇప్పుడు ఆ టైమ్‌లైన్‌ను మిస్ అయ్యే అవకాశాలున్నాయని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం, ఈ సినిమా రిలీజ్ డిసెంబర్ 2027 లేదా సంక్రాంతి 2028కు షిఫ్ట్ అయ్యే ఛాన్స్ ఉందని టాక్ వినిపిస్తోంది. భారీ అంచనాల మధ్య వస్తున్న ఈ ప్రాజెక్ట్‌పై రిలీజ్ వాయిదా వార్తలు ఫ్యాన్స్‌లో ఆసక్తితో పాటు కొంత ఆందోళనను కూడా పెంచుతున్నాయ్ 2027 ఏప్రిల్ వరకు రాకా షెడ్యూల్స్ ఈ ఊహాగానాలకు కారణంగా మారింది ముంబై షూటింగ్ నుంచి బయటకు వచ్చిన ఓ చిన్న క్లూ. చిత్ర యూనిట్ ఉపయోగిస్తున్న ఐడెంటిటీ ట్యాగ్‌పై ఉన్న వివరాల ప్రకారం, షూటింగ్ షెడ్యూల్ ఏప్రిల్ 2027 వరకూ కొనసాగవచ్చని సంకేతాలు కనిపించాయి. సాధారణంగా పెద్ద సినిమాలకు లాంగ్ షెడ్యూల్స్ ఉండటం కొత్త విషయం కాదు. కానీ రాకా విషయంలో ఈ స్థాయి లాంగ్ షూటింగ్ ఎందుకు అవసరమైంది అన్న ప్రశ్న ఇప్పుడు ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. డైరెక్టర్ అట్లీ తన స్టైల్‌కు తగ్గట్టుగా ప్రతి సీన్‌ను గ్రాండియర్‌గా ప్లాన్ చేస్తున్నారనే టాక్ ఉంది. రాకా హాలీవుడ్ టెక్నీషియన్స్ కూడా ఇక ఈ ఆలస్యానికి మరో కీలక కారణంగా చెప్పబడుతున్నది భారీ పోస్ట్ ప్రొడక్షన్ వర్క్. ఈ సినిమా కోసం హాలీవుడ్‌కు చెందిన పలువురు టెక్నీషియన్స్ కూడా వర్క్ చేస్తున్నారు. ముఖ్యంగా విజువల్ ఎఫెక్ట్స్‌పై ఎక్కువ ఫోకస్ పెట్టిన ఈ సినిమా, పోస్ట్ ప్రొడక్షన్‌కే ఎనిమిది నెలల కంటే ఎక్కువ సమయం తీసుకునే అవకాశం ఉందని ట్రేడ్ అంచనాలు చెబుతున్నాయి. ఇదే నిజమైతే, రాకా విజువల్ పరంగా కొత్త బెంచ్‌మార్క్ సెట్ చేసే అవకాశం ఉందని భావిస్తున్నారు. ఫ్యాన్స్ మిక్స్డ్ రియాక్షన్స్ అయితే ఈ భారీ స్కేల్ ఒకవైపు హైప్‌ను పెంచుతుండగా, మరోవైపు వెయిటింగ్ టైమ్ కూడా పెరుగుతోంది. కాగా ఈ విషయంలో సోషల్ మీడియాలో ఫ్యాన్స్ రియాక్షన్ మిక్స్డ్‌గా ఉంది. మంచి క్వాలిటీ కోసం ఎంతైనా వెయిట్ చేస్తామని ఓ వర్గం చెబుతుండగా, ఇంకా ఎంత కాలం వెయిట్ చేయాలంటూ మరొక వర్గం ప్రశ్నిస్తోంది. అల్లు అర్జున్ ఫ్యాన్‌బేస్‌లో మాత్రం ఈ ప్రాజెక్ట్‌పై రోజురోజుకూ ఆసక్తి పెరుగుతూనే ఉంది. పాన్ ఇండియా స్థాయిలో తెరకెక్కుతున్న రాకా గ్లోబల్ మార్కెట్‌ను టార్గెట్ చేస్తోందని స్పష్టమవుతోంది. అందుకే మేకర్స్ రిలీజ్ టైమింగ్ విషయంలో కూడా జాగ్రత్తగా ప్లాన్ చేస్తున్నట్టు తెలుస్తోంది. సంక్రాంతి 2028 సీజన్‌ను టార్గెట్ చేస్తే, భారీ బాక్సాఫీస్ రన్ సాధించే అవకాశం ఉంటుందని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. అదే సమయంలో, ఇతర స్టార్ సినిమాలతో క్లాష్ ఎలా ఉంటుందన్నది కూడా ఆసక్తికర అంశంగా మారింది. మొత్తానికి, భారీ అంచనాలు, విస్తృతమైన నిర్మాణ ప్రక్రియ, హాలీవుడ్ స్థాయి టెక్నికల్ వర్క్ అన్నీ కలిపి రాకాను ఒక లాంగ్ గెస్టేషన్ ప్రాజెక్ట్‌గా మార్చుతున్నాయి.






# త్రిష కృష్ణన్ 100 కోట్ల సామ్రాజ్యం 25 ఏళ్ల సినీ ప్రస్థానంలో అరుదైన మైలురాయి!



దక్షిణాది సినీ పరిశ్రమలో -ఎవర్ గ్రీన్ క్వీన్-గా వెలుగొందుతున్న త్రిష కృష్ణన్ తన 25 ఏళ్ల సుదీర్ఘ కెరీర్‌లో కేవలం నటిగానే కాకుండా ఒక బ్రాండ్‌గా ఎదిగారు. ప్రస్తుతం త్రిష నికర ఆస్తి విలువ సుమారు 100 కోట్ల రూపాయలకు చేరుకోవడం సినీ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. 1999లో -జోడి- చిత్రంతో సహాయ నటిగా ప్రయాణం మొదలుపెట్టిన త్రిష.. నేటికీ అగ్ర కథానాయికగా కొనసాగుతూ తనకంటూ ఒక ప్రత్యేక సామ్రాజ్యాన్ని నిర్మించుకున్నారు. ఒక నటిగా ఇన్ని దశాబ్దాల పాటు తన క్రేజ్‌ను కాపాడుకుంటూ ఆర్థికంగా ఇంతటి ఉన్నత స్థితికి చేరుకోవడం ఆమె పట్టుదలకు నిదర్శనం.

త్రిష ఆదాయ వనరులను పరిశీలిస్తే.. ఒక్కో సినిమాకు సుమారు 3 కోట్ల రూపాయల వరకు పారితోషికం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. -పొన్నియిన్ సెల్వన్- వంటి భారీ విజయాల తర్వాత డిమాండ్ మరింత పెరిగింది. సినిమాలతో పాటు కార్పొరేట్ సంస్థల ప్రకటనల ద్వారా కూడా ఆమె భారీగానే ఆర్జిస్తున్నారు. సుమారు రెండు దశాబ్దాలకు పైగా టాప్ బ్రాండ్లకు అంబాసిడర్‌గా వ్యవహరిస్తూ.. స్థిరమైన ఆదాయాన్ని గడించారు. ఈ సంపాదనను తెలివిగా వివిధ రంగాల్లో పెట్టుబడిగా మలిచారు. త్రిష ఆస్తిపాస్తుల్లో ప్రధానమైనవి హైదరాబాద్ - చెన్నైలలోని విలాసవంతమైన నివాసాలు. ముఖ్యంగా చెన్నైలోని ఆమె సొంత ఇల్లు అత్యంత ఖరీదైన ఇంటీరియర్స్‌తో సకల సౌకర్యాలతో కూడి ఉంది. దీని విలువ దాదాపు 10 కోట్ల రూపాయలకు పైగానే ఉంటుందని అంచనా. ఇవే కాకుండా.. రియల్ ఎస్టేట్ రంగంలో కూడా భారీగా పెట్టుబడులు ఉన్నాయి. పలు నగరాల్లో విలువైన భూములు - వాణిజ్య సముదాయాల్లో భాగస్వామ్యం ఉండటం త్రిష ఆర్థిక భవిష్యత్తుకు మరింత భరోసాగా నిలిచాయి. విలాసవంతమైన జీవనశైలికి మారుపేరైన త్రిషకు లగ్జరీ కార్లంటే ఎంతో ఇష్టం. గ్యారేజీలో బిఎండబ్ల్యూ, మెర్సిడెస్ బెంజ్, రేంజ్ రోవర్ వంటి ఖరీదైన కార్లు ఉన్నాయి. కేవలం భౌతిక సంపాదనే కాకుండా..జంతు సంరక్షణ .. పలు సేవా కార్యక్రమాల కోసం తన సంపాదనలో కొంత భాగాన్ని వెచ్చిస్తూ సమాజం విషయంలో తన బాధ్యతను చాటుకుంటున్నారు. త్రిష లైఫ్ స్టైల్ నేటి తరం యువ నటీమణులకు ఒక రోల్ మోడల్‌గా నిలుస్తోంది. వృత్తిపరమైన ఒడిదుడుకులు ఎదురైనా.. వ్యక్తిగత జీవితంలో ఎన్ని విమర్శలు వచ్చినా కుంగిపోకుండా తన కెరీర్‌ను విజయవంతంగా మలుచుకున్న త్రిష ప్రయాణం స్ఫూర్తిదాయకం. 40 ఏళ్ల వయసులోనూ కుర్ర హీరోయిన్లకు పోటీనిస్తూ..మరోవైపు వంద కోట్ల ఆస్తిని కూడబెట్టడం చూస్తుటే.. త్రిష వృత్తి గతంగా చూపే అంకితభావానికి ప్రతిఫలం.





# వృషకర్మ రిలీజ్ డేట్.. నాగచైతన్య అప్డేట్!

అక్కినేని అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మిస్టికల్ థ్రిల్లర్ 'వృషకర్మ' నుంచి అదిరిపోయే అప్డేట్ వచ్చేసింది. 'విరూపాక్ష' డైరెక్టర్ కార్తీక్ దండు దర్శకత్వంలో చైతన్య చేస్తున్న ఈ సినిమా టీజర్‌తోనే అందరినీ ఆశ్చర్యపరిచింది. తాజాగా ఈ సినిమా షూటింగ్ ఎంతవరకు వచ్చింది? ఎప్పుడు విడుదల కాబోతోంది? అనే విషయాలపై చైతన్య స్వయంగా క్లారిటీ ఇచ్చారు. సినిమా బడ్జెట్ నుంచి విలన్ వరకు అన్నీ ఆసక్తికరంగా ఉన్న ఈ ప్రాజెక్ట్ గురించిన మరిన్ని విశేషాలు చూద్దాం..

షూటింగ్ క్లైమాక్స్‌కు - చైతన్య ఖుషి: నాగచైతన్య తన కెరీర్‌లో ముందెన్నడూ చేయని ఒక విభిన్నమైన రోల్‌లో ఈ సినిమాలో కనిపించబోతున్నారు. తాజాగా మీడియా ఇంటరాక్షన్‌లో చైతూ మాట్లాడుతూ, సినిమా షూటింగ్ ప్రస్తుతం చివరి దశకు చేరుకుందని వెల్లడించారు. ఇక ఇప్పటికే 85 శాతం చిత్రీకరణ పూర్తయిందని, కేవలం 15 శాతం పనులు మాత్రమే మిగిలి ఉన్నాయని తెలిపారు. మిగిలిన ఆ కొద్ది భాగాన్ని కూడా చకచకా పూర్తి చేసి, ఈ ఏడాది ద్వితీయార్థంలోనే సినిమాను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి చిత్ర బృందం ప్లాన్ చేస్తోంది. అవుట్‌పుట్ చూశాక చైతన్య ఎంతో కాన్ఫిడెంట్‌గా ఉండటం విశేషం. చైతూ కెరీర్‌లోనే భారీ బడ్జెట్: ఈ సినిమాను నిర్మాత బి.వి.ఎస్.ఎన్ ప్రసాద్ ఏకంగా 120 కోట్ల రూపాయల భారీ వ్యయంతో నిర్మిస్తున్నారు. నాగచైతన్య మార్కెట్ దృష్ట్యా ఇది చాలా పెద్ద రిస్క్ అయినప్పటికీ, కథ మీద ఉన్న నమ్మకంతో మేకర్స్ ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. ఇక ఈ ప్యాన్-ఇండియా చిత్రానికి సుకుమార్ రైటింగ్స్ కూడా సహకారం అందిస్తుండటం సినిమాపై క్రేజ్‌ను డబుల్ చేసింది. 'వృషకర్మ'లో విజువల్స్ మరియు మిస్టరీ ఎలిమెంట్స్ హాలీవుడ్ స్థాయిలో ఉంటాయని ఇండస్ట్రీ వర్గాలు గుసగుసలాడుతున్నాయి.

క్రేజీ కాస్టింగ్ - మీనాక్షి చౌదరి, స్పర్ష్ శ్రీవాస్తవ: సినిమాలో నాగచైతన్యకు జోడీగా టాలెంటెడ్ బ్యూటీ మీనాక్షి చౌదరి నటిస్తోంది. అయితే ఈ సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలవబోతున్నది ఎవరంటే లాపతా లేడీస్ చిత్రంతో దేశవ్యాప్తంగా గుర్తింపు పొందిన స్పర్ష్ శ్రీవాస్తవ. ఈ సినిమాలో ఆయన విలన్ ఒక పవర్‌ఫుల్ రోల్‌లో మెరవబోతున్నారు. హీరో, విలన్ మధ్య జరిగే మైండ్ గేమ్స్ మరియు యాక్షన్ సీక్వెన్స్‌లు ఆడియన్స్‌ను థ్రిల్ చేస్తాయని తెలుస్తోంది. అజనీష్ లోక్‌నాథ్ సంగీతం ఈ మిస్టికల్ అడ్వెంచర్‌కు ప్రాణం పోయనుంది.

అక్కినేని ఫ్యాన్స్‌కు పండగే:

చివరగా, 'వృషకర్మ' సినిమాతో నాగచైతన్య తన బాక్సాఫీస్ సత్తా చాటుతారని ఫ్యాన్స్ గట్టిగా నమ్ముతున్నారు. కార్తీక్ దండు 'విరూపాక్ష'తో ఎలాగైతే థ్రిల్ చేశారో, అంతకు మించి ఈ సినిమాలో మ్యాజిక్ ఉండబోతోందని సమాచారం. ఇక షూటింగ్ పూర్తయిన వెంటనే గ్రాండ్ లెవల్‌లో ప్రమోషన్స్ ప్రారంభించి, విడుదల తేదీని అధికారికంగా ప్రకటించనున్నారు. 120 కోట్ల భారీ బడ్జెట్, మిస్టికల్ కథాంశం వెరసి ఈ ఏడాది బాక్సాఫీస్ వద్ద చైతన్యకు ఒక సాలిడ్ హిట్ దక్కుతుందని ఆశిద్దాం.

# ఐదేళ్లుగా ఆ పని నేనే చేసుకుంటున్నాను.. ఒక్కసారి కూడా సెలూన్‌కు వెళ్లలేదు...







నటి శ్రుతి హాసన్ తన ఫ్యాషన్, జీవనశైలితో ఎప్పుడూ ప్రత్యేకంగా నిలుస్తారు. తాజాగా ఆమె తన జుట్టు సంరక్షణ గురించి ఒక ఆసక్తికరమైన విషయాన్ని బయటపెట్టి అందరినీ ఆశ్చర్యపరిచారు. గత ఐదేళ్లుగా తాను కనీసం హెయిర్ సెలూన్‌కు కూడా వెళ్లలేదని, తన జుట్టును తానే కత్తిరించుకోవడంతో పాటు అవసరమైన ట్రీట్‌మెంట్ కూడా ఇంట్లోనే చేసుకుంటానని వెల్లడించారు. ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో అభిమానులతో ముచ్చటించిన శ్రుతి, 'ఆస్క్ మీ ఎనీథింగ్' సెషన్‌లో ఒక అభిమాని అడిగిన ప్రశ్నకు ఈ సమాధానం ఇచ్చారు. మీ పొడవైన, నల్లని జుట్టు సౌందర్య రహస్యం ఏంటి? సెలూన్‌కు ఎంత తరచుగా వెళ్తారు? అని అడగ్గా, శ్రుతి ఏమాత్రం దాచుకోకుండా సమాధానమిచ్చారు. "నేను సెలూన్‌కు వెళ్లి దాదాపు ఐదేళ్లయింది. చివరిసారిగా 2017లో నా జుట్టుకు రంగు వేశాను. అప్పటి నుంచి ఇప్పటివరకు ఎలాంటి హెయిర్ కలర్ ఉపయోగించలేదు. నా జుట్టును నేనే కత్తిరించుకుంటాను, ట్రీట్‌మెంట్ కూడా నేనే చేసుకుంటాను" అని ఆమె స్పష్టం చేశారు. గ్లామర్ ప్రపంచంలో సెలబ్రిటీలు ఎప్పుడూ తమ బ్యూటీషియన్లు, హెయిర్ స్టైలిస్టులతో బిజీగా ఉంటారు. అలాంటిది 'సలార్' వంటి భారీ చిత్రాల్లో నటించిన శ్రుతి... ఏడేళ్లుగా హెయిర్ డైకి, ఐదేళ్లుగా సెలూన్‌కు దూరంగా ఉండటం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఆమె సమాధానం సోషల్ మీడియాలో వైరల్ అయింది. కొందరు అభిమానులు ఆమె నిజాయతీని మెచ్చుకోగా, మరికొందరు ఇంత బిజీగా ఉండి కూడా ప్రొఫెషనల్స్ సహాయం లేకుండా ఎలా మేనేజ్ చేస్తున్నారని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే, శ్రుతి నిర్ణయం వెనుక కేవలం సౌలభ్యం మాత్రమే కాదు, ఒక బలమైన ఫిలాసఫీ కూడా ఉంది. ఆమె ఎప్పటినుంచో స్వీయ సంరక్షణ, మానసిక ఆరోగ్యం గురించి మాట్లాడుతూ ఉంటారు. తన ఫ్యాషన్, సంగీతం, ఫిట్‌నెస్ ఇలా ప్రతి విషయంలోనూ ఇతరుల ఆమోదం కన్నా తన సహజత్వానికే ప్రాధాన్యం ఇస్తారు. రసాయనాలతో కూడిన ట్రీట్‌మెంట్లు, సెలూన్లకు దూరంగా ఉండటం కూడా ఆమె జీవనశైలిలో భాగమే. సెలబ్రిటీల బ్యూటీ రొటీన్లు చాలా ఖరీదైనవి, సామాన్యులకు అందుబాటులో ఉండవనే అభిప్రాయం ఉంది. కానీ, శ్రుతి హాసన్ ఐదేళ్లుగా సెలూన్‌కు వెళ్లకుండానే అందమైన జుట్టును కాపాడుకోవడం ద్వారా ఒక కొత్త సందేశాన్ని ఇచ్చారు. మంచి జుట్టు కోసం ఖరీదైన ఉత్పత్తులు, నిపుణుల బృందం అవసరం లేదని, క్రమశిక్షణతో కూడిన సంరక్షణ ఉంటే చాలని ఆమె నిరూపించారు. గతంలో కూడా అభిమానుల కోసం తాను ఇంట్లో తయారుచేసుకునే హెయిర్ ఆయిల్ రెసిపీని ఆమె పంచుకున్న విషయం తెలిసిందే.










# ఆర్థిక వృద్ధిలో రంగారెడ్డి జోరు..

# దేశంలోని కీలక ప్రాంతాల జాబితాలో చోటు

**వేగంగా ఎదుగుతున్న ప్రాంతాల్లో రంగారెడ్డికి చోటు**

**జైపూర్, నాసిక్, సూరత్‌తో పాటు రంగారెడ్డి ప్రస్తావన**

**దేశంలో ఆర్థికంగా కీలక మెట్రోగా పుణెకు అగ్రస్థానం**

**మెట్రో నగరాల్లో వృద్ధి వేగంలో కోల్‌కతా ముందంజ**

**అభివృద్ధి చెందుతున్న నగరాల్లో సౌత్ 24 పరగణాస్ టాప్**



దేశంలో ఆర్థికంగా వేగంగా ఎదుగుతున్న ప్రాంతాల్లో తెలంగాణలోని రంగారెడ్డి జిల్లాకు చోటు దక్కింది. జైపూర్, నాసిక్, సూరత్, ముర్షిదాబాద్‌తో పాటు రంగారెడ్డి తన ఆర్థిక ప్రాధాన్యాన్ని పెంచుకుంటున్నట్లు 'డన్ అండ్ బ్రాడ్‌స్ట్రీట్' తాజా నివేదిక వెల్లడించింది. దేశ ఆర్థిక వృద్ధి ఇక సంప్రదాయ మెట్రో నగరాలకే పరిమితం కాకుండా కొత్త ప్రాంతాలకు విస్తరిస్తోందని తెలిపింది. 'డన్ అండ్ బ్రాడ్‌స్ట్రీట్ సిటీ వైటాలిటీ ఇండెక్స్' ప్రకారం దేశంలో అత్యంత ఆర్థికంగా కీలకమైన మెట్రో నగరంగా పుణె నిలిచింది. ఐటీ సేవలు, అధునాతన తయారీ, ఆటోమొబైల్, విద్య, ఆవిష్కరణ ఆధారిత కార్యకలాపాలు పుణెకు కలిసొచ్చాయి. అహ్మదాబాద్ రెండో స్థానంలో నిలిచింది. మెట్రో నగరాల్లో ఆర్థిక వృద్ధి వేగం విషయంలో కోల్‌కతా ముందుంది. ఏప్రిల్–జూన్ 2026 కాలానికి రూపొందించిన సూచీలో దేశవ్యాప్తంగా 800కుపైగా జిల్లాలను పరిశీలించారు. ఉపగ్రహ ఆధారిత భౌగోళిక పరిశీలన డేటాతో పాటు ఆర్థిక సూచీలను ఇందుకు ఉపయోగించారు. అభివృద్ధి చెందుతున్న నగరాల జాబితాలో సౌత్ 24 పరగణాస్ అగ్రస్థానంలో నిలిచింది. నార్త్ 24 పరగణాస్, థానే తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. జైపూర్, నాసిక్, సూరత్, ముర్షిదాబాద్, రంగారెడ్డి ప్రాంతాలు కూడా తమ ఆర్థిక ప్రాధాన్యాన్ని పెంచుకుంటున్నాయని నివేదిక పేర్కొంది. గత దశాబ్దంలో దిమాపూర్, పంచమహల్స్, ఆనంద్, అయోధ్య, రాంపూర్, బస్తీ, షామ్లీ, బౌధ్, ఔరంగాబాద్, కోడెర్మా వంటి జిల్లాలు స్థిరమైన ఆర్థిక వృద్ధిని నమోదు చేశాయి. దేశంలో పట్టణీకరణ మరింత విస్తృతంగా జరుగుతోందని నివేదిక పేర్కొంది. పెట్టుబడులు, వ్యాపారాలు, ప్రతిభావంతులైన మానవ వనరులు, మౌలిక వసతులు కొత్త నగరాల వైపు వేగంగా విస్తరిస్తున్నాయని తెలిపింది. భవిష్యత్ పెట్టుబడులకు ఈ కొత్త వృద్ధి మార్గాలు కీలకంగా మారనున్నాయని డన్ అండ్ బ్రాడ్‌స్ట్రీట్ అభిప్రాయపడింది.

# ఇరాన్‌కు సాయం చేస్తే భారీ మూల్యం..

# దేశాలకు ట్రంప్ తీవ్ర హెచ్చరిక!

**ఇరాన్‌పై చరిత్రలో చూడని ఆర్థిక యుద్ధం ప్రకటన**

**ఆయిల్ స్మగ్లింగ్, నగదు బదిలీలు వెంటనే ఆపాలన్న ట్రంప్**

**ఇరాన్‌కు అణ్వస్త్రం ఎప్పటికీ దక్కనివ్వబోమని పునరుద్ఘాటన**



ఢిల్లీ: ఇరాన్‌కు ఏ రూపంలోనైనా సాయం లేదా 'లైఫ్‌లైన్' అందించే దేశాలు తీవ్రమైన ఆర్థిక పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఇరాన్‌పై "చరిత్రలో ఏ దేశంపైనా చేపట్టని అత్యంత కఠినమైన ఆర్థిక చర్యలు" తీసుకోబోతున్నట్లు ప్రకటించారు. దీనిని "ఎకనామిక్ డి-డే"గా, తీవ్ర స్థాయిలో సాగనున్న ఆర్థిక యుద్ధంగా ఆయన అభివర్ణించారు. తన ట్రూత్ సోషల్ ఖాతాలో పోస్ట్ చేసిన ఒక ప్రకటనలో ట్రంప్ ఈ సంచలన వ్యాఖ్యలు చేశారు. "ఏ దేశమైనా తమ ఆర్థిక సంస్థలు, వ్యాపారాలు, విమానాశ్రయాలు లేదా ప్రభుత్వ ఏజెన్సీలను ఇరాన్‌కు సహాయపడటానికి అనుమతిస్తే, ఆ దేశం కూడా కఠినమైన ఆర్థిక శిక్షలను ఎదుర్కొంటుంది" అని ట్రంప్ స్పష్టం చేశారు. ఇరాన్‌కు లబ్ధి చేకూర్చే ఆయిల్ స్మగ్లింగ్, స్వాప్ లైన్లు, నగదు బదిలీలు, ఎక్స్ఛేంజ్ హౌస్‌లు, షిప్ రిజిస్ట్రీలు, బినామీ కంపెనీల కార్యకలాపాలు తక్షణమే ఆగిపోవాలని ఆయన డిమాండ్ చేశారు. "ఇవన్నీ వెంటనే ఆగాలి. మీరెవరో మీకు తెలుసు" అంటూ పరోక్షంగా కొన్ని దేశాలను హెచ్చరించారు. ఇరాన్ నావికాదళం, వాయుసేన ఇప్పటికే ధ్వంసమయ్యాయని, దాని సైనిక కర్మాగారాలు శిథిలాలయ్యాయని, కరెన్సీ విలువలేనిదిగా మారిందని ట్రంప్ పేర్కొన్నారు. ఇరాన్ ప్రభుత్వం పతనం అంచున ఉందని వ్యాఖ్యానిస్తూ, ఆ దేశాన్ని ఏకాకి చేసేందుకు మిత్రదేశాలన్నీ కలిసి రావాలని పిలుపునిచ్చారు. "ఇరాన్‌కు ఎట్టి పరిస్థితుల్లోనూ అణ్వస్త్రం దక్కనివ్వబోం" అని ఆయన మరోసారి తేల్చిచెప్పారు. 2026 ఫిబ్రవరి చివర్లో ఇరాన్‌తో ప్రారంభమైన ఘర్షణ నేపథ్యంలో ఈ హెచ్చరికలు వెలువడ్డాయి. ఇప్పటికే అమెరికా "ఆపరేషన్ ఎకనామిక్ ఫ్యూరీ" పేరిట ఆంక్షలు, నౌకా దిగ్బంధనం అమలు చేస్తోంది. ఇటీవలే 60 రోజుల కాల్పుల విరమణ ఒప్పందం విఫలమైన నేపథ్యంలో, ఇరు దేశాల మధ్య దౌత్యపరమైన చర్చలు నిలిచిపోయాయి. దాదాపు ఆరు నెలలుగా కొనసాగుతున్న ఈ ఉద్రిక్తతల నడుమ ట్రంప్ తాజా ప్రకటన ప్రపంచవ్యాప్తంగా కలకలం రేపుతోంది. అయితే, ఆయన తన ప్రకటనలో ఏ దేశాలను ఉద్దేశించి మాట్లాడారో, ఎలాంటి చర్యలు తీసుకుంటారో స్పష్టంగా వెల్లడించలేదు.

# డాక్టరమ్మలు తగ్గిపోతున్నారు!

**ఎంబీబీఎస్‌లో పెరిగిన విద్యార్థినులు**

**వృత్తిలో చేరాక మానేస్తున్న వైద్యులు**

**అనుకూలంగా లేని పరిస్థితులే కారణం**

**భవిష్యత్తులో ఆరోగ్య రంగానికి దెబ్బే!**

**'బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్' నివేదిక**



డాక్టరమ్మకే కష్టం వచ్చి పడింది! విరామం లేని డ్యూటీలు, మానసిక ఒత్తిడి, ఇంటికిఉఆసుపత్రికి మధ్య నలిగిపోయే దైనందిన పోరాటం.. ఆమెను వైద్య వృత్తిని వదిలిపెట్టేలా చేస్తున్నాయి. నిజానికి ఎంబీబీఎస్ పట్టాను సాధించటం అన్నది ఎన్నో నిద్ర లేని రాత్రుల కల! ఆ కలను నెరవేర్చుకున్నప్పటికీ, వృత్తి ధర్మాన్ని నిర్వర్తించలేని పరిస్థితులు లేడీ డాక్టర్‌లకు ఎదురవుతున్నాయి. మెడలో స్టెతస్కోప్ ధరించి, డాక్టరమ్మ చిరునవ్వుతో కనిపిస్తే చాలు.. జబ్బు సగం నయం అయినట్లే ఉంటుంది. కానీ ఇప్పుడా డాక్టరమ్మకే కష్టం వచ్చి పడింది! విరామం లేని డ్యూటీలు, మానసిక ఒత్తిడి, ఇంటికిఉఆసుపత్రికి మధ్య నలిగిపోయే దైనందిన పోరాటం.. ఆమెను వైద్య వృత్తిని వదిలిపెట్టేలా చేస్తున్నాయి. నిజానికి ఎంబీబీఎస్ పట్టాను సాధించటం అన్నది ఎన్నో నిద్ర లేని రాత్రుల కల! ఆ కలను నెరవేర్చుకున్నప్పటికీ, వృత్తి ధర్మాన్ని నిర్వర్తించలేని పరిస్థితులు లేడీ డాక్టర్‌లకు ఎదురవుతుండటం దురదృష్టకరమే కాదు, దేశ ఆరోగ్య వ్యవస్థకే నష్టం. ఇండియాలో ఎంబీబీఎస్ చదివే మహిళల సంఖ్య పెరుగుతున్నప్పటికీ.. ప్రాక్టీస్ చేసే సమయానికి మహిళా పట్టభద్రులుబీ ఉద్యోగంలో చేరి కొంత కాలం పని చేసిన తర్వాత మహిళా డాక్టర్లు వైద్య వృత్తిని వదిలిపెట్టేస్తున్నారట. బోస్టన్ కన్సల్టింగ్ గ్రూప్ (బి.సి.జి.)ఉ దస్రా అనే స్వచ్ఛంద సంస్థ సంయుక్తంగా విడుదల చేసిన తాజా నివేదిక 'అడ్వాన్సింగ్ విమెన్ ఇన్ లీడర్‌షిప్ ఇన్ హెల్త్ కేర్'లో ఈ విషయాలు వెల్లడయ్యాయి. అనుకూలంగా లేని పరిస్థితులే అందుకు ప్రధాన కారణమని నివేదిక పేర్కొంది.

**తీవ్రమైన ఒత్తిడి**

పురుష డాక్టర్ల కంటే మహిళా డాక్టర్లు ఎక్కువ మానసిక ఒత్తిడికి లోనవుతున్నారు. నివేదిక ప్రకారం, సుమారు 87 శాతం మంది మహిళా డాక్టర్లు మానసిక అలసటతో విధులను నిర్వర్తిస్తున్నారు.

**ఇల్లుఉఆసుపత్రి**

ఆసుపత్రిలో వారానికి 60 నుండి 80 గంటల కఠినమైన పని వేళలతో పాటు ఇంట్లో పిల్లల పెంపకం, ఇతర కుటుంబ బాధ్యతలు కూడా మహిళలే చూసుకోవాల్సి వస్తోంది. ఈ రెండు రకాల బాధ్యతలను సమన్వయం చేసుకోలేక లేడీ డాక్టర్‌లు తమకు ఇష్టమైన వైద్య రంగాన్ని వదులుకోవలసి వస్తోంది.

**భద్రతా సమస్యలు**

మహిళా డాక్టర్లకు పని ప్రదేశంలో భద్రత అనేది పెద్ద సవాలుగా మారింది. ముఖ్యంగా చిన్న నగరాల్లో పనిచేసే వారిలో 70 శాతం కంటే ఎక్కువ మంది తాము సురక్షితంగా లేమని భావిస్తున్నట్లు తెలిపారు.

**ప్రోత్సాహ లేమి**

పని వేళలు అనుకూలంగా లేకపోవడం, ప్రసూతి సెలవుల తర్వాత తిరిగి చేరడానికి సరైన ప్రోత్సాహం లేకపోవడం వంటివి మహిళా వైద్యులను వెనక్కి లాగుతున్నాయి. అలాగే, వైద్య వృత్తిలో ఉన్నత పదవుల్లో మహిళలు తక్కువగా ఉండటం వల్ల మహిళా వైద్యుల సమస్యలను పట్టించుకునే వారు కరువయ్యారు.

**ప్రభావం**

మహిళా డాక్టర్లు వృత్తిని వదిలితే భవిష్యత్తులో గైనకాలజీ, పీడియాట్రిక్స్ వంటి విభాగాల్లో డాక్టర్ల కొరత ఏర్పడుతుంది. ఇది దేశ ఆరోగ్య వ్యవస్థపై ప్రభావం చూపుతుంది.

**పరిష్కారం**

పని ప్రదేశంలో మహిళా డాక్టర్ల భద్రతను పెంచటం పని వేళల్లో వెసులుబాటును కల్పించటం సమానమైన పనికి సమాన వేతనం పదోన్నతుల్లో సమానత్వం

**గణాంకాలు.. ముఖ్యమైన అంశాలు**

**వృత్తిలో లేనివారు**

పురుషుల్లో కేవలం 5ఉ10 శాతం మంది మాత్రమే ఖాళీగా ఉండగా, మహిళా పట్టభద్రుల్లో 30 శాతం మంది వైద్య వృత్తిలో కొనసాగటం లేదు.

**స్పెషలైజేషన్‌లో వ్యత్యాసం**

సర్జరీ, కార్డియాలజీ, ఆర్థోపెడిక్స్ విభాగాలలోని మొత్తం నిపుణుల్లో మహిళల వాటా 10 శాతం కంటే తక్కువే.

**ప్రవేశాలలో కొరత**

దేశ వ్యాప్తంగా ఇంకా 7ఉ8 లక్షల మంది వైద్య నిపుణుల అవసరం ఉన్నప్పటికీ, సుమారు 60ఉ70 వేల మంది మహిళా నిపుణులు వైద్య వృత్తిలోకి ప్రవేశించటం లేదు.

**నర్సుల్లో మహిళలే అధికం**

దేశంలోని ఆసుపత్రుల్లో ఉన్న నర్సుల్లో సుమారు 70ఉ85 శాతం మహిళలే. కానీ, డాక్టర్లలో సీనియర్ లీడర్‌షిప్ విభాగాల్లో మాత్రం మహిళల సంఖ్య 20 శాతానికే పరిమితమైంది.

CORPORATE OFFICE:SNEHALA MEDIA PUBLICATIONS LLP, PLOT NO. 267,HUDA SAI NAGAR COLONY, BESIDE COMMUNITY HALL, VANASTHALIPURAM, RR DIST, HYDERABAD 500070.TG. CELL. 9348313999/8885727777.

Edited, Printed, Published & Owned By GURRAM PAPI REDDY,# H.No.4-57, Thorrur Village, Abdullapurmet Mandal, Turkayamal Municipality, Ranga reddy District.501511. Telangana. Printedat:GARUDA PRINT- ERS,# H.No.2-86/1, PlotNo.23-SP, SyNo.417, Sagar Highway, Rangannaguda Village, Abdullapurmet Mandal, Turkayamjal Municipality, Ranga reddy District.501510.Telangana.Published at: # H.No.4-57, Thorrur Village,Abdullapurmet Mandal, TurkayamalMunicipality, Ranga reddy District. 501511. Telangana...www.arunaprabha.com..email.arunaprabhadaily@gmail.com, RNI NO. TELTEL/2023/89778, Cell No. 9700127889